ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబరు 1, 2015,

ఇరవై నాలుగవ సమావేశం, సంపుటం–1, నంబరు–2,

**TUESDAY, THE 1ST DAY OF SEPTEMBER, 2015,**

**TWENTY FOURTH SESSION, VOLUME - 1, NO.2**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీమతి ఆర్. వనితారాణి |
| | | శ్రీ పి. నరసింహ |
| | | శ్రీ బి. కమలాకర్ |
| | | డా. వై. కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి. జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**మంగళవారం, సెప్టెంబరు 1, 2015.**

# అధికార నివేదిక

---

విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు

(2) ప్రశ్నోత్తరాలు

(3) సంతాప తీర్మానం

(4) అర్జీ సమర్పణ

(5) సభా సమక్షంలో ఉంచే పత్రాలు

(6) సభా సమక్షంలో పెట్టే పత్రం

(7) రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిపై లఘు చర్చ


---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

# TUESDAY, THE 1st DAY OF SEPTEMBER, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)

( HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

**(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు**

MR. CHAIRMAN: Today I have received two Adjournment Motion notices.

The First Adjournment Motion given notice of by Sri Boddu Nageswara Rao and others to discuss about fraud committed by M/s Agri Gold Management has been disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Vitapu Balasubrahmanyam and Sri Boddu Nageswara Rao to discuss about the issues relating to non-payment of salaries to the employees of Transco and Genco working in Telangana State has been disallowed.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, నేను ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ నోటీసు తెలంగాణాకు కేటాయించబడిన ఉద్యోగుల గురించి. అగ్రిగోల్డ్ గురించి శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి గార్లు నోటీసు ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం గారు, శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ముగ్గురి పేర్లు ఇందులో ఉన్నాయి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము ఇచ్చింది మరొకటి కూడా ఉంది సార్.

MR. CHAIRMAN: That's alright. I have referred to it. Both are disallowed.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు) : అగ్రిగోల్డ్ అంశం చాలా ముఖ్యమైనది సార్. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు సార్.

మిస్టర్ ఛైర్మన్ : నేను చెబుతోంది వేరు, మీరు చెబుతోంది వేరు. ఒకే సభ్యుడు రెండు అంశాలు మూవ్ చేయడానికి వీలుండదు. You can choose A or B, You can't choose A & B.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అలా అయితే, అగ్రిగోల్డ్ అంశాన్ని తీసుకోండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : డిస్‌–ఎలౌ చేసిన తరువాత డిస్కషన్ ఎందుకు ఉంటుంది?

డా. ఎం. గేయానంద్ ః విజయవాడలో ఇద్దరు వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు సార్. అగ్రిగోల్డ్ బాధితులు రోడ్లు మీదకు వస్తున్నారు సార్. ప్రభుత్వం చెబుతోంది కానీ, ఏం తేల్చడం లేదు సార్.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): దాదాపు 35లక్షల మంది సమస్య సార్. దాదాపు 5లక్షల మంది పట్టభద్రుల సమస్య ఇది.

డా. ఎం. గేయానంద్ ః ఒక చిట్‌ఫండ్ కంపెనీ లాంటిది లక్షలాది మందిని మోసం చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది సార్?

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ః అధ్యక్షా, నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. వేరే సమయం కేటాయించితే తప్పకుండా వచ్చి చెబుతాను.

MR. CHAIRMAN: Under Rules there are Special Mentions, matter of public importance i.e. call attention. We will discuss. Deputy CM came forward to answer also. No problem. That's good. Now, Question Hour.

## 2. ప్రశ్నోత్తరాలు:

### ఆముదాలవలస మున్సిపాలిటీకి పన్ను చెల్లింపు

ప్రశ్న నెం. 8203(13)

సర్వ శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు,మహమ్మద్ జానీ, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలస పురపాలక సంఘానికి పలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు మరియు మూతబడిన చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా పన్ను బకాయిల నిమిత్తం వేలాది రూపాయలను చెల్లించవలసిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, పేరుకుపోయిన పన్ను బకాయిల వివరాలు తెలపండి; ఆ బకాయిలను ఎప్పటిలోగా వారి నుండి వసూలు చేయడమవుతుంది?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. నారాయణ)

అ) అవునండీ.

ఆ) శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 40 ప్రభుత్వ కార్యాలయాల నుండి బకాయిలు రావాలి, అది రూ.84,44,798 /- . దానికై సంబంధిత శాఖకు శ్రీకాకుంళం జిల్లా కలెక్టర్ గారికి లెటర్స్ రాసి ఫాలోఅప్ చేస్తున్నారు, వీలైనంత త్వరలో ఆ బకాయిలు వసూలు అయ్యేలా చూస్తాము. అదే విధంగా మూసివేసిన కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ నుండి మొత్తం 57 అసెస్‌మెంట్స్ ద్వారా రూ.2,52,17,013/- బకాయిలు

రావాల్సి ఉంది. వారు 1992-93వ సంవత్సరం నుండి పన్ను కట్టడం లేదు. మొత్తం రూ.3,36,61,811/- ల ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయాయి. అయితే ఈ షుగర్ ఫ్యాక్టరీ వాళ్లు కోర్టులో రిట్ పిటీషన్ నెం. 25972, 1999వ సంవత్సరం, మరియు రిట్ పిటిషన్ నెం.16989, 2001వ సంవత్సరంలో వేశారు. దానిమీద ప్రభుత్వం ఫాలో అప్ చేస్తున్నది. హైకోర్టులో రిట్ పిటిషన్స్ ఫాలో అప్ చేసిన తరువాత ఆ బకాయిలన్నీ వసూలు చేయబడతాయి.

ఉ. 10.10

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు : అధ్యక్షా, ఆముదాలవలస మున్సిపాలిటీ గానీ, జిల్లాలోని ఇతర మున్సిపాలటీలకు గానీ ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు చాలా సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉండడం వల్ల, ఆ మున్సిపాలిటీలు కనీస వసతులను ఏర్పాటు చేసుకునే పరిస్థితుల్లో లేవు. ఇవి నగర పంచాయతీల స్థాయిలో ఉన్న చిన్న, చిన్న మున్సిపాలిటీలు. గత ప్రభుత్వం పంచదార పరిశ్రమలను మూసివేయడం వల్ల సుమారు రూ.3కోట్ల వరకు రైతులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అవి అలాగే ఉన్నాయి. అలాగే, ఇతర డిసిఎంఎస్, రైల్వే స్టేషన్లకు సంబంధించిన ఇతర బకాయిలు కూడా రావాల్సి ఉండగా, వాటిని వసూలు చేయకుండా, ప్రభుత్వ సంస్థలు కూడా సామాన్య ప్రజల మీద భారాన్ని వేయడంవల్ల ఆయా మునిసిపాలిటీల వారు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. మున్సిపాలిటీలు ఎప్పటికప్పుడు పన్నులు వసూలు చేయకపోవడం వల్ల, అక్కడ కనీస వసతులైన మరుగుదొడ్లు, డ్రైనేజి వ్యవస్థ, రహదారులు, మంచినీటి సదుపాయాలు వంటివి ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, మంత్రిగారు తక్షణమే ఈ బకాయిల వసూళ్లు జరిగేటట్లు చూసి, ఆ మొత్తాన్ని మున్సిపాలిటీలకు అందేలా చేసి, సామాన్య ప్రజల మీద భారం పడకుండా చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కలుగజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.పి. నారాయణ : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు బకాయిలను ఖచ్చితంగా వీలైనంత త్వరలో వసూలు చేసి, మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు పెంచేలా చూస్తాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, చాలా మున్సిపాలిటీలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాయి. అక్కడ మౌలిక సదుపాయాల విషయం పక్కనపెడితే, మున్సిపాలిటీల్లో పనిచేసే సిబ్బందికి సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి, మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం మున్సిపాలిటీలకు రావలసిన డబ్బు సక్రమంగా వస్తోందా? ప్రభుత్వం దగ్గర నుంచి ఆ డబ్బు మున్సిపాలిటీలకు బదిలీ అవుతోందా, లేక ప్రభుత్వం దగ్గరే మిగిలిపోయిందా? ఇతరత్రా ఏమైనా డైవర్షన్ జరిగిందా? దయచేసి దానిమీద మీరు క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, మున్సిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులకు విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్లలో 010 హెడ్ కింద జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆమోదించింది. దానికి సంబంధించిన ఉత్తర్వులు ఎప్పటిలోగా విడుదల చేస్తారో చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది, పురపాలక సంఘాలలో పనిచేసే కార్మికులకు ఇచ్చే వేతనాలు, ఆ పురపాలక సంఘ ఆదాయంలో 30 శాతం మించరాదనే నిబంధన కారణంగా ప్రభుత్వం నిర్దేశించిన, ఆమోదించినటువంటి వేతనాలు వారికి దొరకనటువంటి పరిస్థితి ఉంది. ఇటీవల గౌరవ మంత్రిగారి ఆధ్వర్యంలో మొత్తం మున్సిపాలిటీలలో,

కార్పోరేషన్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ ఒప్పందానికి సంబంధించినటువంటి జీఓలను ఎప్పటిలోగా విడుదల చేస్తారు? విడుదల చేసిన వేతనాలను చెల్లించే బాధ్యతను పురపాలక సంఘాలకు అప్పగిస్తే దానిని నిర్వహించడం కష్టం కాబట్టి, ప్రభుత్వం ఆ వేతనాల వరకు ప్రత్యేకమైన గ్రాంటుని మున్సిపాలిటీలకు ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, ఆముదాలవలస పేరుతో ప్రశ్న వేసినప్పటికీ, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలోను, గ్రామ పంచాయితీలలోనూ బకాయిలు పేరుకుపోయాయి. దీనికంటే ముందు, గతంలో డిఆర్‌సి మీటింగులో 1% or 2% of their budget should be allotted for taxes and electrical charges అని అనుకున్నాము. దానిని మళ్లీ ఒకసారి అమల్లోకి తీసుకువచ్చి, ఆ బడ్జెటు ప్రతిపాదనలోనే ఈ పన్నులకు, విద్యుత్‌ఛార్జీలకు ప్రత్యేకంగా కేటాయింపులు పెట్టగలిగితే బాగుంటుంది. అంటే, ఇక్కడ కట్ కాదు అక్కడ తీసుకుంటారు. ఇవి రెండూ ప్రభుత్వం నుంచే అమలు చేసేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవలసిందిగా ఈ సభ ద్వారా నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, ఈ పన్నుల వసూళ్లలో సిబ్బంది యొక్క డెఫిషియెన్సీ బాగా కనపడుతోంది. గతంలో ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి నోటీసులు ఇచ్చే పద్ధతి ఉండేది. అది ఈ మధ్య కాలంలో అమలు జరిగే పరిస్థితి లేదు. రాజమండ్రి స్మార్ట్ సిటీగా ఎంపిక అవ్వడం కోసం పరిగణనలోకి తీసుకుంటే, 65 శాతం మార్కులే వచ్చాయి. అందులో ముఖ్యమైన అంశం పన్నులు వసూలు చేయలేకపోవడం. అందువల్ల, ప్రత్యేకించి పౌరుగుసేవల సిబ్బందిని ఏర్పాటుచేసి, రాష్ట్రవ్యాప్తంగా పన్నుల వసూళ్లు చేస్తే, మున్సిపాలిటీలకు ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుందని నా అభిప్రాయం.

డా. పి. నారాయణః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు సంబంధించి ఇచ్చిన నిధులను మార్చి, 31 తరువాత ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగింది. 13 వ ఆర్థిక సంఘం ఏదైతే ఇచ్చిందో అదంతా ఇచ్చాము. తరువాత, విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులు 010 హెడ్ క్రింద జీతాలు ఇవ్వాలని అడిగారు. దానిని ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోంది. వీలైనంత త్వరలో అది పూర్తి చేయడం జరుగుతుంది. అదే విధంగా, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈ మధ్య వేతనాలను పెంచుతూ ఒప్పందం చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన జీఓని కూడా ఈ నెలలో విడుదల చేస్తాము. తరువాత కొన్ని ప్రాంతాలలో పన్నులు వసూలు చేయడానికి సిబ్బంది సరిపోవడం లేదని సభ్యులు తెలియజేశారు, దానిని పర్స్యూ చేస్తున్నాము. వీలైనంత త్వరలో ఆ సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ క్రింద కేంద్రం నుండి వచ్చిన నిధులు మున్సిపల్ కార్పోరేషన్లకు బదిలీకాని స్పష్టమైన ఉదాహరణ విజయవాడలో ఉంది. ఆ మొత్తం వచ్చిన తరువాత కార్పోరేషన్ మిగతా ప్రాంతాలకు డైవర్ట్ చేసింది. పనులు మాత్రం మున్సిపల్ కార్పోరేషన్ క్రింద జరగడం లేదు. పేమెంట్స్ జరగడం లేదు. దయచేసి ఒకసారి వెరిఫై చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.పి.నారాయణ : అధ్యక్షా,జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ క్రింద 127 పనులను మున్సిపాలిటీ సరైన పద్ధతిలో చేయలేదు. అంటే టెండర్స్ కమీషనరేట్ నుండి అనుమతి తీసుకోకుండా, వాళ్లు నేరుగా శాంక్షన్ చేసి పనులు చేశారు. దాని క్రింద ఇంకా 36 పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. దానిని మొన్ననే క్యాబినెట్‌లో పెట్టడం జరిగింది. క్యాబినెట్ కూడా అప్రూవ్ చేసింది. ఆ మొత్తాన్ని రిలీజ్ చేసి పనులు ప్రారంభిస్తాము.

## వర్షాకాలంలో సామాజిక అడవుల పెంపకం కార్యక్రమాలు

ప్రశ్న నెం. 8241(11)

శ్రీ ఆర్.రెడ్డప రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞానం మరియు సమాచార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ?

అ) రాబోయే వర్షాకాలంలో ఏవేని సామాజిక అటవీ పెంపకం కార్యక్రమాలను చేపట్టబోతున్నారా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన మరియు సమాచార శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి):

అ) అవునండీ.

ఆ) తోటల పెంపకం కోసం ప్రస్తుత వర్షాకాలంలో 13.92 కోట్ల నారు మొక్కలను నాటడమయింది. అందులో ఇప్పటివరకు 4.08 కోట్ల నారు మొక్కలను నాటడమయింది. 6.07 కోట్ల నారు మొక్కలను రాబోయే ఈశాన్య రుతుపవనాల కాలంలో నాటడమవుతుంది. 3.77 కోట్ల నారు మొక్కలను 2016 తోటల పెంపకం కోసం పెద్ద మొక్కలుగా పెంచడమవుతుంది.

SRI R. REDDAPPA REDDY: Considering the increase in pollution and global warming, social forestry was never so important as it is today. So, whether there is any proposal with the Government to set up a separate Commissionerate for social forestry involving other Departments like R&B, Panchayat Raj, Municipal Administration and Mining Department so as to give a focus to this very crucial aspect of of social forestry. Sir, my second question is whether there was an increase in the budget for social forestry during this year? If so, whether that budget is going to take care of the social forestry activities by the end of this year, because social forestry does not merely mean raising the nursery and plantation. More expenditure is involved on tree protection and providing water to the plants. My third question is, you have undertaken 'Neeru-Chettu' programme. How much was the money spent on this programme and what is the success rate in terms of survival of the trees planted under this programme?

శ్రీ టి.డి.జనార్ధన్ (నామినేటెడ్) : మొక్కల పెంపకం అనేది చాలా కాలం నుంచి చాలా నిధులను వెచ్చించి ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఆ వేసిన మొక్కలన్నీ ఉంటే భూమిపై ఖాళీనే ఉండేది కాదు. గతం గడిచిపోయింది. భవిష్యత్తులో అయినా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను దత్తత తీసుకున్న 3 గ్రామాల్లో దాదాపు 6 వేల మొక్కలు వేయించాను. అక్కడ నర్సరీలకు వెళ్లి చూస్తే, దాదాపు ఒక్క అడుగు ఉన్నటువంటి మొక్కలున్నాయి. ఆ మొక్కలు వేస్తే అవి బ్రతికే అవకాశాలు చాలా తక్కువ. అందువల్ల మంత్రిగారితో మాట్లాడితే రాష్ట్రవిభజన తర్వాత వచ్చిన సమస్యల గురించి చెప్పారు. కానీ, వారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని నాలుగైదు అడుగులున్న మొక్కలను ఇప్పించారు. రాబోయే కాలానికి ఇప్పుడే ప్లాన్ చేసి నాలుగైదు అడుగుల కంటే పెద్ద మొక్కలను వేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

రెండవది, ఆ మొక్కలను పెంచడం కోసం మేము ఎన్.ఆర్.ఈ.జి.పి.లో ఆరు నెలలకు వేతనాలిచ్చే విధంగా ఒక కార్యక్రమం ఉంది. దానిలో మేము పెట్టించాము. కానీ, అది చాలదు. సంవత్సరం పొడవునా ఒక మనిషిని పోషించే విధంగా 200 మొక్కలకు ఒక మనిషిని ఏర్పాటు చేసే అవకాశముంది. కానీ, అర్థ సంవత్సరం అంటే మనుషులెవరూ ముందుకు రావడం లేదు. కొంచెం డబ్బులను వారికి ఎక్కువగా ఇచ్చి అయినా సరే మొక్కలకు నీటిని కూడా వారే పెట్టే విధంగా చేయాలి. దానివల్ల ఫలితముంటుంది. ఈ విషయాన్ని కూడా మంత్రిగారు దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటారని నేను భావిస్తున్నాను.

ఉ.10.20

శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్) : గిరిజన ప్రాంతాలలో సామాజిక అడవుల పేరుతో పరిశ్రమలకు పనికివచ్చే జమాయిల్, సబాబుల్ వంటివి పెంచడం ద్వారా అక్కడ భూమి చాలా వరకు పాడైపోతుంది. మొక్కలకు చాలా నిధులను కేటాయించారు కానీ, వాటిని సక్రమంగా ఉపయోగించడం లేదు. ఎమ్.ఎఫ్.పికి పనికివచ్చే విధంగా మొక్కలను గిరిజన ప్రాంతాలలో నాటితే అక్కడ ఉన్నటువంటి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. గిరిజనులు చింతకాయ, జీడికాయ వంటివి నాటడం వలన ఇంతకు ముందు ఆర్థికంగా అభివృద్ధి చెందేవారు. ఇప్పుడు అవి ఏవీ లేకుండా మొక్కలన్నింటిని కొట్టివేశారు. ఎమ్.ఎఫ్.పికి పనికివచ్చే మొక్కలను పెంచడానికి ఏమైనా ప్రణాళికను తయారు చేస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాను.

Dr. M.V.S.S. MURTHY (Local Authorities, Visakhapatnam): As you all are aware that Visakhapatnam was drastically affected with hud hud Cyclone on $10^{th}$ October, 2014 and the Government had promised to re plant one crore trees. మొదట్లో కొన్ని మొక్కలను నాటారు. కానీ ఆ నాటిన మొక్కలు కూడా చక్కగా పెరుగుతున్నాయో లేదో తెలియదు. కాలుష్యం ఎక్కువగా ఉన్నది, వాతావరణం మారిపోయింది, దయచేసి విశాఖపట్నంను మళ్లీ తిరిగి గ్రీన్ ప్లాంట్‌గా మార్చడానికి కొండలమీద విత్తనాలను హెలికాప్టర్‌తో చల్లించాలి. కాల్యుష్యం ఎక్కువగా

ఉన్నది, వాతావరణం మారిపోయింది విశాఖపట్నంలో పరిస్థితి చాలా అన్యాయంగా ఉంది. నాటిన మొక్కలను ఎలా బ్రతికిస్తారో, కోటి మొక్కలను నాటడాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన తర్వాత మొక్కలు ఇంకా ఎక్కువగా నాశనం అయ్యాయి.

SRI B.GOPALAKRISHNA REDDY : Sir, this government is committed for plantations. సభ్యులందరూ కూడా దీని మీద ఆలోచించినందుకు చాలా సంతోషంగా ఉంది. శ్రీ రెడ్డపరెడ్డిగారు ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్‌గా పని చేశారని నాకు తెలుసు. వారు పర్యావరణం గురించి అన్ని డిపార్టుమెంటులు కలిపి ఒక కార్పొరేషన్‌గా పెడితే బాగుంటుందని అన్నారు. వారు మంచి సలహా ఇచ్చారు దానిని పరిగణనలోనికి తీసుకుంటాము. షెడ్యూల్ తెగలకు సంబంధించి గిరిజన ప్రాంతాలలో చింతచెట్టు వంటి ఆదాయం వచ్చే మొక్కలను నాటితే బాగుంటుందని అంటున్నారు. ఆదాయం వచ్చే చెట్లే కాదు..... కరివేపాకు, మునగ వంటి మొక్కలను కూడా నాటితే మంచిది. ఆ ప్రాంతాలలో వాటిని నాటించే ప్రయత్నం చేస్తాము. రుతుపవనాల ఆలస్యం కారణంగా మొక్కల పంపిణి ఆలస్యం అయింది. నీరు-చెట్టు కార్యక్రమానికి ఎంత ఖర్చు పెడుతున్నారని సభ్యులు అడిగారు. నీరు చెట్టు కార్యక్రమంకు భారత ప్రభుత్వం రూ.350 కోట్లు ఇచ్చింది, అందులో రూ.27కోట్లు ఖర్చు చేసాము. మిగతావి కూడా ఖర్చు పెడతాము. నిధుల కొరత అనేది లేదు. డా. ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి గారు అనుకుంటే స్వంతంగానే మొక్కలను నాటించవచ్చును. ఆ విధంగా చేయడానికి మేము కూడా వారి సలహా తీసుకుంటాము.

డా. ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి : ప్రభుత్వ బాధ్యతను మా మీద ఎందుకు వేస్తున్నారు?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : మీకు చేసే శక్తి ఉంది కాబట్టి చేయవచ్చును.

మిస్టర్ ఛైర్మన్ : హుద్‌హుద్ తుఫాన్ కారణంగా విశాఖపట్నంకు నేను, డిప్యూటీ ఛైర్మన్ గారు కలసి పరిశీలనకు వెళ్లాము. డా. ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి గారి క్యాంపస్‌లో పెద్దపెద్ద వృక్షాలు కూలిపోయాయి వారు దానిపై చర్య తీసుకొని వాటిని మళ్లీ నాటించారు. ఇది ప్రభుత్వం పని ప్రభుత్వమే ఈ పనిని చేయాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : నాలుగు అడుగుల ఎత్తున్న చెట్లను పెడితే బాగుంటుందని అన్నారు. కొన్ని చెట్లను ఆ విధంగా పెడదామని ఆలోచన చేస్తున్నాము. సభ్యులు ఇంకా ఏమన్నా సలహాలు ఇస్తే తప్పకుండా చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర బాబూ, మీ జిల్లాలో వనమహోత్సవం జరిగింది, మీరు ఎందుకు రాలేదు? నన్ను వారు అక్కడకు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు, మీరు అక్కడ లేరు.

శ్రీ ఎం.సుధాకర బాబు (శాసనసభ నియోజకవర్గం) : మా జిల్లాలో ఉండే అధికారులు ఎమ్.ఎల్.సిలను పిలవడం లేదు. ఆ అధికారులపైన ప్రివిలేజ్ కమిటీలో చర్చిద్దామనుకున్నాను. కానీ, ఆ అధికారుల ఉద్యోగాలు పోతాయనే ఉద్యేశంతో నోటీసు ఇవ్వడం లేదు. వనమహోత్సవానికి, హెల్త్

కార్యక్రమానికి కూడా వారు పిలవలేదు. ఇటీవలే కర్నూలు సంబరాలు జరిపారు, దానికి కూడా ఆహ్వానం లేదు.

MR.CHAIRMAN : Come to the subject.

శ్రీ ఎం.సుధాకర బాబు : మా బాధలు చాలా ఉన్నాయి. ఎందుకంటే ఇది పెద్దల సభ, పెద్దలతో నిండుగా ఉంది. చాలా ఆనందంగా ఉంది. చెట్లు నాటడం గురించి మంత్రిగారు చెప్పారు. మనకు కావలసినన్ని చెట్లు ఉన్నాయి. కానీ మనం ఏం చేస్తున్నామంటే అయిదారు అడుగులకు ఒక చెట్టును నాటితే ఆ చెట్టు బతకదు. శాస్త్రీయ పద్దతిలో కనీసం 15-20 అడుగుల దూరంలో ఒక చెట్టును నాటితే చెట్టు బ్రతుకుతుంది. ప్రభుత్వం టార్గెట్ పూర్తి కావాలని అయిదారు అడుగులకు ఒక చెట్టు నాటుకుంటూ పోతున్నారు. దాని వలన ఏ చెట్టూ బ్రతకడం లేదు. షోలాపూర్‌లో 20-25 అడుగుల గ్యాప్‌తో కర్ణాటక ప్రభుత్వం చెట్లను నాటింది. రెండు వైపులా వేప చెట్లను నాటారు. దాదాపు 150 కి.మీ. వరకు నేను గమనించాను. ఆ మంచి పనిని చూసి మనము కూడా నేర్చుకుందాము. కనీసం 20 అడుగుల చొప్పున ఒక చెట్టును నాటితే ఖచ్చితంగా ఆ చెట్టు బ్రతికే అవకాశం ఉంటుంది. దయచేసి ఆ విధంగా ఆలోచించవలసినదిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : కార్యక్రమానికి ఆహ్వానించవలసిన బాధ్యత కలెక్టర్‌గారిది. ఎం.ఎల్.సిలను తప్పకుండా పిలవాలని నేను కలెక్టర్ గారికి చెబుతాను. రోడ్డుకి రెండు వైపులా 5మీ. కు ఒక చెట్టు నాటాలని అనుకున్నాము. సోషల్ ఫారెస్ట్రీ క్రింద ప్రస్తుతం ఆ విధంగానే నాటుతున్నారు. దానిని ఖచ్చితంగా పాటించేటట్లు చూస్తాము. ఒక కి.మీ.కి 400 మొక్కలు రెండు వైపులా అంటే ఒక వైపు 200 వందలు, రెండవ వైపు 200 నాటిస్తాము. ఒక వేళ మేము ఎక్కువ మొక్కలు పెడుతున్నామని మీరు చెబితే దానిని సరి చేస్తాము.

MR. CHAIRMAN: Question Nos.8377 (2) and 8524 (4) are postponed at the request of the Members.

## చేనేత, మర మగ్గాల నేత పనివారి ఋణాల మాఫీ

ప్రశ్న నెం.8409(15)

సర్వశ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మేకా శేషు బాబు. ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మంజూరు చేసిన రుణ మొత్తంతోపాటు రుణాలు పొందిన చేనేత, మరమగ్గ కార్మికుల లబ్దిదారుల సంఖ్య ఎంత?

ఆ) ఇప్పటివరకు ప్రభుత్వం రుణ మాఫీ చేసిన మొత్తం ఎంత?

ఇ) ఎప్పటిలోగా కార్మికులందరి రుణాలను మాఫీ చేయడమవుతుంది?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

(అ) 31-03-2014 తేదీనాటికి ఆర్థిక సంస్థలు మంజూరు చేసిన రుణ మొత్తంతోపాటు రుణాలు పొందిన చేనేత, మరమగ్గ నేతకారుల లబ్దిదారుల సంఖ్య క్రింది విధంగా ఉంది ః

| వరుస సంఖ్య | రుణ కేటగిరీ | సంఖ్య | మొత్తం (రూపాయలలో) |
|---|---|---|---|
| 1. | నేతకారుల క్రెడిట్ కార్డులు/ వ్యక్తిగత రుణాలు | 24309 | 82,84,22,151 |
| 2. | స్వయం సహాయక బృందాలు (ఎస్‌జిహెచ్‌లు) | 674 | 11,83,63,018 |
| 3. | 5హెచ్‌పి లోపు మరమగ్గ యూనిట్లు | 584 | 16,27,26,152 |
| | మొత్తం | 25,567 | 110,95,11,321 |

ఆ) ప్రతిపాదన పరిశీలనలో వున్నందున ప్రభుత్వం ఇప్పటివరకు నేతకారులకు ఎటువంటి రుణ మాఫీ చేయలేదు.

ఇ) త్వరలోనే ఈ విషయాన్ని ఖరారు చేయడమవుతుంది.

ఉ. 10.30

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, ప్రభుత్వం దగ్గర నుంచి చాలా దురదృష్టకరమైన సమాధానం వచ్చింది. భారతదేశంలో వ్యవసాయం తరువాత అతి హెచ్చు మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు దాదాపుగా రూ.140కోట్ల మేర ఋణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదనే విషయం కూడా ఆ మధ్యన పత్రికలలో వచ్చింది. ఒక ప్రక్క ఋణాలు మాఫీ చేయకపోగా, మరొక ప్రక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం ఎంత సంక్షోభంలో ఉందో, చేనేత పరిశ్రమ కూడా అంతే సంక్షోభంలో ఉంది. ఇది అందరికీ తెలిసిన వాస్తవ పరిస్థితి. చేనేత సహకార సంఘాల నుండి ఆప్కో కొనుగోలు చేసిన వస్త్రాలపై ఇంకా బకాయిలు కూడా ఇవ్వడం లేదు. మరొక ప్రక్క బ్యాంకుల వడ్డీలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం చేనేత రంగం చాలా సంక్షోభంలో ఉంది. ఆప్కో నుండి చేనేత సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలు లేక ఋణాల గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెపుతున్నారు. కనీసం ఆప్కో నుండి చేనేత సహకార సంఘాలకు రావలసిన బకాయిలు ఎంత ఉన్నాయి? దీనికి సంబంధించి వాటన్నింటిని చెల్లించేందుకు ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారు.

అలాగే, రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల వద్ద వస్త్రాల నిల్వలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలోనే దాదాపు రూ.12కోట్లు విలువ చేసే వస్త్రాలు, కృష్ణా జిల్లాలో రూ.15కోట్లు విలువ చేసే వస్త్రాలు మరియు మిగతా జిల్లాలలో కూడా అనేక వస్త్రాల నిల్వలు ఉన్నాయి. వాటన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో మంత్రిగారు తెలియజేయాలి. పాతబకాయిలు ఇవ్వడమే కాకుండా, ఈ జిల్లాలలో ఉన్నటువంటి నిల్వలను కొనుగోలు చేయాలి. అలాగే, Revival Reforms Reconstruction scheme అని ప్రభుత్వం దగ్గర ఒక పథకం ఉంది. దానికి recapitalization, recapitalization component క్రింద ప్రభుత్వం సుమారు రూ.6.87కోట్లు విడుదల చేయడానికి ఒక జీవోను ఇచ్చింది. అదేవిధంగా, నాబార్డు కూడా సుమారు రూ.34కోట్లు నిధులు కేటాయిస్తే, అందులో ఎంత మేరకు నిధులు మంజూరు చేశారు, ఇంక ఎంత మేరకు నిధులు మంజూరు చేయవలసి ఉందో గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలి. ఎందుకంటే, ప్రభుత్వం తప్పనిసరిగా చేనేత రంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా, కేంద్రప్రభుత్వం నుంచి కూడా ఈ రంగానికి marketing incentive క్రింద కొంతమేరకు నిధులు మంజూరు చేస్తూ ఉండేది. ఈ మధ్యన వాటిని ఆపేశారు. ఇందుకు గల కారణాలు ఏమిటి? ఆ నిధులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామానికి గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు, చేనేత కార్మికులను ఉద్దేశించి ఒక సభలో మాట్లాడుతూ, త్వరలోనే 30శాతం మేర రిబేటు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా, కార్మికులు తయారు చేసిన వస్త్రాలు అన్నీ మార్కెట్‌లోకి వచ్చాక రిబేటు ఇచ్చి, ఆ వస్త్రాలన్నింటిని అమ్మిస్తామని, తక్షణ సహాయంగా రిబేటు ఇస్తామని అక్కడ సభలో ఆయన వాగ్దానం కూడా చేశారు. ఆ వాగ్దానం ఇప్పటివరకూ అమలు జరగలేదు. ప్రస్తుతం రిబేటుకు సంబంధించి గౌరవ మంత్రిగారు నిర్ణయం తీసుకుంటే సభ ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. కేవలం ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడమే కాకుండా, ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా 30 శాతం చేనేత వస్త్ర విక్రయాలపై రిబేటు ఇస్తామని చెప్పడం జరిగింది. వీటన్నింటిని గౌరవ మంత్రివర్యులు ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు, పశ్చిమ గోదావరి)ః అధ్యక్షా, బి.సి. యాక్షన్‌ప్లాన్‌లో ఇంకా సగం ఋణాలను గ్రౌండ్ చేయలేదు. సబ్సిడీ కూడా విడుదల చేయలేదు. త్వరలో విడుదల చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ధర్మవరంలో మంత్రిగారు పర్యటనకు వచ్చినప్పుడు అక్కడ ముడిసరుకుకు సుమారు రూ.600లు సబ్సిడీ ఇస్తున్నారు. కానీ, ఆ సబ్సిడీని ఏప్రిల్ నుంచి ఆపివేశారు. ప్రభుత్వం వెంటనే రా మెటీరియల్‌కు సంబంధించి రూ.600లు సబ్సిడీని ఇస్తారా, లేక ఆ సబ్సిడీని రూ.1,000లకు పెంచి త్వరలో అందించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో

గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అక్కడి ప్రజలు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదేవిధంగా, ధర్మవరంలో గానీ, అనంతపురంలో గానీ మరమగ్గాల మానిటరింగ్‌కు సంబంధించిన కార్యాలయం పెట్టే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం వద్ద ఉందా? ఆ ప్రాంతంలో ఆ కార్యాలయం చాలా అవసరం. దానిని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః ప్రస్తుతం చేనేత రంగం మరియు చేనేత వృత్తుల వారు చాలా సంక్షోభంలో ఉన్నారు. గతంలో దాదాపు 45 లక్షల చేనేత మగ్గాలు ఉంటే, 10-15 సంవత్సరాలలో 20 లక్షలకు తగ్గిపోయాయి. చేనేత రంగం ఎంత నిర్లక్ష్యానికి గురైందో మీ అందరికీ తెలిసిందే. ఇందుకు సంబంధించి అనేక కమిటీలను కూడా వేయడం జరిగింది. గతంలో ఒకసారి రోశయ్యగారు కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ పలు సిఫారసులను చేసింది. వాటిని ఏ ప్రభుత్వాలు అయినా పలుమార్లు చర్చించి, ఆమోదించాయి. ఆ తరువాత, ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు 30 శాతం రిబేటు ఇస్తామని అన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం నుంచి కొన్ని నిధులు కూడా వస్తాయని అన్నారు, వాటికి సంబంధించి మంత్రిగారు తెలియజేయాలి. ఎందుకంటే, ప్రస్తుతం చేనేత సొసైటీ రెండు రకాలుగా ఇబ్బందులకు గురవుతోంది. అందులో ఒకటి ఆప్కో దగ్గర చేనేత వస్త్రాలను ఎవరూ కొనకుండా ఉన్నారు. మరొకటి ఆప్కో కొన్నటువంటి వస్త్రాల ధరలను చేనేత కార్మికులకు తిరిగి చెల్లించకపోవడం. మరొకటి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేనేత మరియు మర మగ్గాల ఋణాల గురించి ఈ రోజు వరకు మాట్లాడకపోవడం, మాఫీ చేయకపోవడం. వీటికోసం అందరూ ఎదురు చూస్తున్నారు.

గౌరవ మంత్రిగారు మొదటి ప్రశ్నకు సంబంధించిన సమాధానంలో గణాంకాలు చాలా చక్కగా ఇచ్చారు. అందులో రూ.101కోట్లు, రూ.110కోట్లే కాకుండా, వడ్డీతో సహా సుమారు రూ.140కోట్ల వరకు పెరిగింది. మూడవ ప్రశ్నకు సమాధానంగా త్వరలోనే ఈ విషయాన్ని ఖరారు చేస్తామని చెప్పారు. త్వరలోనే అన్న పదానికి అర్థం ఒక నెలా, రెండు నెలలా, ఆరు నెలలా లేక సంవత్సరమా అనే దానిపై ప్రభుత్వం దగ్గర ఏ విధమైన ఆలోచన ఉందో వివరించాలి. ఎన్నాళ్ళల్లో దానిని టేకప్ చేస్తారు? అంతేగాకుండా, ప్రభుత్వం చేనేత సొసైటీల దగ్గర వస్త్రాలను కొనుగోలు చేయమన్నది. ఆ సొసైటీ బట్టలు కొనకపోవడం కారణంగా, తూర్పుగోదావరి జిల్లాలోని నల్లూరు చేనేత సంఘం అధ్యక్షుడు గుండె ఆగి చనిపోయాడు. ఆ సొసైటీ దగ్గర సుమారు రూ.53 లక్షల విలువైన వస్త్రాలు సిద్ధంగా ఉంటే, ఆయన ఆప్కో వద్దకు వెళ్ళి కొనమని అడిగారు. ఆప్కో సంస్థ సంక్రాంతికి కేవలం రూ.5 లక్షల విలువైన వస్త్రాలను మాత్రమే తీసుకుంటుంది అన్నారు. అదేమని ప్రశ్నిస్తే, అమ్మకాలు లేనిదే తీసుకుని మేము ఏం చేస్తామని అధికారులు ప్రశ్నిస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వం సొసైటీలకు సంబంధించి ఎక్కడో ఒకచోట తీసుకోకపోతే, చేనేత కార్మికుల కుటుంబాలు మనుగడ సాగించడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. కావున, ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వం

తక్షణమే చర్యలు తీసుకుని, చేనేత రంగాన్ని ఆదుకోవాలని, అందుకు సంబంధించిన నిర్ణయాలను సభాముఖంగా మంత్రిగారు వెల్లడించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీమతి కె. ప్రతిభా భారతి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, చేనేత మగ్గాలను ఎవరైతే సొంతదారులు ఉంటారో వారు నేస్తుంటారు. రెండవదేమంటే, పవర్‌లూమ్స్ అని కొన్ని ఉన్నాయి. ధనికులు, బాగా డబ్బులున్న వాళ్లు ఈ పవర్‌లూమ్స్‌ని పర్చేజ్ చేసి ఈ చేనేత మగ్గం నేసేవాళ్లని లేబర్ క్రింద తీసుకుని తద్వారా వస్త్రాలు తయారు చేస్తున్నారు. ఆ విధంగా ఉత్పత్తి అయిన వస్త్రాల అమ్మకం ద్వారా వచ్చినటువంటి డబ్బులన్నీ వీళ్లు తీసుకుంటున్నారు. దానివల్ల చేనేత మగ్గాలపై నేసే సొంతదారులు ఎవరైతే కూలీలుగా ఉన్నారో, వాళ్లంతా అనేక రకాలైన ఇబ్బందులూ, ఇక్కట్లు పడుతున్నారు. కాబట్టి, సత్వరమే ఈ పవర్‌లూమ్స్ పైన ఆధారపడ్డ వాళ్ల మీద కాన్‌సెన్‌ట్రేషన్ తగ్గించి, ఎవరైతే మాస్టర్ వీవర్స్.. అంటే సొంతంగా నేత నేసుకునే చేనేతకారులు ఎవరైతే ఉన్నారో, అటువంటి వాళ్లని మనం అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన అవసరముంది. కాబట్టి, ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని  కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు ఒక న్యూస్ పేపర్లో రూ.145 కోట్లు వచ్చిందని చెప్పారు. వాస్తవానికి, తేదీ.21.07.2014న కోటయ్య కమిటీ ఇచ్చిన నివేదికలో రూ.168 కోట్లుగా ఇచ్చారు. తరువాత బ్యాంకర్ల నుండి జిల్లాల వారీగా పూర్తి సమాచారం తెప్పించుకున్న మీదట రూ.125 కోట్లుగా తేలింది. ఇందాకే నేను చెప్పిన విధంగా, ఆ మొత్తంలో రూ.110 కోట్లు మాత్రం క్లియర్‌గా ఉంది. ఇంకా రూ.14 కోట్లు ఉంది. వాళ్లు ఎస్ఎల్‌సి నుండి తీసుకున్నది ప్రిన్సిపల్ మొత్తం రూ.48 లక్షలు అయితే, రూ.14 కోట్లు ఇంట్రస్ట్‌ని వెయ్యడం జరిగింది.  అయితే, ఇది ఆలస్యమౌతుందనే ఉద్దేశంతో, ముందు ఇమ్మీడియట్‌గా క్లియర్ చేయాలని పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. సభ్యులు కోరిన విధంగా అతి త్వరలోనే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుః అక్కడ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కాబట్టి, దయచేసి 'త్వరలోనే' అనే దాని కంటే 'టైం బౌండ్' చెప్పండి.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, వాళ్లెవ్వరూ ఆత్మహత్యలు చేసుకోవాల్సినంత అవసరం లేదు. ఎందుకంటే, చేనేతకారులకు పూర్తిగా అండగా నిలబడే ప్రభుత్వం ఇది. దాంట్లో ఎటువంటి ఆలోచన లేదు. ఎందుకంటే, గత ప్రభుత్వం వీరిని చాలా నిర్లక్ష్యం చేసింది. మార్కెటింగ్ ఇన్సెంటివ్ విషయంలో సమయానికి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన సమాచారాన్ని ఇవ్వకుండా చేసిన ఆలస్యం వల్ల మార్కెటింగ్ ఇన్సెంటివ్ కూడా రాకుండా ఆగిపోవడం జరిగింది. దానికి సంబంధించిన పూర్తి వివరాలను తిరిగి మేము కేంద్రానికి అందించాము.

తరువాత ఆప్కో విషయం గురించి సభ్యులు అడిగారు. రాష్ట్ర విభజన అనంతరం విభజించాల్సిన సంస్థల్లో ఆప్కోను కూడా కేంద్ర ప్రభుత్వం వారు చేర్చారు. అతి త్వరలోనే ఆప్కో విభజన కూడా పూర్తవుతుంది. ఆప్కో విభజన పూర్తయిన వెంటనే ఉన్న స్టాక్స్‌తోబాటు, పాత బకాయిలన్నీ కూడా చెల్లించడం జరుగుతుంది. అలాగే రిబేట్ విషయం కూడా చెప్పారు. రిబేట్ విషయం కూడా దాదాపు కొలిక్కి వచ్చింది. అతి త్వరలోనే రిబేట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. రూ.8 కోట్లు రిబేట్ ఇచ్చేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాము.

అలాగే, గౌరవ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు రోశయ్య కమిటీ గురించి, చేనేత కారుల గురించి మాట్లాడారు. మేం వెళ్లిన ప్రతిచోటల్లా చేనేత సంఘాల వారితో సమావేశాలు పెడుతున్నాము. ఇందాక సభ్యులు డా.ఎం.గేయానంద్ గారు చెప్పినట్లుగా మొన్న సంఘాల వాళ్లతో ఒక సమావేశం కూడా పెట్టుకున్నాము. ఆ సమావేశం పెట్టుకున్న సందర్భంలో వాళ్లు సబ్సిడీ గురించి అడిగారు. ఇది సెరికల్చర్ క్రిందకు వస్తుంది. కాబట్టి, సెరికల్చర్ దృష్టిలో పెడతాము, సబ్సిడీని రూ.1000కి పెంచేందుకు తప్పకుండా కృషి చేయడం జరుగుతుంది. అక్కడొక ఏడీ, రీజనల్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని అడిగారు. దాన్ని కూడా పరిశీలించడం జరుగుతుంది. త్వరలో దాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అలాగే గౌరవ సభ్యురాలు శ్రీమతి కె. ప్రతిభా భారతి గారు చెప్పినట్లుగా పవర్‌లూమ్స్‌ని మేము ఎక్కడా కూడా ఎంకరేజ్ చేయడం లేదు. హ్యాండ్‌లూమ్స్‌ని మాత్రమే ఎంకరేజ్ చేస్తున్నాము. ఎందుకంటే, ఇవాళ మాస్టర్ వీవర్స్ కొంతమంది కావాలని ఈ వృత్తిని మొత్తం హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అవకాశం ఉన్నంత వరకు త్వరలో జనతా వస్త్రాలను ప్రవేశపెట్టి హ్యాండ్‌లూమ్స్‌ని ఆదుకుంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: పవర్‌లూమ్స్‌కు సంబంధించిన కూలీల విషయం చెప్పండి.

శ్రీ కొల్లు రవీంద్ర: అవును అధ్యక్షా. ఎందుకంటే, చేనేతకారులు మగ్గాల మీద ఒక చీర నెయ్యాలంటే మూడు, నాలుగు రోజులు పడుతుంది. అదే పవర్‌లూమ్స్ మీదైతే రోజుకు మూడు, నాలుగు చీరలు నేయవచ్చు. దాన్ని దృష్టిలో పెట్టుకుని, చేనేతను మనం ఎక్కువగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనతా వస్త్రాలను కూడా పూర్తిగా హ్యాండ్‌లూమ్స్‌తో చేయాలని ఆలోచన చేస్తున్నాము. అలాగే, దయచేసి గౌరవ సభ్యులందరూ చేనేత వస్త్రాలను వాడాలని కూడా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ప్రభుత్వం వారు దాదాపు 60 లక్షల మంది పాఠశాలల పిల్లలకు దుస్తులు సరఫరా చేస్తున్నారు. ఈ దుస్తులు రకరకాలైన కంపెనీలు సరఫరా చేస్తే, చాలా అవినీతి జరుగుతోందని, మేమందరం పోట్లాడి 'ఆప్కో'కి ఇండెంట్ ఇప్పించే ప్రయత్నం చేశాము. కానీ, 'ఆప్కో'కి ఇండెంట్ ఇచ్చిన తరువాత వాళ్లు అస్సలు దుస్తులు సరఫరా చేయడమే

లేదు. ఈ సంవత్సరం కనీసం నాలుగో వంతు కూడా సరఫరా చేయలేదు. ఒకవైపున నిల్వలు పేరుకు పోతున్నాయని మీరూ చెప్పారు, వీళ్లూ చెప్పారు. ఏ నిల్వలు మిగిలి పోతున్నాయో, ఎవరికి పనికి వచ్చేవి మిగిలి పోతున్నాయో మాకైతే అర్థం కావడం లేదు. నిజానికి మీరు పాఠశాలలకు దుస్తులు సరఫరా చేసే బాధ్యతలను సమర్థవంతంగా తీసుకున్నట్లయితే, ఆప్కోకి బోలెడంత ఆదాయం వచ్చేది. దీనివల్ల, మీరు చేజేతులారా ఆ అవకాశాన్ని పోగొట్టుకోవడమే గాకుండా, ఆప్కో అంటే నమ్మకం కూడా లేకుండా చేస్తున్నారు కదా!

శ్రీ కొల్లు రవీంద్రః ఆప్కో నుండి పాఠశాలలకు కావాల్సిన వస్త్రాలను ఇప్పటికే సప్లై చేయడం జరిగింది. ప్రస్తుతం అవి స్టిచ్చింగ్‌లో ఉన్నాయి. ఏ జిల్లాకు ఆ జిల్లా వాళ్లు స్టిచ్చింగ్ చేసుకుంటున్నారు.

## పేదలకు పక్కా గృహాలు

ప్రశ్న నెం.8433 (16)
శ్రీ టి.డి.జనార్ధన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుధ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పేదలకు పక్కా గృహాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా వుందా;
ఆ) అయితే, అందుకు సంబంధించిన జిల్లా వారీగా వివరాలు ఏమిటి?

గౌరవ గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుధ్య శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ ) అవునండీ. ప్రభుత్వం 2015-2016 సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాలలో గృహాల నిర్మాణం కోసం 22-08-2015 తేదీ గల జి.ఓ.ఆర్.టి.నెం.125 ద్వారా 2.00 లక్షల గృ హాలను మంజూరు చేసింది.

ఆ) నూతన పథకం మరియు జిల్లా వారీగా కేటాయింపు కోసం సవివర మార్గదర్శకాలను ఖరారు చేయడమవుతున్నది.

శ్రీ టి.డి. జనార్ధన్ః అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా దేశంలోనూ, రాష్ట్రంలోనూ పూరి గుడిసెల్లో నివసించే వాళ్లున్నారంటే చాలా బాధాకరమైన విషయం. పేదరిక నిర్మూలన పేరుతో లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఖర్చవుతోంది. అయితే, భారత దేశంలో మొట్టమొదటి సారిగా అన్న ఎన్టీ రామారావు గారు పేదల కష్టాలను దృష్టిలో పెట్టుకుని పక్కా గృహ నిర్మాణం చేయాలని ఆలోచించారు. అందుకు పేదలు వారిని చరిత్రలో చిరస్మరణీయంగా

గుర్తుంచుకుంటారు. అంతేగాకుండా, ఈ రోజున పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్నటువంటి డబ్బు చాలీ చాలడం లేదని, ఇళ్ల నిర్మాణం సమగ్రంగా ఉండాలని భావించి, 2 లక్షల 75 వేల రూపాయలు ఖరీదు చేసే ఇళ్లని నిర్మాణం చేయాలని దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఆలోచన చేసిన నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. కాబట్టి, వారిని కూడా అభినందిస్తున్నాను. అయితే, ఇక్కడ మంత్రి గారిచ్చిన సమాధానంలో ఒక క్లారిఫికేషన్ కావాల్సి ఉంది. మైనారిటీలకు ఇచ్చే రుణంలో కార్పోరేషను, బ్యాంక్ లోను అని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే మొత్తాన్ని హౌసింగ్ కార్పోరేషన్ నుండి ఇస్తారని చెప్పారు. ఆ తేడా ఏంటో కాస్త వివరంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

అంతేగాకుండా, పట్టణాల్లో ఇళ్లకు రూ.10,000/- మరమ్మత్తుల కోసం ఇస్తామని అన్నారు. పల్లెల్లో ఉన్న ఇళ్లకు కూడా ఈ రూ.10,000/- ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా పల్లెల్లో ఉండే వాళ్లకి చాలా ఇబ్బంది ఉంది. మూడవదేమంటే, రాజీవ్ స్వగృహ ఇళ్లు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అవన్నీ కుంటుబడినటువంటి సందర్భంలో ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి, ఆ ఇళ్లన్నీ పూర్తి చేస్తామని చెప్పడం చాలా అభినందించాల్సిన విషయం. అంతేగాకుండా, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలన్నింటి మీద విజిలెన్స్ విచారణ చేయిస్తామన్నారు. మరి ఇది ఏ దశలో ఉంది, ఎందుకు జాప్యం జరుగుతోంది, ఎప్పటిలోపు విచారణ పూర్తి చేస్తారనే విషయంలో తప్పనిసరిగా మంత్రి గారిని స్పష్టత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, ప్రభుత్వం ఒక జీఓని జారీ చేసి, పేదలందరికీ నూతనంగా ఇళ్లు నిర్మించాలని ఆలోచన చేయడం చాలా సంతోషం. ఒకవేళ పూర్తి స్థాయిలో ఇది జరిగితే పేదలకు మంచి జరుగుతుందని అనుకుంటున్నాము. కానీ, ఈ ప్రభుత్వం ఏర్పడే నాటికే అనేక చోట్ల వేలాది గృహాలు బేస్‌మెంట్ లెవల్లో, లింటెల్ లెవల్లో, శ్లాబ్ లెవల్లో ఉండిపోయి, వాటికి సంబంధించి నేటికీ కూడా బిల్లులు మంజూరు కాక, వాళ్లంతా నడిరోడ్డు మీద ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో ఉంది. అయితే, గత ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయి కాబట్టి, అవినీతి జరిగింది కాబట్టి, నిదానంగా వాటిని బయటకు తీసుకువచ్చి, దోషులను శిక్షిస్తామని చెబుతూ ప్రభుత్వం ఒక జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకువచ్చి సంవత్సర కాలం పూర్తయ్యింది. మరి ఈ సంవత్సర కాలంలో ఒక డిపార్టుమెంటులో అవినీతి జరిగిందని..

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డిః సార్, ఇదేమన్నా డిబేటా.. లేక సప్లిమెంటరీనా?

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామిః డిబేట్ కాదు సార్. కంక్లూజన్‌కు వస్తున్నాను. నేను అనేది ఈ రోజు సంవత్సర కాలంగా బిల్లులు మంజూరు కాకుండా ఉన్న పేదలకు తక్షణం బిల్లులు మంజూరు చేసే ఆలోచన ఈ ప్రభుత్వమన్నా చేస్తే మంచిదని నా ఆలోచన అధ్యక్షా.

ఉ.10.50 & 11.00

అధ్యక్షా, అన్ని పార్టీలకు చెందిన పేదలు బిల్లులు మంజూరు కాక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి రాజకీయాలకు అతీతంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణం మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, పేదలకు పక్కా గృహాల నిర్మాణం విషయంలో గతంలో చాలా అక్రమాలు జరిగాయని పత్రికలలో సమాచారం వచ్చింది. అటువంటి అక్రమాలు ఏమైనా జరిగాయా అనేది మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా, కడప జిల్లాలోని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అమృతానగర్ అనే కాలనీ ఉంది. ఆ కాలనీలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని భావించి ప్రభుత్వం కూడా ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ ఏమైనా నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందా? లేదా? అక్రమాలు జరిగినట్లుగా కమిటీ నివేదిక ఇచ్చినట్లయితే వాటిపై తగిన చర్యలు చేపట్టారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మేకా శేషుబాబు (స్థానిక సంస్థలు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, ఒకటిన్నర సంవత్సరాలు గడిచినా గతంలో నిర్మించుకున్న వారి గృహాలకు సంబంధించి బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అనేక రకాల ఇబ్బందుల పాలవుతున్నారు. 13 జిల్లాలలో కూడా చెల్లించవలసిన బిల్లుల సంఖ్య ఎంత? ఎంత సొమ్ము ఎంతమంది లబ్ధిదారులకు చెల్లించాలనేది కూడా తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఒక్కొక్క నియోజకవర్గానికి 200 ఇళ్లు అని, 300 ఇళ్లు అని రేషన్ పెడుతున్నారు. ఈ విధంగా రేషన్ పెట్టకుండా ఎవరైతే అర్హులైన లబ్ధిదారులున్నారో వారందరూ ఇళ్లు నిర్మించుకునే విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నారు. అదే విధంగా, ఇసుకను సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ సహాయంతో నిర్మించే ఇళ్లకు ఇసుకను ఉచితంగా కాని, లేక యూనిట్‌కు కొద్ది మొత్తం తీసుకొని గాని ఇసుకను సరఫరా చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఈరోజు ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే సగం డబ్బు ఇసుక కోసమే ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉంది. దీనిపై ఒకసారి ఆలోచన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో ఏవైతే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని వెంటనే చెల్లిస్తే వాళ్లు అప్పుల బారి నుండి బయటపడటానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్): అధ్యక్షా, నియోజకవర్గానికి 1200 ఇళ్లు అని చెప్పారు. వాటిని మంజూరు చేసే అధికారం శాసన సభ్యులకే (అసెంబ్లీ) ఇస్తున్నారు. శాసన పరిషత్తు సభ్యులు చెప్పిన వారి గురించి కూడా ఏమైనా పరిగణనలోకి తీసుకుంటారా? లేదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గొనివారి శ్రీనివాసులు (నామినేటెడ్) : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం. పెరిగిన అంచనాల ప్రకారం ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.2.75లక్షలు మంజూరు చేయడమనేది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు తీసుకున్న మంచి నిర్ణయం. IAY క్రింద జిల్లాకు ఐదారు వేల ఇళ్లు వచ్చాయి. వాటి విషయంలో ఇతరులకు రూ.75,000లు, ఎస్సీ, ఎస్టీలకైతే రూ.1.00లక్ష ఉండాలి కానీ, కొత్త స్కీంలో రూ.2.75లక్షలు ఉంది కాబట్టి IAY క్రింద రూ.75,000లు, రూ.1.00లక్ష మంజూరైందో ఆ ఇళ్లను కూడా ఈ రూ.2.75లక్షల స్కీంలో కొనసాగించే విధంగా వాటికి రూ.1.75లక్షలు కాని, రూ.2.00లక్షలు కాని ఇచ్చే విధంగా చేస్తే బాగుంటుందని ఒక సూచన చేస్తున్నాను. అదే విధంగా, గతంలో నిర్మించుకున్న పాత ఇళ్లకు సంబంధించి మరమ్మతులను టేకప్ చేస్తే బాగుంటుంది. చాలా పాత ఇళ్లు ఉన్నాయి కాబట్టి వాటి మరమ్మతులను చేపడితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, జనార్ధన్ గారు మంచి ప్రశ్నను అడిగారు. ఒక్కొక్క ఇంటికి గరిష్టంగా రూ.2.75లక్షలు మంజూరు చేస్తామని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.5.04లక్షలు ఇచ్చారనే విషయం జనార్ధన్ గారికి కూడా తెలుసు. ఎవరు ఏమి చెప్పినా కూడా, గత గవర్నరు గారి ప్రసంగంలో 1.50లక్షల ఇళ్లు అన్నారు. రెండవసారి గవర్నరు గారి ప్రసంగంలో కూడా 1.50లక్షల ఇళ్లు అని అన్నారు కానీ, ఇంతవరకు ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదు. ఇప్పుడైనా రెండు లక్షల ఇళ్లను ఒక్కొక్క ఇంటికి రూ.2.75లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం జీ.ఓ ఇచ్చింది. వీటిని ఎప్పటి నుండి ప్రారంభిస్తారనే విషయాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణ, గుంటూరు) : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు రెండు లక్షల గృహాలను నిర్మించడం కోసం జీ.ఓను జారీ చేసింది. కాని, ఇప్పటికే ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న వారిని జిల్లాల వారీగా పెద్ద ఎత్తున తొలగించడం కూడా జరిగింది. అలా తొలగింపబడిన వారిలో కృష్ణా జిల్లాలో 98 మంది, గుంటూరు జిల్లాలో 126 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు, మూడు వేల మంది తొలగింపబడిన వారున్నారు. వారందరు లేకుండా ఈ రెండు లక్షల ఇళ్లను నిర్మించడం ఎలా సాధ్యపడుతుంది? వారు భార్యా, బిడ్డలతో సహా అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట నిరాహారదీక్షలు చేస్తున్న పరిస్థితి ఉంది. వాళ్లకు ఉద్యోగాలు కల్పించే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వెనుకబడిన తరగతులు, మైనార్టీల కోసం రూ.1.65లక్షలు సబ్సిడీతో, రూ.1.50లక్షల బ్యాంక్ లోన్‌తో ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం దగ్గర ప్రతిపాదన ఉంది. చాలా సంతోషం. అయితే, మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్

వాళ్లు ఒక ప్రోగ్రాం పెట్టారు. ఈ ప్రోగ్రాం కూడా ముఖ్యమంత్రి గారి ద్వారా ప్రకటించబడింది. దుకాన్ ఔర్ మకాన్ అనే ప్రోగ్రాంను పెట్టారు. ఆ దుకాన్ మకాన్‌లో ఇల్లుతోపాటు దుకాణాన్ని కూడా కట్టాలనే ప్రతిపాదనను మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పెట్టింది. అటువంటి ప్రతిపాదన కూడా దీనిలో కలసి ఉందా? అని అడగదలచుకున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా దుకాన్ ఔర్ మకాన్ ఇళ్లను హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా నిర్మించారు. ఇప్పుడు ఆ ప్రతిపాదనను దీనిలో జోడించారా? లేదా? అని అడుగుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, గత సంవత్సర కాలంగా హౌసింగ్‌పైన ప్రశ్నోత్తరాలు వచ్చేటప్పుడు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు, చాలా దురదృష్టకరమైన పరిస్థితులు, సమాధానం చెప్పలేనటువంటి పరిస్థితులలో, చాలా దయనీయమైన పరిస్థితులలో, బాధాకరమైన పరిస్థితులలో సమాధానాలు చెప్పవలసి వచ్చేది. అయితే, ఈరోజు సగర్వంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబునాయుడు గారు గొప్ప నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. గతంలో రూ.75,000లతో సామాన్యులకు, రూ.1.00లక్షతో ఎస్సీ, ఎస్టీలకు ఏదైతే ఇళ్ల నిర్మాణం జరిగేదో దానిని దాదాపు 180 చదరపు అడుగులతో ఇవ్వాలనే ఆలోచనతో మన ముఖ్యమంత్రి గారు గత సంవత్సర కాలంగా మంచి గృహ నిర్మాణం పేదవారికి ఇవ్వాలని ఆలోచించి ఈరోజు 270చదరపు అడుగులతో రూ.2.75లక్షలతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల గృహాలను నిర్మించాలనే ఉద్దేశ్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి రాష్ట్ర ప్రజానీకం తరఫున మేమంతా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అయితే గతంలో ఇచ్చే రూ.75,000లకు బదులు రూ.2.75లక్షలతో గృహ నిర్మాణాన్ని చేపట్టడం, దానిలో రాయితీ క్రింద ఎస్సీ, ఎస్టీలకైతే రూ.1.75లక్షలు, ఇతరులకైతే రూ.1.25లక్షలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో సంవత్సరానికి రూ.650కోట్లతో గృహ నిర్మాణానికి బడ్జెట్ కేటాయిస్తే, ఈరోజు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్కొక్క ఇంటికి రూ.2.75లక్షలతో చేపట్టడం వల్ల ప్రభుత్వం నిర్మించాలనుకున్న రెండు లక్షల గృహాలకు దాదాపు రూ.5600కోట్లు ఖర్చవుతుంది. ఇది చాలా గొప్ప విషయమని సగర్వంగా సభకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. అయితే, గౌరవసభ్యులు చాలామంది చాలా విషయాలు అడిగారు.

గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయన్నారు, వాటి పరిస్థితి ఏమిటని, దాని మీద విచారణ ఏమైనా జరిపారా అని వీరభద్రస్వామి గారు అడిగారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు సంబంధించి జియో టాగింగ్ జరిపిన తరువాత 14.40లక్షల గృహాలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఉంది. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన మంత్రుల బృందం నాలుగైదుసార్లు కూర్చొని దీనిపైన చర్చించడం జరిగింది. ఈ 14.40లక్షల గృహాలకు గాను రూ.4,150కోట్లు దుర్వినియోగం జరిగినట్లు అధికారులు సమర్పించిన ప్రాథమిక నివేదికలో తెలియజేయడం జరిగింది. దీనికి గాను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా విచారణ జరపాలనే సిఫారసులు మంత్రుల బృందం చేసిన సిఫారసుకు

మంత్రివర్గ సమావేశం కూడా ఆమోదం తెలియజేయడం జరిగింది. ఆ రకమైన చర్యలు చేపట్టబోతున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

బిల్లుల చెల్లింపు విషయమై గౌరవ సభ్యులు అడిగిన దానికి, విచారణ జరిపించి దాదాపు 1.35లక్షల ఇళ్లు రూఫ్ లెవల్లో, లింటల్ లెవల్లో ఉన్న వాటి గురించి విచారణ జరిపిస్తే వాటిలో దాదాపు 1.15లక్షల ఇళ్లు వివిధ దశలలో నిర్మాణాలు ఆగిపోయినట్లు తేలింది. వాటికి గాను రూ.324కోట్లు చెల్లించాలని మంత్రుల బృందం చేసిన సిఫారసుకు అనుగుణంగా కేబినెట్ కూడా ఆమోదం తెలియజేయడం జరిగింది. అదే విధంగా, ఎం.ఎల్.సీలు సూచించిన వారికి ఇళ్లను కేటాయించే అధికారం ఏ విధంగా చేస్తారని అడిగిన దానికి సంబంధించి ఎం.ఎల్.సీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడమనేది కొంచెం ఇబ్బందికరమైన విషయం కాబట్టి, సంబంధిత నియోజకవర్గ ఎం.ఎల్.ఏలతో ఎం.ఎల్.సీలు కో-ఆర్డినేట్ చేసుకొని ఇస్తే ఇబ్బంది లేదు. లేకపోతే ఒక్కొక్క నియోజకవర్గానికి హేతుబద్దంగా దాదాపు 1250 ఇళ్లు నిర్మించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ఇంకా ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉంది. దీనిని ప్రభుత్వం ఆమోదించవలసి ఉంది. అదే విధంగా అర్బన్ ఏరియాలలో ఉన్న నియోజకవర్గాలలో అర్బన్ హౌసింగ్ వేరేగా వస్తుంది కనుక 500 ఇవ్వడానికి ఒక సూత్ర ప్రాయమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా, దుకాన్ ఔర్ మకాన్ మీద ఇంతవరకు ఎటువంటి చర్చ జరగలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీని మీద మంత్రుల బృందం చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుక విషయంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయని, దానిని ఏ విధంగా పరిష్కరిస్తారని గౌరవ సభ్యులు అడిగిన దానికి ఇసుకకు సంబంధించి ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంది. ఏదైతే SSR రేట్లతో ఉన్నాయో వాటిని పేదవారికి ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల విషయంలో ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీ-ఇంబర్స్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. అయితే, దీనికి గాను ప్రీఫ్యాబ్రికేటెడ్ టెక్నాలజీతో వీలైనంత తొందరగా ఆరు నెలలు గాని, సంవత్సరం లోపు పూర్తి చేస్తే అందరికి ఒక మాదిరిగా ఇళ్లు కట్టడమవుతుంది. ఈ విధంగా అనుకున్న సమయంలో పూర్తి చేయగలుగుతాము. సగం కట్టి, సగం కట్టకుండా ఇళ్లు ఉన్నాయనే ఆలోచన కూడా పేదలలో ఉంది. ప్రజామోదంతో ఈ కార్యక్రమం చేస్తే ఇసుక అనేది మనకు ఎక్కువగా అవసరం కాకపోవచ్చు. ఏదైతే బేస్‌మెంట్ లెవల్లో ఫౌండేషన్ వేస్తామో అంతవరకే ఇసుకను వాడాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందనే విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా కడప జిల్లా, ప్రొద్దుటూరుకు సంబంధించి గౌరవ సభ్యులు పుల్లయ్య గారు అడిగిన దానికి దీని మీద ప్రత్యేకంగా నియమించిన విచారణాధికారి రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. దానిపైన తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఎం.ఎల్.సీలకు ఏమి ఇస్తున్నారో చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మీరు సభ్యులను ప్రొటెక్ట్ చేయాలి కానీ, ఎం.ఎల్.సీలకు అవకాశం లేదని నిండు సభలో మంత్రి గారు సమాధానం చెబుతుంటే – ఆవిషయంపై మాట్లాడాలనుకున్న సభ్యులను మీరు అడ్డుకుంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నియోజకవర్గ అభివృద్ధి నిధులుంటే ఎం.ఎల్.ఏలకు 50 శాతం ఖర్చు పెట్టడానికి అవకాశం ఉండేది. అప్పుడు ఎం.ఎల్.సీలకు ఇంత అని ఇచ్చే వాళ్లం. ఇప్పుడు ఎసిడిపి నిధుల గురించి ఆలోచించడం లేదు. ఎసిడిపిను మరల ఇంటర్‌డ్యూస్ చేయాలనుకున్నప్పుడు, ఎం.ఎల్.ఏలకు నిధులు అందుబాటులో ఉంటాయి కాబట్టి అప్పుడు కౌన్సిల్ గురించి ఆలోచన చేద్దాం.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, కౌన్సిల్ గురించి మాట్లాడమనండి. ఎసిడిపి నిధుల గురించి మాట్లాడడం ఎందుకు? Sir, you have to protect the interests of the Members.

SRI Y. RAMA KRISHNUDU: There is no difference between MLAs and MLCs because ACDP ఉన్నప్పుడు దానిలో 50 శాతం నిధులను హౌసింగ్‌కు కూడా ఇచ్చేవాళ్లము. తరువాత వచ్చిన ప్రభుత్వం ఏమి చేసిందో మాకు తెలియదు కాని, ఇప్పుడు మాత్రం బడ్జెట్‌లో ఎసిడిపి ప్రొవిజన్ పెట్టలేదు. ఎసిడిపి ప్రొవిజన్ కనుక పెట్టినట్లయితో ఎం.ఎల్.ఏలను, ఎం.ఎల్.సీలను సమానంగా ట్రీట్ చేస్తాం.

## రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాలు

ప్రశ్న నెం.8264(17)

సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, డా. ఎం. గేయానంద్, విటపు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గిరిజనులకు చెందిన జనాభా అధికంగా ఉండి, రాష్ట్రంలో షెడ్యూల్డు ప్రాంతానికి వెలుపల ఉన్న జనావాసాలు లేదా గ్రామాల సంఖ్య ఎంత?

ఆ) ఈ గిరిజనేతర గ్రామాలు లేదా జనావాసాలను షెడ్యూల్డు ప్రాంతంలో చేర్చడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

శ్రీ రావెల కిషోర్‌బాబు (గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ &  సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రి) ః

అ) 40 శాతం గిరిజనులకు చెందిన జనాభాతో ఆంధ్రప్రదేశ్‌లో 3685 గ్రామాలు షెడ్యూల్డు ప్రాంతానికి వెలుపల ఉన్నాయి.
ఆ) అవునండీ. కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నాము. షెడ్యూల్డు ఏరియాలో కొన్ని గ్రామాలను కలుపుతాము.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, సప్లిమెంటరీ అంటే ఏ మెంబరైతే ప్రశ్న అడుగుతారో ఆ మెంబర్‌కే అవకాశం ఇవ్వాలి తప్ప, మొత్తం సభ్యులందరూ సింగిల్ సప్లమెంటరీ అంటే సమయం సరిపోదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః అధ్యక్షా,ఇష్యూని బట్టి అవకాశం ఇవ్వాలి.

MR. CHAIRMAN: That I have to decide, not you.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు మంత్రి గారు పాజిటివ్‌గానే సమాధానం ఇచ్చారు. కాని, ప్రశ్న ఒక రకంగా అడిగితే జవాబు మరొక రకంగా ఇచ్చారనిపిస్తోంది. అంటే ఇంగ్లీష్‌లో ఉన్న ప్రశ్న “with majority of population belonging to Scheduled Tribes in the State” అని. కాని, వీళ్లు ఇచ్చింది 40 శాతం గిరిజన జనాభాతో అని ఇచ్చారు. కారణం ఏమిటి అనేది ఒకటి. నేను 50 శాతం మెజార్టీ అంటే దానికి 40 శాతం అని ఇచ్చారు.  దానికి  కారణం ఉంటే చెప్పండి.

ఇది చాలా ముఖ్యమైన అంశం. పాడేరు, అరకు ప్రాంతాలలో మలేరియాతో మరణాలు సంభవిస్తున్నాయంటే  గత నెలలో నేను ఆ ప్రాంతాలకు వెళ్లి వచ్చాను. శ్రీశైలం ఐటిడిఏ లో కూడా రెండు రోజులు తిరిగి వచ్చాను. ఒక్క విషయాన్ని నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. దానికి వారు జవాబు కూడా చెప్పవలసి ఉంది. షెడ్యూల్డు ఏరియా అని ఒక ముద్ర ఉంటే అక్కడ గిరిజనులకు రక్షణ ఉంటుంది. పీసా చట్టం వచ్చిన తరువాత కూడా ఆ పీసా చట్టం అమలుకు సంబంధించిన  అంశాలకు కాని, 1/70 చట్టం కాని, భూముల రక్షణకు కాని, ఐటిడిఏ పథకాలకు సంబంధించి కాని, స్థానిక ఉద్యోగాలకు సంబంధించి కాని వాళ్లకు ప్రొటెక్షన్ ఉంటుంది కాబట్టి షెడ్యూల్డు ఏరియా కావాలని వారు అడుగుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వానికి అసలు ఇటువంటి గ్రామాలను గుర్తించి వాటిని షెడ్యూల్డు ఏరియాలోకి మార్చాలనే తలంపు ఉందా? అది రాష్ట్ర ప్రభుత్వానికి లేదని నేను అంటున్నాను. ఎందుకు లేదని అంటున్నానంటే... 2001 జనాభా లెక్కలు పంపించండి అని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వారు, ఎస్టీ కమీషన్, రిజిస్ట్రార్ జనరల్ అడిగినా పంపించలేదు. షెడ్యూల్డు ఏరియా క్రింద కన్వర్ట్ కావాలంటే వివరాలను  ఈ ముగ్గురుకు

పంపించాలి. రాష్ట్ర ప్రభుత్వం మ్యాపులు, జనాభా వివరాలు పంపించకపోవడంతో మేము షెడ్యూల్డు ఏరియాగా ప్రకటించలేకుండా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. నా ప్రశ్న ఏమిటంటే.. శ్రీశైలంలో చెంచులు ఉన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్న చెంచులు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న చెంచులు ఒకటే. కాని శ్రీశైలంలో ఉన్న చెంచులది షెడ్యూల్డు ఏరియా అవుతుంది. వీరిది షెడ్యూల్డు ఏరియా కాదు. అలాగే, శ్రీకాకుళంలో కూడా అదే విధమైన పరిస్థితి ఉంది. సవరలు, జాతాకులు ప్రక్కనున్న గ్రామాలు షెడ్యూల్డు ఏరియా అవుతుంది కాని ఇక్కడ కాదు. ఎప్పటిలోపు ఆ గ్రామాలను షెడ్యూల్డు ఏరియాలోకి మారుస్తారనే దాని మీద స్పష్టమైన కాల ప్రణాళికను చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే.. షెడ్యూల్డు ఏరియాకు ప్రక్కనున్న నాన్-షెడ్యూల్డు గ్రామాలు ఏవైతే ఉన్నాయో అక్కడున్న భూములను కొట్టేయడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు. వారిని, ఈ గ్రామాలను కూడా వెంటనే షెడ్యూల్డు ఏరియాగా ప్రకటించాలని కోరుతున్నాను. 50 శాతం పైగా ఉన్న గ్రామాలు ఏమి ఉన్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.10

శ్రీ రావెల కిశోర్ బాబు : గిరిజన ప్రాంతాలు రెండు రకాలుగా గుర్తించవచ్చు. ఒకటి సబ్-ప్లాన్ ఏరియా, రెండవది ఐటిడిఏ ఏరియా. హెడ్ క్వార్టర్‌తో కలుపుకుని మొత్తం 8 ఐటిడిఏలు ఉన్నాయి. వాటికి ఆనుకుని పక్కనే 5,295 గ్రామాలు కూడా ఉన్నాయి. అయితే, శ్రీకాకుళంలో 240 గ్రామాలు, విజయనగరంలో 181 గ్రామాలు, విశాఖపట్టణంలో 3,000 గ్రామాలు, తూర్పుగోదావరి జిల్లాలో 40 గ్రామాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 60, ఈ విధంగా ఉన్నటువంటి 3,521 గ్రామాలు ఏవైతే ఉన్నాయో వాటిని షెడ్యూల్డ్ ప్రాంతాలలో కలపడానికి ప్రతిపాదన మేము పంపిస్తున్నాము. గతంలో 1980లో కేంద్రప్రభుత్వానికి ఈ ప్రతిపాదన వెళ్లింది. తదుపరి మండల వ్యవస్థ వచ్చిన తరువాత స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు వచ్చిన తరువాత టెరిటోరియల్‌గా అన్నీ రీఆర్గనైజ్ అయినప్పుడు మరల ప్రతిపాదన పంపమని కేంద్రం కోరింది. తదుపరి 1990వ సంవత్సరంలో పంపడమైనది. 2004వ సంవత్సరంలో కేంద్రం మనలను ఫ్రెష్ వ్యూస్‌ని అడిగింది. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగింది. ఈ విభజన నేపథ్యంలో 7 కొత్త మండలాలు నూతన రాష్ట్రంలో కలిశాయి. ఈ సందర్భంలో తాజా ప్రతిపాదనలను తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపుతాము. దానిని అక్కడ క్యాబినెట్ ఆమోదించాలి. రాష్ట్రపతి గారు మన రాష్ట్ర గవర్నరును కన్సల్ట్ చేసిన తరువాత ఏదైతే మనం 3,521 గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనను పంపామో దానిని కేంద్రం పరిశీలించి షెడ్యూల్డు ప్రాంతాలలో కలపడం జరుగుతుంది.

మలేరియా గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. అందుకు సంబంధించి ఈ సంవత్సరం అనేక ముందస్తు చర్యలు తీసుకోవడంవల్ల మలేరియా మరణాలు సంభవించకుండా విజయవంతంగా మలేరియా వ్యాధిని ఎదుర్కోవడం జరిగింది. ఇందుకు సంబంధించి అనేక చర్యలు కూడా తీసుకుంటున్నామని నేను మనవి చేస్తున్నాను.

డా. ఎమ్. గేయానంద్ : సార్, నా ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు. ఈ విషయం ఎప్పుడోగానీ చర్చకు రాదు. దయచేసి మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. ఎప్పటిలోగా ఆ

ప్రతిపాదనలను వర్కవుట్ చేస్తారో చెప్పమనండి సార్. గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతోంది.

శ్రీ రావెల కిశోర్ బాబు : ఇంతకుముందు నేను సభ్యులకు విన్నవించుకున్న విధంగా రాష్ట్ర విభజన నేపథ్యంలో 7 కొత్త మండలాలు కొత్త రాష్ట్రంలో కలిశాయి. అదొక కారణం. ఎస్టీ జనాభాలో కొన్ని మార్పులు రావడంవల్ల క్రైటీరియాలో మార్పు వచ్చింది. మరల ఫ్రెష్ ప్రపోజల్స్ కేంద్రప్రభుత్వానికి తప్పకుండా పంపిస్తాము.

## సహకార చక్కెర పరిశ్రమలు

ప్రశ్న నెం. 8472 (18)

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవ ముఖ్యమంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో కొన్ని సహకార చక్కెర కర్మాగారాలు మూసివేసారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, మూసివేసిన కర్మాగారాల సంఖ్య ఎంత, అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ) అట్టి మూసివేసిన కర్మాగారాలను పునరుద్ధరించేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున గౌరవ ఆర్థిక శాఖామంత్రి : (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ మరియు ఆ) లేదండీ. తగినమేరకు చెరకు లభ్యంగా లేని కారణంగా, 4 సహకార చక్కెర కర్మాగారాలు అంటే 1. ఎన్‌విఆర్ మరియు ఎడిఆర్ సహకార షుగర్స్ లిమిటెడ్, గుంటూరు 2. కడప సహకార షుగర్స్ లిమిటెడ్ 3. కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ లిమిటెడ్ 4. చిత్తూరు సహకార షుగర్స్ లిమిటెడ్‌లు మాత్రమే గానుగాడు నిర్వహణలను చేపట్టలేదు.

ఇ) అట్టి పర్యవసానం ఉత్పన్నం కాలేదు.

DR. M.V.V.S. MURTHI: Chairman Sir, there are total ten factories in the Cooperative Sector in Andhra Pradesh now. Out of them, four are in Visakhapatnam District, one in Vizianagaram District. The other are in other districts. Except three or four, the others are not working. Now they are almost defunct because, రైతులకు గత మూడు సంవత్సరాలనుండి మిల్లువారు డబ్బులు ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. అందువల్ల రైతులు చెరుకు వేయడమే మానివేస్తున్నారు. ఆ మిల్లుల్లో పనిచేసే కార్మికులు చాలా ఎఫెక్ట్ అవుతున్నారు. వాళ్ల దగ్గర ఉన్నటువంటి షుగర్ లిఫ్ట్ చేయడం లేదు. నా ప్రశ్న ఏమిటంటే, రైతులకు బాకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారు? కార్మికుల బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఆధునికీకరణకు చర్యలు తీసుకుని ఈ ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తున్నారా? కావలసిన మెటీరియల్‌ను ప్రభుత్వం PDS ద్వారా ఈ ఫ్యాక్టరీల నుండి కొంటుందా? సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ దశలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని సభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ స్థానాల వద్ద నిలబడ్డారు.)

MR. CHAIRMAN: I am not allowing. I am going with printed names only. After 11 am, I am strictly going by listed names.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ముఖ్యంగా కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. అదే విధంగా మిగతా ప్రైవేట్ ఫ్యాక్టరీలు కూడా ఇంచుమించు అదే పరిస్థితులలో ఉన్నాయి. ఇంతకుముందు నేను చెప్పిన కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఏవైతే ఉన్నాయో, అవి కాకుండా మిగతా 6 షుగర్ ఫ్యాక్టరీలు రెండు క్యాటగిరీల కింద వచ్చాయి. గత సంవత్సరం షుగర్ ఆడిన తరువాత ఆ స్టాక్స్ అన్నీ అలాగే ఉండిపోయాయి. షుగర్ స్టాక్స్ dispose కావడం లేదు. అందువల్ల రైతులకు పేమెంట్స్ ఇవ్వడం లేదు అలాగే, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు. ఈ పరిస్థితులపై మేము GoM సమావేశమవడం జరిగింది. ఈ షుగర్ ఫ్యాక్టరీలకు మేము రెండు రకాలుగా వాళ్లకు కన్సెషన్ ఇవ్వబోతున్నాము. మన దగ్గర తయారయ్యే షుగర్ మీద CST, VAT ను తీసివేద్దామని అనుకుంటున్నాము. CST, VAT ఉండడంవల్ల ఇతర రాష్ట్రాలతో మనం compete చేయలేకపోతున్నాము. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో వ్యాట్ లేదు. అందువల్ల తిరుమల తిరుపతి దేవస్థానం వారు కూడా ఎక్కువ మొత్తంలో కర్ణాటక రాష్ట్రం నుండి కొనుగోలు చేస్తున్నారు. ఈ మధ్యనే ప్రభుత్వం ఆలోచించి సిఎస్‌టి, వ్యాట్‌ను తీసివేద్దామని అనుకున్నది. అలాగే పిడిఎస్ ద్వారా కొనుగోలు చేసే షుగర్‌ను కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల నుండి కొనాలనే ఆదేశాలు ఇవ్వబోతున్నాము. త్వరలో ఆ గైడ్‌లైన్స్ కూడా ఇవ్వబోతున్నాము. బల్క్‌గా షుగర్ ను కొనేటటువంటి ముఖ్యమైన సంస్థలు ఏవైతే ఉన్నాయో అవి కూడా స్థానిక షుగర్ ఫ్యాక్టరీల ద్వారా షుగర్‌ను కొంటే ఇప్పుడు ఉన్నటువంటి స్టాక్స్ క్లియర్ అవుతాయి. దానివల్ల వచ్చే రెవెన్యూ ద్వారా అక్కడ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి మరియు రైతులకు బకాయిలు చెల్లించడానికి ఉపయోగపడుతుంది.

సభ్యులు వేసిన ప్రశ్నను ప్రత్యేకంగా పరిశీలిస్తే, వాస్తవానికి ఈ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నడవడం లేదు. మూసివేయలేదు గానీ ప్రస్తుతం ఆడడం లేదు. ఇవన్నీ defunct లో ఉన్నాయి. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ వంటి వాటికి కొంతమేరకు డబ్బులు ఇచ్చాము. ఈ షుగర్ ఫ్యాక్టరీల మీద నిపుణుల కమిటీని వేశాము. ఆ కమిటీ నివేదిక వచ్చిన తరువాత దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ : ఆధునికీకరణ గురించి చెప్పండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : ఆధునికీకరణ కొరకు కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ అన్ని షుగర్ ఫ్యాక్టరీలను విజిట్ చేసింది. రిపోర్టు కూడా ఇచ్చారు. The report is under examination.

## బ్యాక్‌లాగ్ ఖాళీలు

ప్రశ్న నెం. 8489 (19)

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గత పది సంవత్సరాలుగా బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయని విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్‌బాబు):

అ) లేదండీ. గత పది సంవత్సరాల కాలంలో ఎస్‌సి (8831) & ఎస్టీ (8255) బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించడమయింది. వాటిలో శాఖాధిపతుల నుండి అందిన నివేదికల ప్రకారం, 6722 ఎస్‌సి & ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భర్తీ చేయడమయింది.

ఆ) ఎస్‌సి / ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి 50 శాఖాధిపతులు ఇదివరకే నోటిఫికేషన్‌ను జారీ చేయడమయింది. మిగిలిన శాఖాధిపతులు / జిల్లా కలెక్టర్లు మరియు ఎపిపిఎస్‌సి ద్వారా నోటిఫికేషన్లను జారీ చేసే ప్రక్రియ పురోగతిలో ఉన్నది.

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. నాలుగవ తరగతి ఉద్యోగులకు సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కమిటీలు భర్తీ చేస్తాయి. అంతకు పై స్థాయి ఉద్యోగులను ఏపిపిఎస్‌సి ద్వారా భర్తీ చేయడం జరుగుతుంది.

ఉ.11.20

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గత పది సంవత్సరాల నుంచి బ్యాక్‌లాగ్ వేకెన్సీ పోస్టులను భర్తీ చేయలేదు. బ్యాక్‌లాగ్ వేకెన్సీ పోస్టులు కేవలం విద్యాశాఖలోనే కాక అన్ని శాఖల్లో ఉన్నాయి. ఉదాహరణకు అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, టీచర్ల లాంటి అన్ని క్యాడర్లలో బ్యాక్‌లాగ్ వేకెన్సీ పోస్టులు అన్ని శాఖల్లో ఉన్నాయి. ఆ పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారనే విషయాన్ని తెలియజేయవలసిందిగా తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, డి.ఎస్.సి. పోస్టులను గత పది సంవత్సరాల్లో 2006వ సంవత్సరం మరియు 2008 వ సంవత్సరంలో కేవలం రెండుసార్లే భర్తీచేయడం జరిగింది. 2008వ సంవత్సరంలో భర్తీచేసినపుడు సుమారు 52 వేల పోస్టులుంటే, వాటిలో కేవలం 20 వేల పోస్టులను మాత్రమే భర్తీచేయడం జరిగింది. మిగిలిన పోస్టులు ఎప్పటిలోగా భర్తీచేస్తారో కూడా చెప్పలేదు. అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రతి సంవత్సరం టీచర్ పోస్టులను భర్తీ చేసేవారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి సంవత్సరం

డి.ఎస్.సి. పోస్టులను భర్తీచేసి నిరుద్యోగ యువతకు చాలా మేలు చేయడం జరిగింది. గత పది సంవత్సరాలుగా కేవలం రెండుసార్లే డి.ఎస్.సి. పోస్టులు భర్తీచేయడం వల్ల, దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోవడం జరిగింది. కాబట్టి డి.ఎస్.సి. పోస్టులను కూడా ఎప్పుడు భర్తీచేస్తారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో రాష్ట్రంలో భర్తీ చేయవలసిన పోస్టుల విషయంలో మా ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టడం జరుగుతోంది. ఈ విషయంలో తేది. 17.09.2014 నాడు ఒక జి.ఓ.ను కూడా జారీచేయడం జరిగింది. వేకెన్సీ పోస్టులను భర్తీచేయడంలో జటిలమైన విధానాన్ని తగ్గించుకుంటూ, కొన్ని పోస్టులకు వ్రాతపరీక్షలో వచ్చిన మెరిట్ ద్వారానే భర్తీచేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. ఉదాహరణకు, ఇటీవల గిరిజనశాఖలో స్పెషల్ డి.ఎస్.సి. ద్వారా 402 పోస్టులను కూడా భర్తీచేయడం జరిగింది. తేది. 21.02.2015 నాడు గ్రూప్ - IV క్యాటగిరీ క్రింద ఉన్న ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకెన్సీ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీచేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు లెటర్లు రాయడం జరిగింది. వారు కూడా వాటిని ప్రాసెస్ చేస్తున్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు కూడా వేకెన్సీ పోస్టులను భర్తీచేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. వారు కూడా ఆ వేకెన్సీ పోస్టులను భర్తీచేయడం కోసం ప్రక్రియను ప్రారంభించారు. 50 హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుల నుంచి ఖచ్చితమైన సమాచారం వచ్చింది. ఇంకా, మిగిలిన 173 హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుల నుంచి కూడా సమాచారాన్ని తెప్పించుకుంటాము. మొత్తంమీద ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని నిర్ణీత సమయంలోగా పూర్తిచేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతోందని తమరి ద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కాంట్రాక్టు పని వారికి సామాజిక భద్రత

ప్రశ్న నెం. 8278 (20)
శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనేక పరిశ్రమలల్లో ఒప్పంద కార్మికులకు సామాజిక భద్రతను సమకూర్చలేదనే విషయం వాస్తవమేనా?

ఆ) ఒప్పంద కార్మికులకు సామాజిక భద్రతను సమకూర్చడం కోసం ప్రభుత్వం ఏవేని చర్యలను రూపొందించిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ)	లేదండీ.

ఆ )	అవునండీ.

ఇ)	ఒప్పంద కార్మికుల మాదిరిగా ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని కార్మికులను నియమించే పరిశ్రమలకు వర్తించే సంక్షేమ చట్టాలు మరియు ఇపిఎఫ్ చట్టంలోని నిబంధనలను అమలుచేస్తూ ఒప్పంద కార్మికులకు ప్రభుత్వం సామాజిక భద్రతను సమకూరుస్తుంది.  ఈ క్రింది ఇతర ప్రయోజనాలతో సహా అస్వస్థత, ప్రసూతి, అశక్తత, ఆశ్రితులు వంటి ప్రయోజనాలను సమకూర్చడానికి ఇఎస్ఐ చట్టం  క్రింది వేతనాలు, బీమా నుండి చందాలను మినహాయించే  యజమానితో సహా ఇపిఎఫ్‌కు ఒప్పంద కార్మికులు కూడా చందాను చెల్లిస్తారు.

ఇందులో భాగంగా, అంత్యక్రియ ఖర్చులు,  పునరావాస భత్యం,   వృత్తి విద్యా పునరావాసం, మెడికల్ బోనస్ కూడా చెల్లిస్తున్నాము.

అంతేగాక, 2015, మే డే సందర్భంగా అసంఘటిత రంగంలోని పేద కార్మికులందరి కుటుంబాలకు సహాయం సమకూర్చేందుకు 2015, అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత పథకం కోసం ఒక పథకాన్ని ప్రభుత్వం 25-04-2015 తేదీగల ఎల్ఇటి & ఎఫ్ శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 10 ద్వారా ప్రారంభించింది. ఈ పథకం క్రింద ఒప్పంద కార్మికులను కూడా వర్తింపచేయడమయింది.   సుమారు కోటి కుటుంబాలకు సామాజిక భద్రత పథకం క్రింద  అన్ని సౌకర్యాలు కల్పిద్దామని అందులో కూడా ఈ అసంఘటిత కార్మికులు వస్తారని తమరిద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు:  అధ్యక్షా, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి రెగ్యులరైజ్ చేస్తామని మీరు ఇచ్చిన హామీ కోసం  నియమించిన మినిస్టీరియల్ సబ్‌కమిటీ నివేదికను సమర్పించిందా?  వారిని ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారో తెలియజేయవలసిందిగా  నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది, కాంట్రాక్టు లేబర్ ఎబాలిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్  ప్రకారం ప్రయివేటు మరియు పబ్లిక్ సెక్టార్లలో ఉన్న పరిశ్రమల్లో ఎంతమంది కాంట్రాక్టు వర్కర్లు ఉన్నట్లుగా వారు ఐడెంటిఫై చేశారో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

మూడవది,  కాంట్రాక్టు వర్కర్లకు సంబంధించి సెపరేట్‌గా  చట్టం ఉన్నది. సెపరేట్‌గా వారికి ప్రావిడెంట్ ఫండ్, ఇ.ఎస్.ఐ. అమలు చేయవలసిన చట్టపరమైనటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. నూటికి సుమారు 90 మందికి ఆ చట్టం అమలుకావడం లేదు.  వారు అది అమలు అవుతుందని  చెప్పినారు.  వారి వద్ద ఖచ్చితమైన సమాచారం లేకుండా, కేవలం అమలవుతుందని చెప్పడం సరైంది కాదు.  కార్మికులకు ఆ చట్టం అమలు కావడం లేదనే విషయాన్ని ఆమోదించి దానిని రెక్టిఫై చేసుకోవడానికి తక్షణమే ఏదైనా క్యాలెండర్ ప్రకారం ఒక కార్యక్రమాన్ని చేపడతారా?

అత్యంత ప్రధానమైన విషయం, మన రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల జనాభాలో, సుమారు కోటి మంది అసంఘటిత కార్మికులున్నారు. 2015వ సంవత్సరం మేడే సందర్భంగా అసంఘటిత కార్మికుల కోసం ఒక జి.ఓ.ను ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. 1995వ సంవత్సరంలో ఉన్నటువంటి కేంద్ర చట్టానికి 2007వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టం చేయడం జరిగింది. దాని ప్రకారం ఒక బోర్డును నియమించవలసిన అవసరముంది. దురదృష్టవశాత్తూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకుముందు అవలంబిస్తున్న అన్ని కార్మిక సంఘాలను సలహా సంఘాల్లో నియమించే సంప్రదాయానికి చెల్లుచీటి వేసి మొత్తం వారి పార్టీ వారిని, ఈ రంగంతో సంబంధం లేనటువంటి వారిని, యాజమాన్య సంఘాలను, ఆ అంశంతో సంబంధం లేనివారిని పెడుతున్నట్లుగా మావద్ద సమాచారం ఉన్నది. కాబట్టి ఇ.ఎస్.ఐ. రీజనల్ బోర్డులో గానీ, ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ బోర్డులో గానీ, కాంట్రాక్టు లేబర్ ఎబాలిషన్ రీజనల్ బోర్డులోగానీ, అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్‌కు సంబంధించినటువంటి బోర్డులో గానీ ఏ కార్మిక సంఘానికైనా వారు స్థానాన్ని కల్పించారా, కల్పిస్తారా, ఎప్పటిలోగా కల్పిస్తారో తెలియపరచవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.30

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, చంద్రశేఖర రావు గారు కావాలని, అడగడం తప్పక అడుగుతున్నారే తప్ప మరొకటి కాదు. గతంలో కార్మికశాఖ అంటే ఏదో లైసెన్సులు జారీ చేయడానికి, దుకాణాలను తనిఖీ చేయడానికి, కేసులు పెట్టడానికే ఉండేది. ఈ మధ్య కాలంలో మేము వచ్చిన తరువాత కార్మికశాఖను కార్మిక సంక్షేమశాఖగా మార్చాము. అది అందరూ ఒప్పుకోవాలి. ఆ కార్యక్రమం చేస్తున్నాము.

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు)

సభ్యులు ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి అడిగారు. మేము వచ్చిన వెంటనే ఒక సబ్ కమిటీ వేశాము. రెండు, మూడు సమావేశాలయ్యాయి. అయితే ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి అవకాశం లేదని ఈలోగా సుప్రీం కోర్టులో ఒక తీర్పు వచ్చింది. దానిమీద కూడా మేము మళ్ళీ న్యాయపరంగా ఉన్నటువంటి అవరోధాలన్నీ కూడా తొలగించి వీలైనంత తొందరగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించే అంశంలో ఒక కార్యక్రమాన్ని చేస్తున్నాము. రెండవది, గతంలో కనీసం యాభైమంది ఉంటేనే వారిని ఒప్పంద కార్మికులుగా గుర్తించాలనే ఒక నిబంధన ఉండేది. కానీ మేము వచ్చిన తరువాత ఐదుమంది ఉన్నా, ఇద్దరున్నా, ఒక్కరున్నా సరే వారిని కార్మికుడుగా గుర్తించాలని చెప్పి చట్టంలో కూడా మార్పులు తెచ్చి అన్ని విషయాలలో కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అసలు ఏ, ఏ ఫ్యాక్టరీలో ఎంతమంది కాంట్రాక్టు కార్మికులున్నారని మీరడిగారు. ఇంతవరకూ మీరు చెప్పినట్లుగా లెక్క అయితే ఎవరి దగ్గరాలేదు. ఏదో మీరడగడం, నేను చెప్పడమని కాకుండా ఈ మధ్య కాలంలో ఒక నిర్ణయం తీసుకుని ఎవరైతే మా లేబర్ ఆఫీసర్స్ ఉన్నారో – ఎ.సి.ఎల్స్, డిసిఎల్స్, ఏ.ఎల్.ఓలందరికీ కూడా ట్యాబ్స్ ఇచ్చి మీ మీ జిల్లాలలో, మండలాలలో ఐస్ ఫ్యాక్టరీ, రైస్‌మిల్లు, ఇతర ఏ చిన్న పరిశ్రమ ఉన్నా

ప్రతి పరిశ్రమకు వెళ్ళి ఎంతమంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు? మనమిస్తున్నటువంటి లబ్ధి ఎంతమందికి సమకూరుతుందనే వివరాలనన్నింటినీ కూడా సేకరించమని చెప్పాము. అది కూడా ఏదో సంవత్సరమో, ఆరుమాసాలో కాకుండా నిర్ధారిత సమయంలో మొత్తం సమాచారన్నంతా కూడా తీసుకుని చిన్న చిన్న దుకాణాలు, పెద్ద పరిశ్రమలలోనూ పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికునికి ప్రభుత్వంయొక్క లబ్ధి చేరాలనే ఉద్దేశంతోనే పూర్తిస్థాయిలో మేము కృషిచేస్తున్నాము. కాబట్టి మీ అందరి దగ్గర ఏదైనా సమాచారముంటే కూడా మాకివ్వండి. అది కూడా తీసుకుని ముందుకెళ్తాం. మూడవది బోర్డ్స్ విషయానికి వస్తే – బోర్డ్‌లలో గత కొన్ని సంవత్సరాలుగా సభ్యుల నియామకాలు లేకపోయినా ప్రస్తుతం సభ్యులను నియమించారు. ఆ నియమ నిబంధనల ప్రకారం ఎక్కడా ఒక్క అడుగు కూడా తప్పిదం లేకుండా బోర్డులో ఏ, ఏ వర్గాల వారికి స్థానమివ్వాలి, ఏ, ఏ వర్గాలవారిని సభ్యులుగా తీసుకోవాలనేది చట్టం ప్రకారం, నిబంధనల ప్రకారం వారికే బోర్డులో స్థానం కల్పించి బోర్డులు కూడా నియమించామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇదికాకుండా నా దృష్టిలో ఎవరైనా ఎక్స్, వై, జెడ్ ఎవరైనా నాకు ఈ బోర్డులో సభ్యత్వం కావాలని చెప్తే దానిని కూడా పరిగణనలోకి తీసుకున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒకవేళ అర్హత ఉండి ఫలానావారికి కావాలని ఉంటే చాలా బోర్డ్స్ ఉన్నాయి, ఎందులోనో ఒకదానిలో తప్పనిసరిగా స్థానం కల్పిస్తానని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. కార్మిక సంక్షేమశాఖ పరంగా మంచి కార్యక్రమాలు చేస్తున్నాం. మీరు కూడా సహకరించాల్సిన అవసరముంది. పరిశ్రమలు వస్తేనే కార్మికులకు ఉపాధి వస్తుంది. కాబట్టి పరిశ్రమలను ఆహ్వానిద్దాం. రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేసుకుందాం. నిరుద్యోగాన్ని తొలగించడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని మీ అందర్నీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## 3.సంతాప తీర్మానం

మిస్టర్ ఛైర్మన్: ఐటెం నెంబర్- II – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీసభ్యులు శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారు మరణించారు. వారి మృతిపై సంతాప తీర్మానం.

### సంతాప తీర్మానం

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారు 1931 అక్టోబర్ 7 న హైదరాబాద్‌లో జన్మించారు. వీరు రెండుసార్లు 1985–1989 మరియు 1989–1994 కాలానికి శాసన సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మైనారిటీ కమిషన్ సభ్యునిగానూ, కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యునిగానూ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గానూ సేవలందించారు. "నవీద్–ఇ–దక్కన్" ఉర్దూ దినపత్రిక డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2007 వ సంవత్సరంలో శాసనపరిషత్తు పునరుద్ధరణ తర్వాత 2007–2013 కాలానికి శాసనపరిషత్తు సభ్యుడిగా ఎన్నికయ్యారు.

వీరు తమ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారు.

వీరు 2015వ సంవత్సరము ఆగష్టు 24వ తేదీన 85 సంవత్సరాల వయస్సులో హైదరాబాద్‌లో మరణించారు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాం .

(సభ రెండు రెండు నిముషాలు మౌనం పాటించింది)

MR CHAIRMAN: Now, Tea break.

(The House then adjourned at 11.37a.m.for tea break)

***

**12-00 p.m.**

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-07 P.M.**

**(THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, Presentation of Petition.

## 4.అర్జీ సమర్పణ

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు, కృష్ణ) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ఫారెస్ట్ వింగ్‌లో దాదాపు 286 మంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారిని ఇప్పటివరకూ రెగ్యులరైజ్ చేయలేదు. మిగతా అనుబంధ విభాగాలలో ఉన్న వారిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. కానీ, వీరికి మాత్రం కనీసం టైమ్ స్కేల్ కూడా ఇవ్వడం లేదు. కాబట్టి ఈ అర్జీని మీకు సమర్పిస్తున్నాను. దయచేసి దీనిని పరిశీలించి అర్జీల సమితికి రిఫర్ చేసి వారి సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను.

(అర్జీని గౌ. ఛైర్మన్‌కు సమర్పించారు)

MR. CHAIRMAN: All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

## 5.PAPERS LAID ON THE TABLE:

A copy in each of the Annual Accounts and Reports of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the Years, 2008-2009 and 2009-2010 along with the reasons for delay, as required under Section 19(5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986.

## 6.PAPERS PLACED ON THE TABLE:

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 31st August, 2015.

Now, we will take-up Short Discussion on Drought Situation in the State.

## 7. లఘు చర్చ

### రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిపై లఘు చర్చ

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, రాష్ట్రంలో కరువు చాలా తీవ్రంగా ఉంది. నైఋుతి ఋుతుపవనాలు రాష్ట్రంలోకి చాలా ఆలస్యంగా ప్రవేశించాయి.

మ. 12.10

జూలై, ఆగస్టు నెలల్లో పుష్కలంగా వర్షాలు వస్తాయి. ఈ సంవత్సరం ఆ వర్షాలు రాలేదు. దాని వలన ప్రాజెక్టుల్లో నీళ్లు లేవు. శ్రీశైలం ప్రాజెక్టు కట్టినప్పటి నుంచి ఇంతవరకు ఆ ప్రాజెక్టులో ఎప్పుడూ లేనంతగా చాలా తక్కువ నీటి నిలువ ఉంది. త్రాగునీటికి చాలా సమస్య ఉంది. దానికి తగినట్లు విశృంఖలంగా నదులలో ఇసుకను తీసేశారు. మా ప్రాంతంలో ఉన్న పెన్నా నదిలో కింద బండలు కనబడేలా ఇసుక తీసేశారు. దాన్ని కడప స్లాబ్ అంటారు. అది బయటకు వచ్చేసింది. నీరు వచ్చినా కూడా అవి భూమిలోకి ఇంకకుండా, ఫ్లో అవుతున్నాయి. మా మునిసిపల్ కమీషనర్‌ని కలిసినప్పుడు ఇంకా పదిరోజులలో వర్షాలు రాకపోతే కడపలో త్రాగునీరు సరఫరా చేయలేమన్నారు. రాయలసీమ ప్రాంతంలో కొన్ని వేల గ్రామాలకు రవాణా ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. దానిలో కూడా మేనేజ్‌మెంట్ సరిగాలేక, సమయానికి బిల్లులు చెల్లించక, జిల్లాకలెక్టర్లు మొదలైన వాళ్లను రిక్వెస్ట్ చేయడం, ఆ తరువాత ప్రైవేట్ బోర్ వెల్ ఏదో ఒక ఏర్పాట్లు చేసుకుని కష్టపడుతున్నారు. గత సంవత్సరం కూడా కరవు వచ్చింది, అప్పుడు సాగునీటికి కష్టపడ్డాం కానీ, త్రాగునీటికి ఇంత కష్టపడలేదు. కేంద్రప్రభుత్వం వారు ఖరీఫ్ పంటలు వేయవద్దని మనకు ఇప్పటికే చెప్పారు. కానీ, రైతులకు ఆశ. వారికి వేరే ఆదాయ వనరులు లేవు. 10 శాతం దిగుబడి వచ్చినా కూడా ఊపిరి పీల్చుకోగలుగుతామనే ఆశతో వాళ్ల పంటలు వేశారు. వేరుశెనగ పంట వేస్తే, మొక్కలు రావడం లేదు. ఎక్కడన్నా మొక్కలు వచ్చినా కూడా మిగిలిన రెండు నెలల్లో వచ్చిన వర్షం వల్ల ఉపయోగం లేదు. ఖర్చు పెట్టిన సొమ్ము కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రప్రభుత్వం alternative crops విషయంలో ఏ పంటను ఎంచుకుందో రైతులకు తెలియదు. వ్యవసాయ శాఖామంత్రి నుంచి ఏవిధమైన సమాచారం లేదు. అక్కడ agriculture demonstratorsని అడిగితే మాకు సమాచారం రావాలి, తరువాత చెబుతామని అంటున్నారు. కేంద్రప్రభుత్వం హెచ్చరికలను మనం తీసుకుంటే, ప్రణాళికలను సిద్ధం చేయవచ్చు. ఆ ప్రకారంగా ఎరువులు గానీ, క్రిమిసంహారక మందులు, విత్తనాలు సిద్ధం చేసి ఉండాలి.

ఇది కాక main deficiency agriculture credit. నేను criticize చేయడం లేదు, క్రింది స్థాయిలో ఉన్న అనుభవాలు చెబుతున్నాను. ప్రభుత్వం వారు శక్తి కొద్దీ రూ. 80వేలకోట్లకు, కేవలం రూ. 7వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. ఆ మొత్తం వడ్డీలు కట్టడానికే సరిపోతుంది. ఇవన్నీ క్రింది స్థాయిలో ఉన్న నిజాలు. దేనికోసం బ్యాంకులను జాతీయం చేశారో, అది డిఫీట్ అయిపోయి again the farmers have been driven to the money lenders for high rate of interest. రైతుకు దిక్కుతోచడం లేదు. ఎకానమీలో buoyancy ఉంది కానీ liquidity లేదు. పెరుగుదలరేటు బాగానే ఉంది, పైరు పెరుగుతుంది, అంతా బాగానే ఉంది కానీ మార్కెట్‌లో డబ్బు లేదు. convention money lenders అప్పు ఇవ్వాలన్నా వారి దగ్గర డబ్బు లేదు. Assets release అయ్యే పరిస్థితి లేదు. ఒకప్పుడు రూ.10కోట్ల సైట్‌ని, ఇప్పుడు నాలుగైదు కోట్లకు ఇచ్చినా కొనేవారు లేరు. Because, lack of liquidity in the market. ఈ సమస్యలన్నీ జటిలమైపోయి, రైతు పరిస్థితి చాలా దుర్భరంగా తయారయింది. కేంద్రప్రభుత్వం వారు alternative crops విషయంలో సహాయం చేస్తానని చెప్పారు, ఎంతవరకు సహాయం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సూచనలను ఎంతవరకు స్వీకరించింది, దానిని ఎంతవరకు అమలు చేసిందనేది తెలియదు. Totally we are in dark. ఇప్పుడు రైతుల్లో నైతికస్థైర్యాన్ని నింపవలసిన అవసరం ఉంది. నేను చెబితే exaggeration అనుకుంటారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే 15 నెలల్లో 35 మరణాలు రిజిస్టర్ అయ్యాయి. ఇంకా కొన్ని మరణాలు రిజిస్టర్ కావడంలేదు. ఎందుకంటే రెవెన్యూ ఆఫీస్‌కి వచ్చి రిజిస్టర్ చేసుకునే పరిస్థితి లేకనో, లేదంటే మా మండలంలో మరణాలు ఎక్కువ లేవని చెప్పి ఘనకీర్తి పొందాలనే మండల రెవెన్యూ అధికారుల వల్లనో మరణాలు రిజిస్టర్ కావడంలేదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో దాదాపు 350 మండలాల్లో కరవు ఉంది. నా రిక్వెస్ట్ ఏమంటే immediateగా contingency plans conceive చేసి దానికి కావలసిన విత్తనాలు, నిధులు మంజూరు చేసే పరిస్థితి కల్పించుకోకుంటే మనం రైతాంగాన్ని చాలా ఇబ్బందులు పాలు చేసిన వాళ్లమవుతాము. మా (బార్డర్)తీరంలో పశువులను పశుగ్రాసం లేక బెంగుళూరు, కొచ్చిన్‌లకు తరలిస్తున్నారు. కొచ్చిన్‌లో cows are allowed to be slaughtered in Cochin, not in Andhra and Tamil Nadu. లారీలు దొంగతనంగా వెళ్లిపోతున్నాయి, పట్టుకున్నా కూడా తీరంలో ఎవరి దగ్గర కొన్నారంటే ఫలానా రైతు దగ్గర మేము కొన్నామంటున్నారు. ఆ రైతును విచారిస్తే పశుగ్రాసం కొనే శక్తి మాదగ్గర లేదు, అది కొంత వరకు మాకు సహాయం చేసింది, మేము కూడా దానికి సహాయం చేశాము, ఇంక చేసే శక్తి మాకు లేదు, ఏదో నాలుగు రూపాయలు వస్తాయని అమ్ముతున్నామన్నారు. అంటే రైతు తాను పెంచిన పశువును ఆఖరుకి slaughter house కి పంపుతున్నాడంటే ఎంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాడో అర్థమవుతుంది. నేను ఎందుకిదంతా చెబుతున్నానంటే, ప్రభుత్వం war footing లో relief measures, ప్రత్యామ్నాయం తీసుకోకపోతే, ఒకపూట కూడా తిండి దొరకని వ్యవసాయ కూలీలు ఉన్నారు, మాప్రాంతంలో భోజనం లేక బచ్చలాకు ఉడకపెట్టుకుని త్రాగిన సందర్భాలు ఉన్నాయి. Thanks to one rupee K.G Rice scheme. అది కూడా రాజకీయ యాజమాన్యం లోకి వెళ్లి కొందరికి వస్తున్నాయి, కొందరికి రావడం లేదు. గంజి కేంద్రాలు పెడతారు. ఇవన్నీ మీరు నమ్మలేని విషయాలు, కానీ వాస్తవాలు.

ఎవరో కొందరు ఎన్.జీ.వో.లు ప్రాణాలు పోతున్న సందర్భంలో గంజి కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఆ పరిస్థితి ఇప్పుడు మళ్లీ వస్తుందేమోనన్న భయంగా ఉంది. కనీసం పౌరసరఫరాల శాఖతో బియ్యం అయినా సరిగా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేస్తే, ప్రజలకు ఎంతో సహాయం చేసిన వారవుతారు. ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, మాచర్ల మొదలైన కొన్ని ప్రాంతాలు upland areas. ఇక్కడ ఉండే ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కూడా ఉంది. వారు పట్టణాలకు వచ్చేసి దొంగతనాలు చేస్తూ, దానిని violent గా మారుస్తున్నారు. ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయి.

మ.12.20

రాయలసీమలో మనిషి రాక్షసుడు కాకుండా చూడండి. అది ప్రభుత్వం చేతిలో ఉంది. ప్రభుత్వం ఈ విషయం గురించి ఫోకస్ చేయాలి. ప్రస్తుతం కర్నూలు, కడప, చిత్తూరు ప్రాంత ప్రజలు బెంగుళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు కార్మికులుగా వలస వెళ్లిపోతున్నారు. మగవాళ్లు అంతా కూలీలకు పోవడం వలన కొన్ని గ్రామాలలో మగవాళ్లు సంఖ్య తక్కువ అవుతున్నది. It is not exaggeration. It is a hard reality I am explaining to the august House. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం నుంచి కూడా వలస వెళుతున్నారు. ఆ ప్రాంతం ఎక్కువగా వెనుకబడిన ప్రజలు ఉన్న నియోజక వర్గం. ముఖ్యమంత్రి గారు కొన్ని కొన్ని సార్లు చాలా బ్యూటిఫుల్ స్టేట్ మెంట్ ఇస్తుంటారు. అనంతపురం జిల్లాకు వెళ్లి అనంతపురంను కరువు రహితంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనంతపురం జిల్లా వాళ్లంటే కరువు భయపడాలి. ఎవ్వరు భయపడాలి? ప్రజలు భయపడాలా? ఆయనేం భయపడరు, ప్రజలు భయపడుతున్నారు. కరువు భయపడాలనే విషయం నాకు అర్థం కాలేదు. కరువు అక్కడున్న ప్రజలందరిని చూసి భయపడుతున్నది.

(అంతరాయం)

డా. ఎం. గేయానంద్ ః వర్షం కరువును చూసి భయపడుతుంది.

SRI. C. RAMACHANDRAIAH: I don't curtail your liberty of interpreting yourself. మీరు మీ స్వేచ్ఛను అనుభవించండి. ఏ విధంగా interpret చేసుకుంటారో! అనంతపురం జిల్లాలో ప్రజలు కరువుతో వలస వెళ్లిపోతున్నారు. వాళ్లు భయపడుతున్నారు కాబట్టి, మనము భయపడుతున్నాము.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః 10 ఏళ్ల కాలంలో మీరు ఏమి చేశారు?

శ్రీ సి. రామచంద్రయ్య ః మేము ఇక్కడ కూర్చున్నాము, మీరు ఇక్కడ కూర్చుంటారా రండి? మేము ప్రజలకు తృప్తికరంగా పరిపాలన ఇవ్వలేదు, దానికి ఒప్పుకుంటున్నాము, అందువలన ఇక్కడ కూర్చున్నాము. మీకు త్వరగా ఇక్కడ కూర్చోవాలనుకుంటే రండి. ఎందుకు మీరు అడ్డం మాట్లాడుతారు? డిబేట్‌లో ఎప్పుడు అడ్డం మాట్లాడి అంశాన్ని ప్రక్కకు మళ్లిస్తారే తప్ప, అవి ఎంత వరకు ఉపయోగపడతాయి, వాటి గురించి ఏమన్నా సలహాలు తీసుకోవాలనే ఆలోచన ఉండదు. (Addressing the Hon'ble Chairman) Sir, do you think that such people are good

Parliamentarians? I don't think. నా దృష్టిలో వాళ్లు పార్లమెంటేరియన్స్ కాదు. ఇక్కడ డిబెట్ జరుగుతోంది, మేము ప్రభుత్వాన్ని ఏమీ తిట్టడం లేదు కదా! ముఖ్యమంత్రిగారిని తిట్టడం లేదు. ఎందుకు మీరు అంత తొందరగా రియాక్ట్ అవుతారు? మా బీదరికాన్ని మీరు పరిహసిస్తున్నారా? ఇది మంచిది కాదు. ఇటీవల కడపలో మూడు రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి. డిప్యూటీ ఛైర్మన్ గారికి కూడా ఆ విషయం తెలుసు. వాతావరణం అనుకూలంగా లేదు, ఈ విధంగానే మీరు ఎగతాళి చేస్తే తరువాత జరిగే పరిణామాలకు మీరే బాధ్యులవుతారు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా,.....

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, నన్ను మీరు చెప్పనివ్వండి. I don't yield. I don't want to yield.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా,.....

SRI C. RAMACHANDRAIAH: You can't allow him.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కరువునే తొలగించాలనే కృతనిశ్చయంతో ఆయన అడిగితే .............

SRI C. RAMACHANDRAIAH: Sir, there is a Minister to defend it.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : మేము కూడా ఈ సభలో సభ్యులమండీ, మాకు ఈ విషయం గురించి అడిగే అధికారం ఉంది. అధికారం లేదని వారు ఎలా చెబుతారు? I am a Member of the Legislative Council. That's all. సార్ వారు పెద్ద సీనియర్ కదా, ఈ విషయం ఎందుకు అర్థం కాలేదో అని మేము అడగడం జరిగింది. వ్యంగ్యంగా ఆయన మాట్లాడారు, మేము మాట్లాడలేదు. ఆయనకు అవన్నీ అర్థం కాక, ఎమ్.పి.గా మా దగ్గర కొద్ది కాలం పాటు ఉండి, వేరే పార్టీలోకి వెళ్లిపోయారు.

శ్రీ సి. రామచంద్రయ్య : మాకు ఏమి తెలియదు. మేము చదువుకోలేదు......మేము ప్రాంతాలలో తిరగడం లేదు.... ఇవన్నీ వద్దు కూర్చోవయ్యా........

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : తోటి శాసనమండలి సభ్యులను అగౌరవ పరిచే విధంగా వారు మాట్లాడుతున్నారు.

SRI C. RAMACHANDRAIAH: What is the statement that has hurt you?

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఆ విషయాలు ఎందుకు?

శ్రీ సి. రామచంద్రయ్య : ఏమిటి సార్ ఇది?

MR.CHAIRMAN: Please continue.

SRI C.RAMACHANDRAIAH: I don't want to continue. Let him continue. Is it the way you are running the House? How is he being allowed? Are the Ministers defunct?

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : (సభ్యులు శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ గారిని ఉద్దేశించి) ఎల్‌ఒపిగారు మాట్లాడేటప్పుడు మీరు మధ్యలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు. ఆ తర్వాత మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : ఇప్పుడు మంత్రులు చేతకాని వాళ్లా? ఏదైనా సమస్య వస్తే మంత్రులు జవాబు చెబుతారు.

MR.CHAIRMAN: Please go on the subject.

శ్రీ సి. రామచంద్రయ్య : మీ పార్టీ ఆఫీసులలో ఏమైనా చేసుకోండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: Please take your seat….subject గురించి చర్చించండి. రాజేంద్ర ప్రసాద్ గారూ, మీ సీటులో కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య: నాయకులు అంటే ఏ విషయమైనా చెబుతారు, వింటారు కానీ ఇదేమిటి?

(అంతరాయం)

MR.CHAIRMAN: I am not giving mike to anybody. Please take your seats.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. ఎల్‌ఒపి గారు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో ఎందుకు మాట్లాడుతున్నారు.

MR.CHAIRMAN: I am not giving to mike to any body. Subject గురించి మాట్లాడుతున్నప్పుడు ఎందుకు అంత గొడవ. సబ్జెక్ట్ గురించి మాట్లాడుతున్నప్పుడు వినడానికి కొంత ఓర్పు ఉండాలి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : మీరు వ్యంగంగా మాట్లాడిన తర్వాత........

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సభ ఇదే విధంగా కొనసాగితే ఎవరి discussions జరగవు.

SRI C.RAMACHANDRIAH: I don’t need such a comment and I don’t need to talk in such atmosphere. I am abstaining.

మిస్టర్ ఛైర్మన్: రామచంద్రయ్య గారు మీరు కొంచెం శాంతంగా ఉండాలి.

శ్రీ సి. రామచంద్రయ్య: శాంతం ఏమిటి సార్? ఈ విధంగా వారు మాట్లాడుతుంటే ఎలా శాంతంగా ఉండమంటారు? ఈ విధంగా మాట్లాడే వ్యక్తి మంచి పార్లమెంటేరియన్ కానేకాదు.

మిస్టర్ ఛైర్మన్: ఆయన ఇలా చేసారు, మనము ఇలా చేశాము ఇవన్నీ ఇప్పుడు ఎందుకు?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ఈ విధంగా మాట్లాడటం ఏమి బాగలేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : రాజేంద్రప్రసాద్ బాబు గారు, మీరు కూర్చోండి. ప్రతి దాని గురించి మీరు ఇలా చేస్తే సభ జరగడం కష్టం.

శ్రీ సి. రామచంద్రయ్య: మేము కరువు ప్రాంతం నుంచి వచ్చి ఎనిమిదవ తరగతిలో alphabets నేర్చుకున్నాము. మీరు మాకు ఏమిటి చెప్పేది? ఇలాంటి విషయాలు చాలా చూశాము. ఈ విధంగా సమస్యలను సృష్టించి సభను డిస్టర్బ్ చేసేవాళ్లు they are not good Parliamentarians I am telling.

(అంతరాయం)

ఈ విధంగా చేస్తే వాళ్లను హౌస్‌కి అలౌ చేయనివ్వము.

మిస్టర్ ఛైర్మన్ : మీరు అలౌ చేయనీయరు, వాళ్లు అలౌ చేయనీయరు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : హౌస్ నుంచి తీసివేస్తారా?

మిస్టర్ ఛైర్మన్ : వాళ్లు ఎవరు తీసివేయడానికి?

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు కొంత అనుభవం తెచ్చుకున్నాక నా గురించి మాట్లాడండి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : మాకూ అనుభవం ఉంది.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఇదే attitude continue అయితే ..........

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ సి. రామచంద్రయ్య గారు, స్టేట్‌మెంట్ మీద మాట్లాడండి ఇవన్నీ ఎందుకు? మీరు సీనియర్ సభ్యులు you have to guide the House.

SRI C. RAMACHANDRAIAH: Did I say even one word which is objectionable? నేను ఏమన్నా పొరపాటు మాట్లాడానా?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ :ముఖ్యమంత్రి గారి గురించి వ్యంగ్యంగా మాట్లాడారు కదా?

శ్రీ సి. రామచంద్రయ్య : అది అనుకోకుండా డెలిబరేషన్‌లో ఆ విధంగా వచ్చింది. Sir, I am very serious. When I am on my legs, I don't allow anybody to interrupt – whatever it is. I request you to kindly ensure that. ఇప్పుడు మొదలుపెడతాను చూడండి. ముఖ్యమంత్రి

చంద్రబాబునాయుడు గారు level playing field అంటారు. వేరే రాష్ట్రాలతో సమానంగా రావాలనీ. It is welcoming feature. I welcomed that statement. But, why can't he apply the same analogy to the districts, to the regions. ఇప్పుడు జరిగేటటువంటి డెవలప్‌మెంట్ యాక్టివిటీ ఎక్కడ జరుగుతోంది?

మ. 12.30

కడప, కర్నూలు, అనంతపురం ప్రాంతాలలో ఏం అభివృద్ధి జరిగింది? మొత్తం ఇన్‌స్టిట్యూషన్లు కోస్తా జిల్లాలకు వెళ్ళిపోతున్నాయి. దానికి నేను అడ్డుపడను. అన్నీ అభివృద్ధి చెందాలి. Same 'level playing field' concept should be implemented in Rayalaseema also. వీటిని మేము అడగడంలో తప్పేమి ఉంది సార్? మేము టాక్సులు కట్టడం లేదా? ఓట్లు వేయడం లేదా? మీకు వేయకుండా ఉండవచ్చు. అంతమాత్రాన పనిష్ చేస్తారా?

SRI D. JAGADEESWARA RAO (Local Authorities, Vijayanagaram): Instead of discussing the subject, he is attacking the Chief Minister. How can we keep quiet Sir?

SRI C. RAMACHANDRAIAH: When your CM is going in erroneous way, I have got right to point out.

SRI D. JAGADEESWARA RAO: Subject is on draught. Let us confine to that.

శ్రీ నిమ్మకాయల చినరాజప్పః ముఖ్యమంత్రిగారు రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని జిల్లాలను యూనిట్లుగా తీసుకుని పనిచేస్తున్నారు. ఇప్పుడు రామచంద్రయ్యగారు చెప్పిన మాటలు తీసుకుంటే ప్రాంతాల విషయమై ఇంకా సమస్య ఎక్కువ అవుతుంది. ఇప్పటికే ప్రాంతాల మధ్య సమస్యలు వచ్చి రాష్ట్రం విడిపోయింది. మేము ఖచ్చితంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. మీరు చూడండి, ఓపిక పట్టండి. అన్ని జిల్లాలకు కూడా మేము న్యాయం చేస్తాం, ఓపిక పట్టండి.

శ్రీ మేకా శేషుబాబుః (మైకు లేదు) మా కర్నూలులో సుమారు 22 హామీలు ఇచ్చారు, ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్యః సార్, ఇప్పుడు ప్రాంతాలన్నీ సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఆ కాన్సెప్ట్‌లోనే ఆయన లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ గురించి చెప్పారని నేను అర్థం చేసుకుంటున్నాను. కానీ, వాటిని జిల్లాలకు కూడా అమలు చేయాలి కదా! మా ప్రాంతాలకి ప్రకటించిన ఉర్దూ విశ్వవిద్యాలయం రాలేదు. అలాగే, కర్నూలుకు కూడా ఏమీ చేయలేదు. కడప జిల్లాలో స్టీలు ప్లాంటు ఏర్పాటుకు సంబంధించిన ఫైలే మూవ్ అవలేదు. నేను చెప్పేదానిలో తప్పేమైనా ఉందేమో చెప్పండి. రాయలసీమ అంటే ఎందుకు అంత నిర్లక్ష్యం సార్? మా ప్రాంతాల గురించి మాట్లాడే హక్కు కూడా సభలో మాకు లేదా? దానిని కూడా ఎగతాళిగా అనుకుంటే ఎలా?

శ్రీ ఎం. సుధాకర బాబుః (మైకు లేదు) వారికి కడుపు నిండింది కాబట్టి, వారు వ్యంగ్యంగా మాట్లాడతారు.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం)ః (మైకు లేదు) మీరు నింపుకుని పోయినారు, మేము....

శ్రీ సి. రామచంద్రయ్యః ఏమిటమ్మా....

శ్రీమతి పమిడి శమంతకమణిః సుధాకర్ మాట్లాడితే, నేను సమాధానం చెప్పాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః సార్, కడప జిల్లా గురించి నేను కూడా రెండు మాటలు మాట్లాడతాను. I will tell what has happened. I wanted to tell you the actual facts. Neither I will support you, nor I will tell anything wrong. సార్, దురదృష్టవశాత్తూ కొన్ని సంవత్సరముల నుంచి కూడా రాయలసీమకు చెందినటువంటి వారే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ కూడా ఈ కరవు మీద పెద్దగా దృష్టి పెట్టలేదు. అప్పట్లో 2005-06లో ప్రాజెక్టులను మొదలు పెట్టి, రెండు, మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తామని చెప్పారు. 2015వ సంవత్సరం ఈరోజు వరకూ ప్రాజెక్టులు పూర్తికానటువంటి పరిస్థితి ఉందంటే, దీనికి ఎవరు బాధ్యులు? 2004-2014 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 2006లో ప్రాజెక్టులను మొదలు పెట్టారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, జలయజ్ఞం అన్నారు, రెండు సంవత్సరాలలో ప్రాజెక్టుల ద్వారా నీరు అందిస్తామని చెప్పారు. కానీ, ఈ రోజున ఈ ముఖ్యమంత్రిగారు కాలువల మీద నిలబడి, కాలువ గట్ల మీద రెవ్యూలు చేసి, కరవును చూసి మనం భయపడడం కాదు, మనల్ని చూసి కరవు భయపడేటట్లు చేస్తామని చెప్పారు. No Chief Minister in this State or in this country has done like this Sir.

( ట్రెజరీ బెంచెస్ వైపు నుండి హర్షధ్వానాలు)

ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెపుతారు. కానీ, నాకు తెలిసింది నేను చెపుతున్నాను. ఈరోజు కాల్వ గట్ల మీద నిలబడి, అక్కడే నిద్రచేసి, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను కూడా అక్కడే కూర్చోపెట్టుకుని, సత్వరం ఆ ప్రాజెక్టులన్నీ పూర్తికావాలంటే, ఏమేమి చర్యలు తీసుకోవాలో, అందుకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్న ఘనచరిత్ర శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారికే తప్ప ఎవరికీ లేదు. ఈరోజు మేము కూడా ఛాలెంజ్ చేసి, కడప జిల్లాను, రాయలసీమను అంతా సస్యశ్యామలంగా చేసేంతవరకూ మా ఇంటికి వెళ్ళకుండా తిండి తినలేదు అంటే, that is the confidence we have in our Chief Minister. మీరు ఇన్ని సంవత్సరముల నుంచి చేయలేనిది మేము ఒకటి, రెండు సంవత్సరాలలో చేసి చూపిస్తామని చెప్పి, ఒక ఛాలెంజ్‌గా మేము దీనిని తీసుకున్నాం. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదు అనంటున్నారు. వారికి లేకపోతే, ఎవరికుంది? కాంగ్రెస్ వారికుందా? ఉంటే, చెప్పమనండి సార్. గత 10 సంవత్సరములలో కాంగ్రెస్ వారు చేసింది ఏమిటి? అప్పుడు ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఉన్నారా? ఎవరున్నారు చెప్పండి. 2006వ సంవత్సరంలో మొదలు పెట్టిన

ప్రాజెక్టులను ఈ రోజు వరకూ పూర్తి చేయలేదంటే దానికి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారా కారణం? ఒక సంవత్సరం లోపల వాటిని పూర్తి చేస్తామని చెప్పి, కాలవ గట్ల మీద ఉండి, అక్కడికక్కడే నిర్ణయాలు ఇస్తూ ఉంటే, దానిని కూడా మీరు తప్పు పట్టే రకంగా చేస్తే ఎలా? ఎవరైనా మాట్లాడేటప్పుడు చిత్తశుద్ధి ఉండాలి.

శ్రీ సి. రామచంద్రయ్య: నేను క్లారిఫై చేస్తాను. You allow me to clarify...

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి: ఎల్.ఓ.పి. గారికి ఒక చిన్న సూచన సార్. ఎవరైనా చిత్తశుద్ధిగా పనిచేస్తుంటే, వారిని మనం బలోపేతం చేసి, అప్రీషియేట్ చేయాలి. ఎవరైనా కళాకారులు కానీ, రాజకీయ నాయకులు కానీ, a small of praise will make him work more. ఇంకా, ఇంకా కష్టపడి చేయాలనే ఆలోచన తప్పితే, పనిచేసేవారిని కూడా ఇంకా demoralise చేసే విధంగా మాట్లాడడం కరక్టు కాదని నా ఉద్దేశ్యం అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఎవరికి వారు ముక్కుసూటిగా మాట్లాడుతున్నారు. ప్రజల గురించి మాట్లాడడానికి ఎవరూ లేరు.

శ్రీ సి. రామచంద్రయ్య: ప్రజల గురించి మాట్లాడితేనే ఇప్పుడు ఇంత గొడవ జరిగింది. సార్. మహానుభావుడు చనిపోయి ఎక్కడ ఉన్నాడో గానీ, శివరామకృష్ణయ్య గారు తెలుగుగంగ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు.

శ్రీమతి పమిడి శమంతకమణి: అది ఎన్.టి. రామారావుగారి హయాంలోనే జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య: నేను అక్కడే ఉన్నానమ్మా. అందులో నా పాత్ర చాలా ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి: ఆ మాట ముందే చెపితే బాపుండేది.

శ్రీ సి. రామచంద్రయ్య: నేను ముందు నుంచే చెబుతున్నాను. అప్పుడే డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని నేను బ్రహ్మాండంగా క్రిటిసైజ్ చేశాను. ఇరిగేషన్‌కు సంబంధించి నేను అప్రీషియేట్ చేయకుండా ఉండలేను. సుమారు తొమ్మిదిన్నర సంవత్సరాలలో హంద్రీనీవా, గాలేరు-నగరికి సుమారు రూ.13కోట్లు ఖర్చు పెట్టారు. కావాలంటే, ప్రభుత్వ రికార్డులను పరిశీలించండి. మీరు పెట్టిన బడ్జెట్ అంకెలు చూడండి. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రూ.8,000 కోట్లు ఖర్చుపెట్టారు. ఆయనని అప్రీషియేట్ చేయకుండా ఉండాలా? దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే, రాయలసీమకు మీరు చూపించిన అభిమానం ఎక్కడిది? అంత పెద్ద ప్రాజెక్టుకి రూ.13కోట్లా ఇచ్చేది? శ్రీమతి శమంతకమణి గారు ఆరోజు కెనాల్స్, ప్రాజెక్ట్ అంతా తిరిగారు. ఆవిడని చెప్పమనండి. వాస్తవం తెలుసుకుందామని నేను చెబుతున్నాను. ఏదైనా లోపాలు ఉంటే, వాటిని సరిదిద్దుకుందాము. ప్రభుత్వానికి కూడా constrains ఉన్నాయి. President of India has got constrains. Absoluteగా ఎవరు లేరు ఇక్కడ. ఒకవేళ absoluteగా పోతే, దాని consequences వేరేగా ఉంటాయి. కెనాల్‌పై ఇంజనీర్లు పని చేస్తారు.

ముఖ్యమంత్రి గారు చేయాలా? శ్రీ వెంగళ్ రావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రహ్మాండంగా పని చేశారు. ఒక గంటలో చేసే పనిని ఈరోజుల్లో ఐదు రోజులు చేస్తున్నారు.

(ఈ సందర్భంలో గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

సార్, ఇక్కడ కాంగ్రెస్, తెలుగుదేశం అని కాదు. రేపు మీరు అక్కడ ఉంటే, మేము ఇక్కడుంటాము, తెలుసా. అట్లా ఉంది పరిస్థితి.

(అంతరాయం)

నీవు ఇక్కడుంటావు, నేను అక్కడుంటావు తెలుసునా అట్లా ఉంది పరిస్థితి. ఉండండయ్యా, కూర్చోండయ్యా.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు, తూర్పుగోదావరి)ః (మైకు లేదు) ముందు మీరు అక్కడైనా ఉండేలా చూసుకోండి...

శ్రీ సి. రామచంద్రయ్య ః నువ్వు ఉన్నటువంటి స్థానంలో నాలుగు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు నేను ఉన్నాను. మీరు ఇప్పుడున్నారు. అవన్నీ ఎందుకు. అవన్నీ వదిలేయండి.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః (మైకు లేదు) సార్, కొత్తగా వచ్చినటువంటి వారికి ఏమీ తెలియదనే హేళనతో మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదు.

శ్రీ సి. రామచంద్రయ్యః నేను మాట్లాడలేదు. You cull out. ఒకసారి రికార్డ్స్‌లోకి వెళ్లి చూడండి. No, no ఎగతాళి చేయద్దండి. ప్లీజ్

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః మీరు ప్రతి దానికి ఎగతాళిగా మాట్లాడుతున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్యః నేను చెప్పేది అర్థం చేసుకోరేమి. ఎగతాళిగా మాట్లాడినంత మాత్రాన he is not a good parliamentarian.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః మీరొక్కరే మంచి పార్లమెంటేరియన్ అనుకుంటున్నారు. ఎవ్వరికీ తెలియనట్టు.

శ్రీ సి.రామచంద్రయ్యః నేను కాదయ్యా.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః అక్కడైనా ఉండేటట్లు చూసుకోండి. ప్రజలు అక్కడికి పంపించారు. కనీసం హౌజ్‌లోకి కూడా రానివ్వరు, అది చూసుకోండి.

శ్రీ సి.రామచంద్రయ్యః అయ్యా, ఎందుకలా తిట్టిస్తావు? ఏమిటి అక్కడ నువ్వు కూర్చునేది. పవన్ కళ్యాణ్ **********, కాపుల **********, ఆ మోడీ **********. ఏందయ్యా మీరు మాట్లాడేది. మీరు ఆ విధంగా మాట్లాడితే ఎలా? నిన్న పవన్ కళ్యాణ్ ఒక స్టేట్‌మెంట్ ఇస్తే దానిని విత్‌డ్రా చేసుకున్నారు...

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః సార్, ఇది పార్లమెంటేరియన్ మాట్లాడే పద్ధతా?....

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: LOP Garu, you cannot talk like that. You have to withdraw your words. Don't talk like that. రామచంద్రయ్యగారు, ఒక్క నిమిషం కూర్చోండి, సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ మాట్లాడుతున్నారు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః ఈ రాక్షసుల పరిపాలన చూడలేక, పవన్ కళ్యాణ్ గారు వచ్చి, మా ప్రక్కన నిలిచారు. ఈ రాక్షసుల్ని రాష్ట్రం నుంచి పారద్రోలాలని చెప్పి స్టేట్‌మెంట్ ............

( అంతరాయం )

శ్రీ పయ్యావుల కేశవ్ (స్థానిక సంస్థలు, అనంతపురం)ః సార్, సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంగారు ఒక విలువైన పాయింట్ అడిగారు. మీరు సీనియర్ మెంబర్, మీరు మాట్లాడేటప్పుడు it must be an exemplary thing కొత్తగా వచ్చిన సభ్యుల గురించి పదే, పదే మీరు వ్యంగ్యంగా మాట్లాడడం కరక్ట్ కాదు. దానిని తప్పనిసరిగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ సి. రామచంద్రయ్య గారు పాజిటివ్‌గా తీసుకోవాలి. వారు దానికి irritate అయిపోయి, వారు చేసినటువంటి remarks సరైంది కాదు. Because, the House is above politics అని అనుకుంటున్నాము. ఈరోజు ఆ సభ అయినా, ఈ సభ అయినా రాజకీయాలకు againstగా మనం ప్రజల కోసం మాట్లాడాల్సింది. ప్రత్యేకంగా, పెద్దల సభ మీద చాలా అంచనాలతో చాలామంది సభ్యులు ఇక్కడికి వచ్చారు. ఇక్కడికి వచ్చి సంబంధం లేనటువంటి రాజకీయాలను తీసుకువచ్చి ఎవరో ఒక వ్యక్తులకి, శక్తులకి లేనటువంటి గొప్పతనాన్ని వారు ఆపాదించుకుంటే మాకు అనుమానం ఏమీ లేదు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ఆర్నెల్ల ముందు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలా పెద్ద ఎత్తున సీట్లు గెలుచుకున్నాము. మాకు వచ్చినటువంటి సీట్ల సంఖ్యను చూసి కూడా, ఆ తరువాత కొన్ని శక్తులు గానీ, వ్యక్తులు గానీ చేరినా కూడా మాకు ఓట్లు తక్కువ వచ్చాయి. కొన్ని వాస్తవాలు గుర్తించాలి. నేను ఎవర్నీ కూడా ఇక్కడ కించపరచడానికి ప్రయత్నించడం లేదు. అలాగే ఎవర్నీ పెంచే ప్రయత్నం చేయలేదు. తెలుగుదేశం పార్టీ సామర్థ్యాన్ని మాత్రం ఖచ్చితంగా తక్కువ అంచనా వేసే ప్రయత్నం చేయద్దనేటువంటిది ఎల్‌ఓపి గారికి నేను చెబుతున్నాను. ఈరోజు సభలో చర్చ కరవు మీద జరుగుతూ ఉంటే, ఏ రాష్ట్రాలూ, ఏ ప్రాంతాలకైనా, స్పెషల్ స్టేటస్‌కు సంబంధించి చర్చ వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. ఆరోజు మేము చెబుతాం. వీరప్ప మొయిలీ ప్రక్కనున్నటువంటి రాష్ట్రంలోకి మీరు వెళ్ళి ఆంధ్రప్రదేశ్‌కి ఏ రకంగా స్పెషల్ స్టేటస్ ఇచ్చారని అడిగితే, దానికి మేము సమాధానం చెపుతాము. ఇవన్నీ చాలా డీటైల్డ్‌గా ఉన్నాయి. Please confine to the subject. ఏ ఒక్క వ్యక్తి వల్ల తెలుగుదేశం పార్టీ లేదనేది తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య: సార్, నేను మాట్లాడేటప్పుడు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారు disturb చేస్తుంటే, మీరు పదే, పదే disturb చేయడం మంచి parliamentarian లక్షణం కాదని చెప్పాను. దానికి అంత రియాక్ట్ అవడం ఏమిటి? ఏమిటి అంత reaction. మీరు ఏం మాట్లాడినా మేము పడాలా? Ultimate గా మీరు దీనిని ఎక్కడికి తీసుకుపోతారు. మీరు మమ్మల్ని irritate చేయడం. మేము ఒకటి అనడం, మీరొకటి అనడం.

( అంతరాయం )

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, సభ్యులు సి. రామచంద్రయ్య గారు ప్రధాన ప్రతిపక్ష నాయకులు. ఆయన చాలా పార్టీల్లో చాలా సార్లు పదవులు అనుభవించినారు. ఈ రోజు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. We do agree. ఇందులో రెండు విషయాలు ఉన్నాయి.

శ్రీ సి. రామచంద్రయ్య: అవునయ్యా, మీలాగా బానిసత్వంగా బ్రతకలేక వచ్చాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, ఆయన ఒక మాటన్నారు. మేమైతే ఈ రాష్ట్రాన్ని కాపాడగలం. పది సంవత్సరాలు నాశనం చేసి లైట్లు ఆర్పేసి విభజించిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారైతే కాపాడగలరని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సపోర్టు చేశారు. అదేమాట నిన్నా, మొన్నా కూడా ఆయన రిపీట్ చేశాడు. కానీ, దాదాపు 68 సంవత్సరముల తరువాత, ఈ దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పరిపాలించిన కాంగ్రెస్ పార్టీకి Zero result, డిపాజిట్లు రాకుండా, తరిమి తరిమి కొట్టిన తరువాత, మేము ఇంకొకరి ****** మాట్లాడడం అవివేకం. ఒక్క బొత్సాగారు మిగిలారు. ఆయన కూడా...

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చేసిన విష ప్రచారానికి ప్రజలు మోసపోయారు. విష ప్రచారం చేశారు మీరు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : ఇంకా చాలా అంశాలున్నాయి. మీ పార్టీ బ్రతకదు. ప్రజలు బ్రతకనివ్వరు. అటువంటి మీరు మమ్మల్ని గురించి హేళనగా మాట్లాడడంలో అర్థం లేదు. కాంగ్రెస్ పార్టీ వారికి ఏ మాత్రం ******. కాంగ్రెస్ పార్టీ గుణపాఠం నేర్చుకోవాలి. అక్కడికి వారు తప్పులు కాచుకోండి.

(అంతరాయం)

మ.12.40

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, వారన్న మాటల్ని రికార్డుల నుండి తొలగించండి. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: We will examine the records and remove the words which are un-parliamentary.

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, దయచేసి కులాల ప్రస్తావన లేకుండా చూడండి. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: Anything found unparliamentary will be removed from the records.

(అంతరాయం)

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సబ్జెక్టే డీవియేట్ అయిపోతోంది.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇదే రామచంద్రయ్య గారు, పీఆర్పీలో పవన్ కళ్యాణ్ గారు, వాళ్ల అన్న ****** మాట కూడా వారు చెప్పాలి. (మైకు లేదు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి అవన్నీ మాట్లాడకండీ. ప్లీజ్..

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, ఆయన అంత తేలిగ్గా మాట్లాడటం కరెక్టు కాదు. ప్రజాస్వామ్యబద్ధంగా 5 కోట్ల మంది ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే, మమ్మల్ని పవన్ కళ్యాణ్ గారి ****** మాట్లాడటానికి మీకెవరిచ్చారు హక్కు? పద్దతిగా మాట్లాడటం నేర్చుకోండి. మీరు సభా సాంప్రదాయాలను కాపాడండి. మీరు సీనియర్లైతే రుజువు చేసుకోండి. అంతేగానీ, ప్లాట్‌ఫామ్ మీద మాట్లాడినట్లు మాట్లాడకండీ. ఇది మంచి పద్ధతి కాదు. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: I am not allowing anybody. Please resume your seats.

శ్రీ సి.రామ చంద్రయ్య: పద్ధతుల గురించి నేను మీ దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదు. చట్ట సభల్లో మాట్లాడే పద్ధతిని మీ దగ్గర నేను నేర్చుకోవాలా? నేను వ్యక్తిగతంగా మాట్లాడలేదు. (మైకు లేదు)

(అంతరాయం)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: మీరు వ్యక్తిగతంగానే మాట్లాడారు. మేము పవన్ కళ్యాణ్‌గారి ****** మాట్లాడారు. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: Please resume your seats.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: మీరు ఎంత మంది ******? ఎన్ని పార్టీలు ఉన్నాయో అన్ని పార్టీల ****** మీరు. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: Nothing will go on record. Please resume your seats.

శ్రీ సి.రామ చంద్రయ్య: మీ చంద్రబాబు నాయుడి గారి పాలసీలు నచ్చక, రెండు సంవత్సరాల రాజ్యసభ సీటుని ఎడం చేత్తో పారేసి వచ్చిన వాణ్ణి నేను. (మైకు లేదు)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: మీరు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కావొచ్చు. కానీ, మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడే హక్కు మీకు లేదు. వంద పార్టీలు మార్చే వాళ్లు మీరు. అలాంటి మీరా మమ్మల్ని మాట్లాడేది. (మైకు లేదు)

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

MR.DEPUTY CHAIRMAN: No… No… Please resume your seats.

శ్రీ సి.రామ చంద్రయ్యః రాజకీయాల్లో పాలసీలు నచ్చనప్పుడు ఎవరైనా బయటకు వెళతారు. (మైకు లేదు)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిః ఇక్కడ పాలసీలు నచ్చడానికి, పవన్ కళ్యాణ్‌గారి ****** ఏం సంబంధముండీ? (మైకు లేదు)

శ్రీ సి.రామ చంద్రయ్యః మీ వాళ్లు చెబితేనే నేను ఆ మాట చెప్పాను. (మైకు లేదు)

(అంతరాయం)

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః చిరంజీవిగారి ****** మీరు మర్చిపోయారు. సోనియా గాంధీ గారి ****** విషయం మర్చిపోయిన వాళ్లు మీరు. అలాంటి మీరు మాకేం చెబుతారు? (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: Reddy Subrahmanyam garu.. Please resume your seat. No… No… Hon'ble Minister for Home is on his legs.

శ్రీ సి.రామ చంద్రయ్యః అయితే, మీలాంటి వాళ్లతో చేతులు కలపమంటారా? (మైకు లేదు)

శ్రీ ఎన్. చిన రాజప్పః అధ్యక్షా, కరువు మీద ఇప్పుడు చర్చ జరుగుతోంది. మంచి సబ్జెక్టు. ఆ సబ్జెక్టు మీద అనుభవమున్న పెద్దలందరూ కూడా చర్చించండి. దయచేసి కామెంట్లు చేయవద్దు. ఈ సబ్జెక్టు మీద చర్చించి కరువు సమస్యను తీర్చుకోవడానికి మనమంతా కృషి చేద్దాము. అందువల్ల, సబ్జెక్టు మీదే మాట్లాడదాము.

శ్రీ ఎం. సుధాకర బాబుః అధ్యక్షా, వాళ్లు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడారు కాబట్టి, మేము కూడా మాట్లాడాలి. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: Sudhakar Babu garu…Please resume your seat. I am not allowing anybody. Please resume your seat. LOP garu.. Please speak.

శ్రీ ఎం.సుధాకర్ బాబుః ఇక్కడుండేది ఎవరు సార్? ఎన్టీ రామారావు గారిని చంపి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారి పార్టీ. పార్టీలు మారేది మీరు. (మైకు లేదు)

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగడంతో సభకు అంతరాయం)

శ్రీ ఎం.సుధాకర్ బాబుః ఎన్టీ రామారావు గారిని చంపిన వాళ్లు మీరు. పార్టీలు మార్చింది మీరు. (మైకు లేదు)

శ్రీ సి.రామ చంద్రయ్యః రాత్రికి రాత్రే ప్యాకేజీలు తీసుకుని, టిక్కెట్లిచ్చి, మంత్రి పదవులు ఇచ్చారే. మరి ఆయన్ని ఏమంటావు? రాత్రికి రాత్రే ఈ పార్టీలో ఉండి, ఆ పార్టీలో నుంచి ప్యాకేజీలు తీసుకుని, టిక్కెట్లిచ్చి వాళ్లని క్యాబినెట్లోకి తీసుకున్నారే. మరి దానికి మీరు ఏం కామెంట్ చేస్తారు? ఏంటి సార్? (మైకు లేదు)

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

MR.DEPUTY CHAIRMAN: LOP garu.. You are not supposed to talk like that. I never expected such type of comments from you.

శ్రీ సి.రామ చంద్రయ్య: ఇక్కడున్నప్పుడు (విపక్షంలో) కుళ్లిపోయినట్టు, మీ దగ్గరకు వస్తూనే చాల పవిత్రులైనట్టు మాట్లాడుతున్నారు. (మైకు లేదు)

MR.DEPUTY CHAIRMAN: I am giving mike to Veerraju garu… మీరందరూ దయచేసి కూర్చోండి.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: మీరు ఎంతిచ్చి ఎల్ఓపీ అయ్యారిక్కడ? (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్య: నువ్వు అన్ని ప్రయత్నాలూ చేసి, ఎక్కడా అవకాశం దొరక్క అక్కడ కూర్చున్నావు. (మైకు లేదు)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: నువ్వా.. నువ్వా అని మర్యాదలేకుండా మాట్లాడకండీ. అది మంచిది కాదు. (మైకు లేదు)

శ్రీ సి. రామచంద్రయ్య: మీరే.. మీరే.. మీరే ప్రభూ.. ఒక్కొక్కరి చిట్టా విప్పుతా. (మైకు లేదు)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: ఆల్‌రెడీ మీ చిట్టా ప్రజలు విప్పారు. మా చిట్టా ఇది. (మైకు లేదు)

శ్రీ సి. రామచంద్రయ్య: నా చిట్టా మీ నాయకుడే విప్పలేకపోయాడు. నువ్వేం విప్పుతావయ్యా? కూర్చోవయ్యా. (మైకు లేదు)

(అంతరాయం కొనసాగింది)

శ్రీ సోము వీర్రాజు: దయచేసి నాకు చైర్మన్ గారు అవకాశం ఇచ్చారు. ఒక్క నిమిషం నన్ను మాట్లాడనివ్వండి. కొత్తగా హౌస్‌లోకి వచ్చాము. ఇవాళ కరువు మీద చర్చ జరుగుతోంది. కేంద్రం వందల కోట్ల నిధులు ఇచ్చింది. గవర్నమెంట్ ఇచ్చిన నివేదిక చూస్తే, ఇప్పటి వరకు కరువు మీద ఏం జరిగింది, ఏ విధంగా నీటిని సప్లై చేశారు అనేటటువంటి విషయాలపై ప్రభుత్వం నివేదిక ఇవ్వడం జరిగింది. ఇవాళ రాయలసీమలో కరువు విషయాన్ని గమనించినట్లయితే అక్కడ తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయి. ఇందులో రాజకీయ ప్రస్తావనలు అనవసరం.

MR.DEPUTY CHAIRMAN: What is your point of order?

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, ఇవాళ రాజకీయాలు లేకుండా, రాజకీయ పరమైన అంశాలను ప్రస్తావించకుండా కరువు మీద ఇంకా ఏ అంశాలు కావాలి అన్నది చూడాలి. దీంట్లో వ్యక్తుల పేర్లు అక్కర్లేదు, పార్టీల పేర్లు అక్కర్లేదు. ఇక్కడ కూర్చున్న పెద్దలు ఆ పార్టీల్లో ఉన్నారు, ఈ పార్టీల్లో ఉన్నారంతే. కానీ, ఇవాళ అనవసరమైన విషయాల్లోకి, వాదనల్లోకి చర్చకు వెళ్లకుండా ఒక కన్‌స్ట్రక్టివ్ నేచర్‌తో స్పష్టంగా నీటికి ఏం కావాలి, వ్యవసాయానికి ఏం కావాలి, కేంద్రం ఏమిచ్చింది, రాష్ట్రం ఏమిచ్చిందనే కన్‌స్ట్రక్టివ్ థింకింగ్ చేయండి. అనవసరమైనటువంటి రాజకీయాల యొక్క అవాస్తవమైన అంశాలను ఇవాళ హౌస్‌లో ప్రస్తావించవద్దని నేను కోరుకుంటున్నాను. థాంక్యూ సార్.

MR.DEPUTY CHAIRMAN: LOP garu… I am requesting all the Members that this House has very good tradition. Let us maintain that. ఎవరైనా సభ్యులు మాట్లాడేటప్పుడు మీరు కూడా దయచేసి కామెంట్స్ చేయకండి. I am advising you all. కరెక్టు స్పిరిట్‌లో, you please speak on the Subject and don't deviate from the main Subject. If a new Member doesn't know how to speak, ఆయన ఏదన్నా మాట్లాడితే మీరు రియాక్ట్ కావడం కూడా కరెక్టు కాదు. ఎవరన్నా కామెంట్స్ చేస్తే, we will control them. Please continue…

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, మనుషుల్ని ప్రొవొకేట్ చేస్తే ఇవన్నీ వస్తాయి. I am also a human being. (Without mike)

MR.DEPUTY CHAIMAN: No… No…. Please continue…. No Provocation…

SRI.C.RAMA CHANDRAIAH: No Sir… the way I have been put to disrespect, I am abstaining myself from this. I am very rigid. You can call me in some other way. When the Chairman is unable to control the House, we have been put to lot of humiliation. What is this? (Without mike)

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ సైడ్ గానీ, ఆ సైడ్ గానీ ప్రొవొకేటివ్‌గా ఇంటరప్షన్స్ లేకుండా పార్లమెంటరీ పద్ధతిలో సభ నడవాలి.

MR.DEPUTY CHAIRMAN: Everybody has to cooperate with the Chair. ఒక చేతితో కొడితే శబ్దం రాదండీ, రెండు చేతులతో కొడితేనే శబ్దం వస్తాయి.

SRI UMMAREDDY VENKATESWARLU: I am not supporting one side.

MR.DEPUTY CHAIRMAN: I am appealing to all the Members. Please keep restraint. Please don't interrupt. Please speak on the Subject.

SRI UMMAREDDY VENKATESWARLU: I am appealing to the entire House. ఇంటరప్షన్స్ లేకుండా దయచేసి చెప్పదల్చుకున్నది సభ్యులను చెప్పనిస్తే, మిగతా వాళ్లు కూడా మాట్లాడతారు.

SRI C. RAMACHANDRAIAH: Sir, this is not the way to run the House.

MR.DEPUTY CHAIRMAN: Let's go into the Subject.

శ్రీ సి.రామ చంద్రయ్యః ఈ విధంగా చేస్తే మెంబర్స్ మౌనంగా ఉండిపోతారనుకునే పరిస్థితి ఉంటే మాత్రం కరెక్టు కాదు. We have got umpteen number of methods. వీళ్లేదో చాలా ****** అందర్నీ వేలెత్తి చూపించాలనుకుంటున్నారు.

MR.DEPUTY CHAIRMAN: No more deviation… Please …..

(ఈ దశలో అధికార పక్ష సభ్యులందరూ తమ స్థానాల వద్ద నిలబడి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయసాగడంతో సభకు అంతరాయం)

మ. 12.50

( అంతరాయం)

SRI C. RAMACHANDRAIAH: As a matter of fact, they don't want to hear. Now, I am staging walkout.

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతిపక్ష సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

( అంతరాయం)

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: సార్, ఈ సభలో ఎలా పడితే అలా మాట్లాడతారా? What is this? ఈ సభలో అటువంటి మాటలు మాట్లాడకూడదు. దయచేసి నాకు మైక్ ఇవ్వండి. ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు నేను మనవి చేసేదేమంటే, సబ్జెక్ట్‌పైన ఎంతైనా మాట్లాడుకోవచ్చు. ఏదైనా మాట్లాడమనండి. కానీ, మహిళలను అవమానపరచే విధంగా ****** అనే మాట పద్ధతి ప్రకారం మాట్లాడలేదని నేను భావిస్తున్నాను. ఇదేం పద్ధతి సార్? ఆడవాళ్లను అవమానిస్తారా? What is he talking? అపాలజీ చెప్పాలి, చెప్పి తీరాలి. ఏది పడితే అది మాట్లాడడమనేది భావ్యం కాదు. On behalf of ladies in the State మేము ఇక్కడ రిప్రజెంట్ చేస్తున్నాము. మేము మాట్లాడకుండా కూర్చున్నట్లయితే మహిళలకు అన్యాయం చేసినట్లు అవుతుంది. అపాలజీ చెప్పాల్సి వస్తుందని వెళ్లిపోవడం ధర్మం కాదు. ఇవాళ వెళ్లిపోయినా రేపైనా సరే మేము ఊరుకోమని తెలియచేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN: We will examine the records and any objectionable word is there then we will expunge from the records.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి : రిమూవ్ చేయడం కాదు సార్, అపాలజీ చెప్పాలి. అసలు ఏం మాట్లాడారు, ఎందుకు మాట్లాడవలసి వచ్చింది? ఎల్ఓపి గారు అపాలజీ చెప్పాలి, చెప్పి తీరాలి. We will not keep quite. ఈ విధంగా మహిళలను అవమానపరచే విధంగా అపోజిషన్ వారు ఉండటం చాలా తప్పు అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, తమరు రికార్డుల నుండి తొలగించడం కాదు సార్, సభ్యులు మాకు అపాలజీ చెప్పాలి.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : మహిళల మనోభావాలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడారని గౌరవ సభ్యులు బాధపడుతున్నారు.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి : మీరు వినలేదాండీ, అందరూ బాధపడాలి.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : ఉండండి. నన్ను మాట్లాడనివ్వండి. అధ్యక్షా, తమరు అధ్యక్షస్థానం నుండి ఆ మాటలను రికార్డుల నుండి తొలగిస్తామని ప్రకటించారు.

MR. DEPUTY CHAIRMAN: I said that, anything objectionable will be removed from the records, after examining the records by the Chairman. అన్నీ పరిశీలించిన తరువాత ఏదైనా అభ్యంతరాలుంటే వాటిని తొలగిస్తామని చెప్పాము.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : అభ్యంతరకరమైనవి కాబట్టే తొలగిస్తారని భావిస్తున్నాము. మాట్లాడిన ప్రతిపక్ష పార్టీ సభ్యులు బయటకు వెళ్లిపోయారు గనుక సభను నడపవలసిందిగా కోరుతున్నాను.

******unparliamentary expression expunged from records, as ordered by the Chairman vide C.No.33/Expunction/Council-Reporting/2015, Dt.19-11-15.

MR. DEPUTY CHAIRMAN: This is a very serious subject. There are so many speakers. I am not allowing any deviation. Sri Ummareddy Venkateswarly please continue.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ రోజు సభలో అతి ప్రధానమైన సమస్య చర్చకు వచ్చింది. గత రెండు దశాబ్దాలలో ఎప్పుడూ లేనంత తీవ్రంగా ఈ సంవత్సరం కరవు విలయ తాండవం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ దాదాపు కరవు కోరలలో చిక్కుకున్నంత పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సంవత్సరం పంటలు తక్కువగా వేయడమే కాదు, సాధారణంగా పండవలసినటువంటి పంటలు కూడా పండే పరిస్థితి కనబడడం లేదు. ప్రభుత్వం దాదాపు 336 మండలాలలో కరవు ఉందని ప్రకటించినా కూడా మేము గమనిస్తున్నంతవరకూ రోజురోజుకి నాలుగైదు మండలాలు కరవు లిస్టులో చేరిపోతున్నాయి. ప్రభుత్వం నిర్ధారించే నాటికి 334 మండలాలు అయినా కూడా ఉన్నట్లుండి వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇంకా ఎక్కువ మండలాలు కరవు కోరలలో చిక్కుకుని పోయాయి. కొన్ని జిల్లాలలోని ప్రజలైతే పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారు. ప్రజలకు తిండి గింజలే కాకుండా పశువులకి మేత కూడా కరవయ్యే తీవ్రమైన పరిస్థితులు వస్తున్నాయి. మనకున్న రిజర్వాయర్లలో నీటిని చూసినట్లయితే ఈ సంవత్సరం మన రాష్ట్రంలో మంచినీటి ఎద్దడి అంత ఇంతా కాదు. మంచినీటి దుర్భిక్షం పొంచి ఉన్నది. పోనీ, శ్రీశైలం నుండి నీళ్లు కిందకి విడుదల చేస్తారా అని అంటే నిన్న మొన్నటి లెక్క ప్రకారం 8.3 టిఎమ్‌సిల నీరు కిందకి విడుదల చేస్తామని అంటున్నారు. అంటే ఆ నీటిని తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలూ పంచుకోవాలి. ప్రస్తుత పరిస్థితులలో చెరొక రాష్ట్రానికి కనీసం పది టిఎమ్‌సిలైనా లేకపోతే ఈ సంవత్సరం ఉన్న దుర్భిక్ష పరిస్థితులలో మంచి నీటి ఎద్దడిని కూడా తట్టుకోలేమని అనిపిస్తున్నది. అంటే చెరొక పది టిఎమ్‌సిలు కావాలి. నేను ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ విషయంలో కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా లేదా కర్ణాటక రాష్ట్రం నీటిని వదులుతుందా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో ఇంకొక 30 టిఎమ్‌సిలన్నా పైనుండి వదిలితేగానీ, మనం మంచినీటి ఎద్దడి నుండి తప్పించుకోలేము. మొన్నీమధ్య నీరు-చెట్టు కార్యక్రమం క్రింద కొన్ని చెరువులకు మరమ్మత్తు చేసినా కూడా ఏ చెరువులోనూ చెప్పుకోదగ్గ స్థాయిలో నీరు చేరలేదు. జూన్ మాసం మొదట్లో కొద్దిగా వర్షాలు పడ్డాయి. నైఋతి ఋతుపవనాలు ఈ సంవత్సరం చాలా చురుగ్గా ఉన్నాయి, బ్రహ్మాండమైన వర్షపాతం ఉంటుందనే భావనతో, ఆ కొద్ది వర్షానికే మా డెల్టా ప్రాంతంలో కూడా కొంతమంది నాట్లు వేశారు. మెట్ట ప్రాంతాలలో మెట్ట పైర్లు కూడా వేశారు. మెట్ట పైరుల్లో పెట్టిన పెట్టుబడిని దాదాపు నష్టపోయారు.

మ. 1.00

అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను పండించే రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. ఆ కారణంగా కొన్ని ఆత్మహత్యలు కూడా జరుగుతూ ఉన్నాయి. మిగిలిన జిల్లాల్లో డెల్టా ప్రాంతంలో ఉన్న మెట్ట పైర్లలో కొన్నిచోట్ల వేరుశనగ పంటను, కొన్నిచోట్ల పత్తి పంటను, కొన్నిచోట్ల పప్పుధాన్యాలను వేశారు. ఈ పంటలన్నీ కూడా ఎండిపోయాయి. కృష్ణా పశ్చిమ

ప్రాంతంలోగానీ, నాగార్జున డెల్టాలోగానీ దాదాపు 33 లక్షల ఎకరాలుంటే, వాటిలో 22 శాతం ఎకరాల్లో నాట్లు పడ్డాయి. మొదట్లో నైరుతి రుతుపవనాలు బాగున్నాయి. సహజంగా నీరు కిందకు వస్తుంది, ఈ పైర్లను కాపాడుకుందామనే ఉద్దేశ్యంతో వారు నాట్లు వేసుకోవడం జరిగింది. ఇంత long dry spell గతంలో ఎన్నడూ లేదు. వర్షాలు రాకపోవడం వల్ల మెట్టపైర్లు ఎండిపోవడమే కాకుండా డెల్టాలో ఉన్నటువంటి నాట్లు కూడా ఎండిపోతున్నాయి. పైనుంచి రిజర్వాయర్ల ద్వారా నీరు వచ్చే పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి కిందకు నీరు వెళ్లే పరిస్థితి కూడా కనపడడం లేదు. భూగర్భ జలాలు కూడా పూర్తిగా అడుగంటిపోయాయి. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేసుకున్న పైర్లు ఎండిపోతూ ఉన్నాయి. చాలా విచిత్రమైనటువంటి పరిస్థితి ఈ సంవత్సరంలో ఉన్నది.

జాతీయ కరవు సహాయ నిధి ద్వారా కొంత మొత్తాన్ని విడుదల చేసినట్లుగా ఒక నోట్‌లో చూశాను. ఈ నిధులు సరిపోవు. రాష్ట్రం ప్రభుత్వం దాదాపు రూ.1900 కోట్లు ఆర్థిక సహాయం కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే, ఆ నిధులు రావడానికి ఆలస్యమైనా, రాష్ట్రంలో ఉన్న విపత్తుల సహాయ నిధులను మంచినీటి రవాణాకు గానీ, లేదా ఉన్న పైర్లను కాపాడే మార్గం ఏదైనా ఉంటే వాటికి ఏదైనా చేయాలే తప్ప అసాధారణమైనటువంటి ఈ కరవు పరిస్థితిలో ఉన్నటువంటి ప్రజలను ఇబ్బందుల నుంచి కాపాడడం చాలా కష్టం.

మరొక విషయం, పుండు మీద కారం చల్లినట్లుగా గత సంవత్సరం బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించలేక, ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఎదురుచూసి అది కాకపోవడంతో బ్యాంకర్లు బంగారాన్ని వేలం వేస్తామని ముందుకు వస్తున్నారు. ఒక ప్రక్క రాష్ట్రంలో కరవు పరిస్థితులు, మరొక ప్రక్క రైతులకున్న బకాయిలు కట్టలేదని బ్యాంకర్లు వెంటపడుతున్నారు. 184వ ఎస్.ఎల్.బి.సి. ప్రకారం వ్యవసాయ రుణాలు మొత్తం రూ. 87,612 కోట్లు. నిన్ననే వ్యవసాయశాఖా మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, గతంలో సుమారు రూ.4 వేల కోట్లకు పైగా ఇచ్చాము, మరొక రూ.3 వేల కోట్లకు రుణమాఫీ చేస్తున్నాము, మొత్తం రూ.7 వేల కోట్ల వరకూ అవుతుందని అన్నారు. మంచిదే, కానీ, గత సంవత్సరం వ్యవసాయ రుణాలు రూ. 87,612 కోట్లు ఉంటే ఆ మొత్తం ఈ మధ్య జరిగిన 189వ ఎస్.ఎల్.బి.సి. ప్రకారం దాదాపు రూ. 97 వేల కోట్లకు పెరిగిందని తెలిసింది. అంటే దాదాపు రూ.10 వేల కోట్లు వడ్డీ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మూడవ విడత రుణమాఫీ ఇచ్చినా కేవలం రూ. 7 వేల కోట్లు మాత్రమే ఇచ్చింది. అంటే వడ్డీకి కూడా వారిచ్చే మొత్తం సరిపోవడం లేదు. ఈ విషయాన్ని కొంచెం సీరియస్‌గా ఆలోచించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఒక ప్రక్క వడ్డీలు కూడా కట్టలేని రుణభారం, మరొక ప్రక్క తనఖా పెట్టిన బంగారం కూడా వేలం వేసే పరిస్థితి, ఇంకొక ప్రక్క వేసుకున్న పంటలు ఎండిపోయి, పెట్టుబడి కూడా వృథా అయిన పరిస్థితులున్నాయి. వచ్చే సంవత్సరం కూడా పంటలు సరిగా చేతికి వస్తాయో లేదో తెలియదు.

గత సంవత్సరం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇంతవరకూ చాలాచోట్ల అందలేదు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఏదో allotted funds అని కాకుండా, జిల్లా కలెక్టర్ల వద్ద నిధులను పెట్టి ఎక్కడెక్కడ మంచినీటి కొరత మొదలైన ఇబ్బందులున్నాయో వాటికి ఆ నిధులను

వినియోగించవలసిన అవసరముంది. ప్రభుత్వం దానిపై దృష్టికేంద్రీకరించి రైతులను ఆదుకోవలసిన అవసరముంది.

నదుల అనుసంధానం ద్వారా పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయిందని మొన్న ఆగస్టు 15 వ తేదీకే నీటిని విడుదల చేస్తామని ఆనాడు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ఆ తర్వాత ఆ ప్రాజెక్టును జాతికి కూడా అంకితం చేశారు. అయితే, ఈ సీజన్‌లో ఆ నీరు వచ్చే అవకాశాలు లేవు. పట్టిసీమ నుంచి గోదావరి నీరు వచ్చి కృష్ణానదిలో కలిసి ఆ నీటి ద్వారా రాయలసీమకు రిలీఫ్ వస్తుందని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ, వాస్తవానికి ఆ పరిస్థితులు కనపడడం లేదు. పట్టిసీమ ప్రాజెక్టు నుంచి ఏ కుడి కాలువ ద్వారా నీరు వెళ్తుందని చెబుతున్నారో ఆ కుడి కాలువకు మరో 24 కిలోమీటర్ల మేర కాలువలు త్రవ్వవలసిన పరిస్థితి ఉంది. కాబట్టి ఉన్నటువంటి పరిస్థితుల్లో ఈ సంవత్సరం నిజంగా రాయలసీమకు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీరు వస్తుందో, లేదో దాని గురించి స్పష్టం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు పి.డి.ఎస్. పథకం ద్వారా ఇచ్చే బియ్యం కూడా చాలా వరకూ దొంగ మార్కెట్‌కు తరలిపోవడం జరుగుతోంది. అక్కడ 200 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారని, ఇక్కడ 300 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారని ఇటీవల వార్తాపత్రికలలో వార్తలు కూడా వస్తున్నాయి. అసలే తిండిగింజలు లేని పరిస్థితుల్లో ఆ విధంగా తరలిపోయే బియ్యంపై నిఘా పెట్టి ఒక్క గింజ బియ్యం కూడా బయటకు పోకుండా ప్రతి బియ్యపు గింజ కూడా లబ్ధిదారులకు అందేవిధంగా చేయలేకపోతే అది అనేక అనర్థాలకు దారితీసే ప్రమాదముంది.

ఆకలి అనేది ప్రతి మానవుడికి ఒక్కటే. ఎక్కడైతే ఆకలిని తీర్చుకోలేకపోతున్నారో వారు దొంగతనాలకు కూడా పాల్పడుతున్నారు. ఎందుకంటే, వారు కూడా భార్యాపిల్లలను పోషించుకోవాలి. వారు ఎక్కడా కష్టం చేయడానికి పనిదినాలు కూడా లేవు. వ్యవసాయపనులు కనుక ఉంటే, గ్రామాల్లో కూలి పనులు దొరికేవి. నేడు ఆ అవకాశం లేదు. రెండు పంటలు కనుక వేస్తే, ఒక్కొక్క వ్యవసాయ కూలీకి సంవత్సరంలో 180 పని దినాలు దొరుకుతాయి. ఒక పంట వేస్తే, 120 పనిదినాలు దొరుకుతాయి. నేడు ఆ పరిస్థితి లేదు. ఒక పంట లేదు, రెండు పంటలు లేవు, దాళవా ఎపుడు వస్తుందో తెలియదు, విత్తన సరఫరా ఉన్నదో, లేదో తెలియదు. మేము వర్షాలు మంచిగా కురవాలని కోరుకుంటున్నాము. కానీ, ఇదే రకమైన వర్షాభావ పరిస్థితులు మరో 15 రోజులు కొనసాగితే, డెల్టా ప్రాంతం మరియు చాలాచోట్ల మంచినీటికి కూడా ఆడబిడ్డలు ఐదారు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి వస్తుంది. గతంలో కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో మనం ఆ విధమైన పరిస్థితులను చూశాము. కానీ, ఇప్పుడు డెల్టా ప్రాంతంలో కూడా ఆ పరిస్థితులు వచ్చే అవకాశముంది. కాబట్టి మంచినీటి రవాణా విషయంలోగానీ, ఆహారధాన్యాలు కాపాడే విషయంలోగానీ, పటిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. రాష్ట్రప్రభుత్వం అడిగిన సహాయ సహకారాలను కేంద్రప్రభుత్వం వెంటనే అందించలేకపోయినప్పటికీ, ఈ కరవును ఉదాసీనంగా తీసుకోకుండా, విస్మరించకుండా, రాష్ట్రంలోని కరవు ప్రాంతాలను కాపాడడం కోసం

రాష్ట్రప్రభుత్వ నిధులను పూర్తిగా వెచ్చించి ప్రజలను కాపాడాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Just wait for one minute. The time is the constraint and we have to complete the proceedings within the stipulated time. I, therefore, appeal to all the Members that your speech should be very precise and complete the speech within the allotted time only. Please, do not give elaborate speeches and focus on main points because, all the Members should get an opportunity to speak. It is already, 1-10 p.m. and the House should be adjourned within the stipulated time. Mr. Gali Muddukrishnama Naidu, you have to conclude your speech within 15 minutes.

మ.1.10

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: గత మూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకుని ఇబ్బంది పడుతోంది. రైతాంగం అనేకపాట్లు పడుతోంది. 2013 సంవత్సరంలో మైనస్ ఏడు శాతం వర్షపాతం తక్కువగా ఉంది. 2014 సంవత్సరంలో కూడా వర్షపాతం తక్కువగానే ఉంది. ఆరోజు దాదాపు 238 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. కేంద్రప్రభుత్వాన్ని రూ.1530 కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరితే, అక్కడి నుండి కరువు బృందం వచ్చి పరిశీలించి రూ.237 కోట్లు మంజూరు చేస్తే, అందులో నుండి రూ.181కోట్లు ఇచ్చినట్లుగా మంత్రిగారు సమాధానం చెప్పారు.

ఈరోజు కూడా దానిని మించిన కరువు వచ్చింది. వర్షాలు కొద్దిరోజులు పడ్డాయి. అయితే పైర్లు ఎండిపోయిన తరువాత వర్షాలు పడ్డాయి. చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప నెల్లూరు, ప్రకాశం మరియు గుంటూరు మెట్ట ప్రాంతాలలో కూడా పైర్లు దెబ్బతిన్నాయి. వేరుశనగ, చెరుకు, వరి, పూలతోటలు, కాయగూరలు, పప్పుదినుసుల పైర్లు అన్నీ కూడా ఎండిపోవడం జరిగింది. తాగడానికి నీళ్ళకు కూడా చాలా ఇబ్బంది వచ్చింది. అయితే ముఖ్యమంత్రిగారు మాత్రం ఎప్పుడు ఏ జిల్లాకైనా వచ్చి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించినప్పుడు తాగునీటికి మీరు ఎంతన్నా ఖర్చుపెట్టండి, దానికి పరిమితి లేదు, అవసరమైతే కెలామిటీ రిలీఫ్ ఫండ్ నుంచి కానీ, మైనస్ బడ్జెట్‌లో కానీ ఖర్చుపెట్టుకోండి. మేము మీకు రీయింబర్స్ చేస్తాం. Money is no limit. ఎంతైనా ఖర్చుపెట్టమన్నారు. అదే విధంగా ట్రాన్స్‌పోర్టేషన్ చేయమన్నారు.

అదేవిధంగా, బోర్లను ఫ్లష్ అవుట్ చేయమన్నారు. అవి చెడిపోయి ఉంటే మరమ్మత్తు చెయ్యమన్నారు. ఇప్పటివరకూ కొత్త బోర్లు వేయడంలో 'డార్క్ ఏరియా' అని పెట్టి ఆంక్షలు పెట్టేవారు. అయితే తాగునీరు లభ్యమయ్యే ప్రదేశంలో ఆ ఆంక్షలను తీసేసి కొత్త బోర్లు వేయమన్నారు. ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టుకోమన్నారు. అన్ని విధాలుగా తాగునీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకున్నది. దానికి అవసరమైన నిధులు కూడా జిల్లా కలెక్టర్ల దగ్గర ఉంచడం జరిగింది. ఒకవేళ ఆ నిధులు అయిపోతే కూడా ప్రభుత్వానికి లేఖరాసి అవి వచ్చేలోపే మైనస్ బడ్జెట్‌లో ఖర్చుపెట్టమని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా పరిషత్తులకు కూడా చెప్పడం జరిగింది. అదే విధంగా పురపాలక సంఘాలకు కూడా డబ్బులు ఇవ్వడం జరిగింది.

ఇంజనీర్-ఇన్-చీఫ్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. కరువు నిధులకింద నేషనల్ కెలామిటీ రిలీఫ్ ఫండ్‌కింద పురపాలక సంఘాలకు ఇంత నిధులని చెప్పి వారికి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా పశువుల మేత కోసం ఒక కిలో గడ్డిని నాలుగు రూపాయలకే సరఫరా చేస్తున్నారు. దాణా కూడా రూ.16కు కొని రూ.8కే ఇస్తున్నారు. అదేవిధంగా పశువులను కాపాడడానికి కూడా ఈ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది.

ప్రతీ సంవత్సరం రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరులోని కొన్ని ప్రాంతాలు కరువు కోరల్లో చిక్కుకుంటున్నాయి. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో కూడా కరువు వస్తుంటుంది. సాధారణంగా డెల్టా ప్రాంతంలో పైన ప్రదేశాలలో వర్షాలు పడినా కూడా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు రావడం వల్ల, కొంతవరకూ ప్రకాశం బ్యారేజిద్వారా వచ్చే నీటిపై ఆధారపడి పైర్లు పండేవి. ఈ సంవత్సరం అదికూడా లేదు. ఇప్పటికే ఇంకా ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలో నీళ్లు నిండలేదు. అక్కడినుండి ఒక్కచుక్క నీరు కూడా రాలేదు. శ్రీశైలంలోకానీ, నాగార్జునసాగర్‌లోకానీ నీళ్ళు అట్టడుగుకు వెళ్ళిపోయాయి. తాగునీటికి, నారుమళ్ళకు నీళ్ళు లేకుండా ఇబ్బందిపడుతున్నారు. ఈ పరిస్థితులు అప్పుడప్పుడు మన రాష్ట్రంలో వస్తూనే ఉన్నాయి.

1987లో చెన్నైకి పైపులైన్ ద్వారా నీళ్ళు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినప్పుడు, కృష్ణా నీళ్ళని చెన్నైకి తీసుకుపోవడానికి ఒక్కొక్క రాష్ట్రం 5టియంసిల చొప్పున మూడు రాష్ట్రాలు కలిపి 15 టి.యం.సిల నీళ్ళు ఇచ్చినప్పుడు, వాటిని పైపులద్వారా కాకుండా ఓపెన్ కెనాల్ ద్వారా తీసుకువెళ్ళడం వల్ల రాయలసీమలో తాగడానికి, వ్యవసాయానికి నీళ్ళు ఇవ్వచ్చని ఎన్.టి.రామారావుగారు భావించారు. తదనుగుణంగా నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలకు అటు తాగునీటితోపాటు, దాదాపు 5.50 లక్షల ఎకరాలకు సాగునీటి కోసం తెలుగుగంగ కాలువను తవ్వడం జరిగింది. ఆరోజు కట్టిన ఆ రిజర్వాయర్లే ఇప్పుడు మనకు శ్రీరామరక్షగా ఉన్నాయి. కండలేరు, బ్రహ్మంగారి మఠం, వెలుగోడు రిజర్వాయర్లన్నింటినీ ఆనాడే కట్టారు.

అంతేగాకుండా ఆనాడు ఎన్.టి.రామారావుగారు, శివరామకృష్ణయ్య ద్వారా గాలేరు-నగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం మిగులు జలాలను వాడుకునే అధికారం మనకుంది, 315 టి.యం.సి మిగులు జలాలు వృధాగా సముద్రంలోకి పోతున్నాయి. ఆ నీటిని వాడుకుందామని వారంటే, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వపు పెద్దలందరూ కూడా గడ్డాలు పెంచి, నిరాహారదీక్షలు చేసి ఎన్.టి.రామారావుగారిని సచివాలయానికి కూడా పోనివ్వకుండా అడ్డం పడుకుని మాకు అస్యూర్డ్ వాటరే కావాలని రభస చేశారు.

అప్పట్లో రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం పంపిస్తే ఒక్కదానికి కూడా క్లియరెన్స్ ఇవ్వలేదు. తెలుగుగంగకు కూడా క్లియరెన్స్ ఇవ్వకపోవడమేగాక, అటవీశాఖ అనుమతులు కూడా ఇవ్వలేదు. అయినా కూడా ఎన్.టి.రామారావుగారు మొండిగా ఈ కరువు ప్రాంతాలను ఆదుకోవాలని చెప్పి మీరు అనుమతి

ఇస్తే ఇవ్వండి, లేకపోతే లేదని చెప్పి తాము తవ్వుతామని మొండిగా ఆ కాలువలను తవ్వించారు. ఆ మహానుభావుడి వల్లనే రాయలసీమలో కరువు తీరబోతోంది.

తరువాత చంద్రబాబు నాయుడుగారు ఎస్.ఎస్.కెనాల్ అని స్వర్ణముఖి, కండలేరును ప్రారంభించారు. వీటన్నింటినీ పూర్తిచేయడానికి ఈరోజు చంద్రబాబునాయుడుగారు కంకణం కట్టుకున్నారు. రాజశేఖర్‌రెడ్డిగారు ఎప్పుడూ గండికోట అని, పులివెందుల బ్రాంచ్ కెనాల్ అని చెప్పి మాట్లాడేవారు. అవేవీ కూడా పూర్తిచెయ్యలేదు. జలయజ్ఞం చేశారు. దాదాపు ఒక లక్షా ఎనభై వేల కోట్లకు వారు ప్రాజెక్ట్స్ అంతా కూడా ఇచ్చేశారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. ఆ ప్రాజెక్టులు ఏవీ కూడా పూర్తిచెయ్యకుండానే రూ.80,000కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకు కూడా నీళ్ళు ఇవ్వకుండా, ఒక్క గ్రామానికి కూడా తాగునీటిని ఇవ్వకుండా వాళ్ళు వెళ్ళిపోయారు.

ఎన్.టి.రామారావుగారు మొదలుపెట్టిన తెలుగు గంగని చంద్రబాబునాయుడు గారు పూర్తిచేసి చెన్నైకి, మనకు నీళ్ళివ్వడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు గాలేరు-నగరి, హంద్రీనీవా, ఎస్.ఎస్.కెనాల్, వెలుగొండ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికమీద పూర్తి చేయాల్సి ఉంది. ఆయొక్క కాలువగట్ల దగ్గర పడుకోవడం, వాళ్ళంతా వాచ్చి సమీక్షించడం, అక్కడికే అధికారులను రమ్మని చెప్పడం, ఆ కాంట్రాక్టర్లను రమ్మని చెప్పడం, కాలపరిమితి పెట్టడం, వాళ్ళు నష్టపోతామంటే రేట్లు కూడా పెంచి ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలని చెప్పి పట్టుదలగా కృషి చేస్తున్నారు. దానికితోడు ఎప్పటినుండో పోలవరం ప్రాజెక్టు గురించి చెప్పుకుంటూ వస్తున్నా అది కార్యరూపం దాల్చలేదు. 2011 వ సంవత్సరం లెక్కల ప్రకారం పోలవరానికి రూ.16 కోట్లయితే ఇప్పుడుండే రేట్ల ప్రకారం రూ.32,000కోట్లు అవుతుందని నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్తున్నారు. అది రావాలంటే ఇంకా అయిదు సంవత్సరాలు పడుతుంది. ఈ అయిదు సంవత్సరాలదాకా దాదాపు 3000 టి.యం.సిల నీళ్ళు సముద్రంలోకి పోతాయి. ఆ నీళ్ళు వాడుకుందాం. గోదావరి నీళ్ళను కృష్ణా ఆయకట్టుకు ఇచ్చి, కృష్ణానది నీళ్ళను మనం శ్రీశైలంద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ రిజర్వాయర్ ద్వారా హంద్రీనీవాకు కానీ, గాలేరు-నగరికి కానీ తెలుగుగంగకు కానీ, వెలుగొండ ప్రాజెక్టుకు కానీ వాడుకుని రాయలసీమను సస్యశ్యామలం చేయడమే కాకుండా తాగునీటి సమస్యను పరిష్కారం చేద్దామని యుద్ధప్రాతిపదిక మీద డబ్బు కూడా లిమిట్ లేకుండా ప్రతివారం పేమెంట్ ఇస్తూ ఆ యొక్క కాంట్రాక్టర్‌ను ఎంకరేజ్ చేస్తూ మీరు తవ్వండని చెప్పి, ఇంకొక రెండు సంవత్సరాలలో తెలుగు గంగ పూర్తి చెయ్యాలని, ఇంకొక సంవత్సరంలో హంద్రీనీవా పూర్తిచెయ్యాలనే కాలపరిమితితో ముఖ్యమంత్రిగారు పనిచేస్తున్నారు.

ఈ సంవత్సరం నీళ్ళు వస్తాయా రావా అని ఇప్పుడే సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు అన్నారు. కానీ పట్టిసీమలో ఈ సంవత్సరమే నీళ్ళొస్తున్నాయి. ఇటీవల తోటపల్లి డ్యామ్ నుంచి రెండు పైపుల్లో నీళ్ళు వదిలారు. ఇంక పట్టిసీమ నుంచి కూడా రెండు పైపులైన్ల ద్వారా అయిదారు రోజుల్లో నీళ్ళు వదులుతారని నిన్ననే ముఖ్యమంత్రిగారు టిడిఎల్‌పి సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. పట్టిసీమ ఎటువంటి పరిస్థితులలో కూడా ఈ సంవత్సరమే

కృష్ణానదికి కలపడం, ఆ నీళ్ళని అక్కడ substitute చెయ్యడం, పోతిరెడ్డిపాడు నీళ్ళు వస్తే అక్కడ దానికి substitute చెయ్యాలని ముఖ్యమంత్రిగారు అనుకుంటున్నారు. కర్నాటక రాష్ట్రంవారు ఇష్టమొచ్చినట్లు ప్రాజెక్టులు కడుతున్న విషయం మీకందరికీ తెలిసిందే. గతంలో రాజశేఖర్‌రెడ్డిగారు సర్‌ప్లస్ నీటిని మనం పంచుకుందామని ఒక లేఖ ఇచ్చారు. అందువల్ల ఏమైందంటే మన హక్కులను మనం కోల్పోతున్నాము. ఎక్కువగా మనం సర్‌ప్లస్ నీటిమీదనే ఆధారపడాలి. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయ్యేటప్పటికే ఆ అస్యూర్డ్ నీటినంతా నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు పంచేశారు.

మ. 01.20

ఆ నీళ్లను మరలా తగ్గిస్తే ఆ ప్రాంతంలో అలజడి వస్తుంది కాబట్టి మిగులు జలాలనే వాడుకోవాలని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ యన్.టి రామారావు గారు భావించారు. అదే ఇప్పుడు శరణ్యం అయ్యింది. మిగులు జలాలతోనే రాయలసీమలో అంతా కూడా నీళ్లు ఇవ్వడానికి ఆస్కారం ఉంది. ఈ రోజున శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తలపెట్టిన పట్టిసీమ బ్రహ్మాండంగా ఉపయోగపడుతుంది. దాని మీద ప్రతిపక్ష పార్టీల వాళ్లు ఏదేదో రకరకాల ఎలిగేషన్స్ చేస్తూ వచ్చారు. ఏ మంచి పని జరుగుతున్నా కూడా దానిని ఓర్వలేక రాజకీయం చేసి దానిపై ఆరోపణలు చేసి ఆ ప్రాజెక్టుని రానివ్వకుండా చేయాలని కుట్రపన్నుతున్నారు తప్ప మరొకటి కాదు. మేము రాయలసీమలో ఉన్నవాళ్లమే, రాయలసీమలో ఉన్న కరువును చూసినవాళ్లమే. రాయలసీమలో ఈరోజు 1000 నుండి 1400 అడుగుల లోతులో బోర్లు వేసినా కూడా నీళ్లు పడడం లేదు. దాదాపు 10 బోర్లు వేస్తే కనీసం ఒక్క బోరులో కూడా నీరు పడడం లేదు. అటువంటి పరిస్థితులలో ఈ రోజు రాయలసీమ ఉంది. అయినప్పటికీ డబ్బులు పోయినా సరే ఎక్కడో ఒక చోట బోరు పడితే అక్కడి నుండి నీటిని పైపు లైన్ల ద్వారా సరఫరా చేయాలని ముఖ్యమంత్రిగారు బోర్లు వేయడానికి అనుమతించారు. గతంలో బోర్లు వేసినా డబ్బులు పోతున్నాయి తప్ప ఉపయోగం ఉండడం లేదని, దాని బదులు వేరే ప్రాంతాల నుండి రవాణా చేయండి అని అన్నారు. అలా ట్రాన్స్‌పోర్టు చేసినప్పటకీ నిధులు వృధా అవుతున్నాయి. అందువల్ల ముఖ్యమంత్రిగారు జి.పి.ఎస్ విధానం పెట్టారు. ఈ విధానం ప్రకారం ట్రాక్టర్లు ఎన్ని తోలుతున్నారు అనేదానిని లెక్కగట్టి నిధులు దుర్వినియోగం కాకుండా అవినీతి జరగకుండా త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడానికి మన ముఖ్యమంత్రి గారు ప్రయత్నిస్తున్నారని ఈ సభా ముఖంగా నేను తెలియజేస్తున్నాను.

ఈ కరవు ఊహించకుండా వచ్చినటువంటిది. అందుకే గతంలో రూపాయికి కిలో బియ్యాన్ని ఒక్కొక్క వ్యక్తికి నాలుగు కిలోలు చొప్పున ఇచ్చే వారు, నేడు దానిని ఐదు కేజీలకు పెంచారు. గతంలో కుటుంబానికి 20కేజీలు బియ్యం మాత్రమే ఇచ్చారు, దానిని ఇప్పుడు 50 కేజీలకు పెంచారు. గతంలో కేవలం రూ.200/- మాత్రమే పెన్షన్‌గా ఇచ్చేవారు, దానిని ఇప్పుడు రూ.1,000/-కి పెంచారు. అదేవిధంగా ఎన్ఆర్ఇజీఎస్ పథకం క్రింద దాదాపు 150 రోజులు పని కల్పిస్తూ రూ. 50 నుండి రూ.150వరకూ కూలీ ఇస్తున్నారు. గౌరవసభ్యులు అక్కడి ప్రజలు వలస

వెళ్లి పోతున్నారని చెబుతున్నారు, అది పొరపాటు. ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. సీజనల్‌గా బాగా వర్షాలు పడినప్పటికీ కూడా కొన్ని ప్రాంతాల వాళ్లు వృత్తిరీత్యా వేరే ప్రాంతానికి వెళుతూ ఉంటారు. అది వలసగా భావించకూడదు. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుని వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడం, బియ్యం ఇవ్వడం, పెన్షన్‌లు ఇవ్వడం లాంటివి చేస్తున్నది. భారతదేశ చరిత్రలో ఉద్యోగులకు పెన్షన్ ఉంది కాని, వ్యవసాయ కూలీకి, రిక్షా నడిపేవారికి మొట్టమొదట తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ ప్రవేశపెట్టింది. అది స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు మొదటిగా 1987వ సంవత్సరంలో 60 సంవత్సరాల వయస్సు దాటిన వారికి రూ.30/-లు పెన్షన్ ఇవ్వడంతో ప్రారంభం అయ్యింది. అదేవిధంగా రెండురూపాయలకు కిలో బియ్యం పథకంలో కుటుంబానికి 15 కేజీలు ఇచ్చేవారు. భార్యాభర్తలు కడుపునిండా తింటారని ఆ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎన్నో సంవత్సరాల పరిపాలనానుభవం ఉన్నవారు కూడా 60 సంవత్సరాల వయస్సు దాటిన వ్యవసాయ కూలీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రూ.75/-లకు పెన్షన్ మొత్తాన్ని పెంచారు. తరువాత శ్రీ వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు దానిని రూ.200/-కు పెంచారు. మరలా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దానిని రూ.1000/- చేశారు. దాదాపు 42లక్షల మందికి రూ. రూ.1000/- చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున బియ్యం ఇవ్వడం జరుగుతోంది. వారికి ఏ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఆదుకుంటోంది. త్రాగునీటి సమస్య కూడా ఇబ్బంది లేకుండా పరిష్కారం చేస్తాము. దీనికి మనం అందరం కృషిచేయాలి.

ఈ సాగునీటి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి మనం కూడా కేంద్ర ప్రభుత్వాని కోరదాము. కేంద్ర ప్రభుత్వం వారు Accelerated Irrigation Development Project(AIDP) అని పెట్టారు. ప్రధాన మంత్రి గారి వద్దకు వెళ్లి Special Category Status కావాలని అడగడమే కాకుండా, రాయలసీమ చాలా వెనుకబడిన, నష్టపోయిన, కరవు ప్రాంతమని చెప్పి ఈ ఏడు జిల్లాలకి ప్రత్యేక ప్యాకేజీని కోరాలి. అదేవిధంగా పరిశ్రమలు స్థాపించే వారికి incentives తెచ్చుకోవాలి. అందరూ Special Category Status అనే దాని గురించే పాకులాడుతున్నారు. అందులో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. కానీ, వెనుకబడినటువంటి ఏడు జిల్లాల గురించి ఎవరూ మాట్లాడడం లేదు. ఈమధ్యలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ఏడు జిల్లాలకి రూ.350కోట్లు విడుదల చేశారు. ఇంకా ఎక్కువ నిధులు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వం వారు దాదాపు ఐదారు రాష్ట్రాలకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చారు. వాటి లాగానే మన రాష్ట్రానికి కూడా స్పెషల్ ప్యాకేజీ తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. దాంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవచ్చు. తద్వారా త్రాగు, సాగునీటి వసతి కలుగుతుంది. ఈరోజు ఉన్నంతలో ఈ కరవుని లేకుండా చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా పశువులకి మేత సమకూర్చడం, గ్రామాలలోని ప్రజలకు

త్రాగునీరు అందించడం, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలంతా పని చేసుకోవడం కోసం వారికి ఎక్కువ రోజులు పని కల్పించి దానికి ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతుంది.

అదేవిధంగా వ్యవసాయదారులకి input subsidy క్రింద మొన్ననే రూ.690కోట్ల నిధులు మంజూరు చేశారు. త్వరలోనే ఆ నిధులు రైతుల ఖాతాలో పడతాయి. మొట్టమొదట 1997లో శ్రీ చంద్రబాబు నాయుడు గారే input subsidyని ప్రవేశపెట్టారు. ఒక సంవత్సరంలో అనంతపురం జిల్లాలో కరవు వచ్చి, తదుపరి కొద్దిగా వర్షాలు పడడంతో వ్యవసాయదారులకి విత్తనాలని ఉచితంగా పంపిణీ చేయడంతో వారికి మంచి పంట దిగుబడి రావడంతో ఆ ప్రజల యొక్క మన్నలను పొందిన వ్యక్తి కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే. మనమంతా కృషి చేస్తే కరువే భయపడిపోతుంది. కరవు లేకుండా చేసుకోడానికి మనకు ఆస్కారం ఉంది. మనకు గోదావరి నది ఉంది. అందుకే పుష్కరాలు బ్రహ్మాండంగా చేశారు. దాదాపు 3000టిఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. వాటిని మనం వాడుకోవచ్చు. ఆ నీటిని వాడుకొని ఈ వెనుకబడిన జిల్లాలను, కరవు జిల్లాలను సస్యశ్యామలం చేసుకోవడానికి వీలుపడుతుంది. అది మన కష్టంతో, కృషితో చేయవచ్చని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు చేసే కృషికి, ఆయన పడే తపనకి అందరం కూడా సహకరించాలి. ఆయన ముందుకు పోదామంటే మనం వెనెక్కి లాగేందుకు ఎవరం కూడా ప్రయత్నం చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన గౌరవ ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ముద్దు కృష్ణమనాయుడు గారు మాట్లాడేటప్పుడు రెండు, మూడు విషయాలు చెప్పారు. ఒకటేమో కరవు ఏమీ లేదు, వలసలు పోవడం ఏమీ జరగడం లేదంటున్నారు.....

MR. DEPUTY CHAIRMAN: You cannot debate on every speech. This is not the way the House runs. You are a Senior Member, you should know. వారు చెప్పిన ప్రతి దానికి క్లారిఫికేషన్ అంటే కాదుకదా. After everyone speaks, after the Minister gives reply, then you ask your clarification. Then, they will clarify.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, కరవుకు సంబంధించిన విషయంలో వరుసగా అనేక సంవత్సరాలుగా వర్షాభావ కారణాల రీత్యా గానీ, మన విధానాల రీత్యా గానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా కరవుబారిన పడుతున్న విషయం మనందరకూ తెలిసినదే. రాయలసీమ ప్రాంతం అలాగే గుంటూరు జిల్లా మరియు కృష్ణా జిల్లాలోని పశ్చిమ ప్రాంతం, అలాగే విజయనగరం ప్రాంతాలకు సంబంధించి వర్షాలు పడినప్పటికీ కూడా పంటలు పండక, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి తక్షణ చర్యలు క్షేత్ర స్థాయిలో తీసుకోవాలనే అంశం గురించి వాస్తవాలను ఆధారంగా చేసుకుని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది.

మ.1.30

670 మండలాలకు గానూ, వ్యవసాయ శాఖామంత్రిగారు 325 మండలాలలో కరవును గుర్తించడం జరిగింది. కరవు మండలాలను ప్రకటించడానికి సమయం తీసుకోవడం జరిగింది. దీనితో కరవు నివారణలో ప్రజలకు ఇవ్వవలసిన ఊరటలో చాలా అన్యాయం జరిగిందని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఐదు జిల్లాల్లో 35శాతం వర్షపాతం తక్కువగా ఉందని చెప్పడం జరిగింది. మన బడ్జెటు ప్రసంగంలో చూసినట్లయితే, గత సంవత్సరానికి 39శాతం వర్షపాతం తక్కువగా ఉందని చెప్పడం జరిగింది. ఈ విషయాలన్నీ మనం చూసుకున్నట్లయితే గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు కృష్ణా డెల్టా ప్రాంతంలోనూ, గోదావరి డెల్టా ప్రాంతంలోనూ కూడా అనేక మెట్ట ప్రాంతాలలో రెండవ పంటకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉందని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇక రాయలసీమ విషయానికి వస్తే, చాలా టూకీగా, సాధారణంగా ఎప్పుడూ ఉండేటువంటిదేననే తేలిక భావంతో దయచేసి మనం గానీ, ప్రభుత్వం గానీ భావించినట్లయితే అది మంచిది కాదు. ఇది ఎందుకు చెబుతున్నానంటే, నేను గత రెండు నెలలుగా రాయలసీమ జిల్లాల్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించిన విషయాలు, ప్రత్యేక హోదాకు సంబంధించిన అంశాలపై మేధావులు, విద్యార్థులతో జరిగిన చర్చల్లో నేను అక్కడి ప్రజల ఆకాంక్షలను ప్రత్యక్షంగా పరిశీలించాను. ఒక విషయం అనంతపురం జిల్లా గురించి నేను మనవి చేయదలచుకున్నాను. 550 మిల్లీమీటర్ల వర్షపాతం అనంతపురం జిల్లాకు వస్తుందని వ్యవసాయశాఖ అంచనా. భారతదేశంలో ఉన్న జైసల్మేర్ తరువాత తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం జిల్లా. అక్కడ లక్షా ఇరవైవేల బోరుబావులు ఎండిపోయాయి. వాటిలో నీరు రాలేదు. దాని ఫలితంగా నిమ్మ, అరటి, జామ తోటలు పూర్తిగా ఎండిపోయాయి. అక్కడ వ్యవసాయంలో పెట్టుబడుల రూపంలో రూ. 500 కోట్లకు పైగా ప్రకాశం జిల్లా పెట్టుబడులు నష్టపోయాయి. ఈ నష్టానికి ఏవిధంగా అనంతపురం రైతులను ఆదుకోగలుగుతామని ప్రభుత్వం ఆలోచించాలి.

దీనితోపాటు గత రెండు సంవత్సరాలుగా వాతావరణ బీమా పరిహారంలో గానీ, పెట్టుబడి రాయితీలు ఇవ్వడంలో గానీ, 2013వ సంవత్సరంలో ఖరీఫ్‌లో గానీ రైతులకు రూ.643 కోట్లు ఇవ్వలేదు. వాతావరణ బీమా పరిహార రూపంలో రూ.212 కోట్లు, 2014వ సంవత్సరం ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ రూపంలో చెల్లించాల్సిన రూ.849కోట్లు, బీమా రూపంలో ఇవ్వవలసిన రూ.195కోట్లు ఇంతవరకు విడుదల చేయలేదు. ఉపాధిహామీ పథకం క్రింద ఏమాత్రం ఆదుకోవడం లేదు. జిల్లాల్లో సుమారు 7,72,639 మందికి జాబ్ కార్డులు ఉంటే రోజుకి 40 వేల మందికి మాత్రమే పనులు కల్పించబడుతున్నాయి. ప్రభుత్వం 100 రోజుల నుంచి 150 రోజులకు పనిదినాలను పెంచినట్లుగా ఇచ్చినప్పటికీ ఇంతవరకు కరవు నెలకొని ఉన్న జిల్లాల్లో జిల్లాకలెక్టర్లు మాకు ఇంకా ఆదేశాలు, ఉత్తర్వులు రాలేదని ప్రకటిస్తున్న పరిస్థితి ఉంది. ప్రత్యేకించి కేరళలో మా పార్టీకి సంబంధించిన వారు మీ రాష్ట్రం నుంచి ప్రత్యేకించి అనంతపురం జిల్లానుంచి వందల, వేల సంఖ్యలో ఎక్కడ చూసినా రోడ్ల క్రాసింగ్ దగ్గర మీవాళ్లు నిలబడుతున్నారని మమ్మల్ని అడగడం జరుగుతోంది. ఏఏ ప్రాంతంలో ఉన్నారో నేను ఉదాహరణ కూడా ఇవ్వగలను. కేరళలో కలూర్ అనే జంక్షన్‌లో 2000 మంది అనంతపురం జిల్లా వాసులు, ఐదు నుంచి పదెకరాలున్న

రైతులు, దివాళా తీసిన రైతులు, సబ్సిడీలు దొరకనటువంటి రైతులు వలసలు వెళ్లిపోయి, నేటికి కూడా అనంతపురం జిల్లా రైతులు కొచ్చిలో నిలబడి పనికోసం వెంపర్లాడుతున్న పరిస్థితిని నేను సభదృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి ఈ పరిస్థితిని ఏదో నాన్‌సీరియస్ గానో, రాజకీయంగానో తీసుకోవలసిన అంశం కాదు. ప్రజల యొక్క దుర్భరమైన పరిస్థితిల్లో మనం ఏమి చేయగలుగుతాము, ఏమి చేయలేకపోతున్నామనే దానిని పరిశీలించవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

ప్రభుత్వం ఇచ్చినటువంటి నోట్‌లో కేంద్రప్రభుత్వాన్ని రూ.1924.58 లక్షలు ఎస్.డి.ఆర్.ఎఫ్ కింద సహాయాన్ని అడిగారు. కేంద్రప్రభుత్వం కొంత మంజూరు చేసి, దానిలో 75 శాతం జమ చేసుకుని రూ.237 కోట్లకుగాను, రూ.181 కోట్లు విడుదల చేసింది. ఎక్కడ రూ.1924.58 ఎక్కడ రూ.181 కోట్లు? ఈ మొత్తాన్ని ఏడు జిల్లాలకు ఏ విధంగా పంచుతారు, ఈ కరవును ఏ విధంగా రూపుమాపుతారు. కేంద్రప్రభుత్వం విషయంలో గానీ, రాష్ట్రప్రభుత్వ విషయంలో గానీ బాధ్యత వహించి సమాధానం చెప్పవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. రాష్ట్రం కరవు పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు కేంద్రమే రాష్ట్రాన్ని ఆదుకోవాలి. కేంద్రప్రభుత్వం నుంచి కరవును రూపుమాపడానికి అవసరమైన నిధులను సేకరించడంలో ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందుతోంది? మన రాష్ట్రానికి తక్కువ నిధులను మంజూరుచేసినా మనం ఎందుకు చూస్తూ ఉండాలి? దేశ వ్యాప్తంగా అమలు జరుగుతున్న కరవు నివారణ పథకాల క్రింద ఆయా రాష్ట్రాల్లోని జిల్లాలకు ఇస్తున్న నిధులు ఏమిటని నేను ప్రజల తరుపున అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,300 కోట్లను ఏడు జిల్లాలకు ప్రత్యేక పథకం క్రింద ఇవ్వమని అడిగితే, కేంద్రప్రభుత్వం జిల్లాకు రూ.50 కోట్ల చొప్పున ఏడు జిల్లాలకు రూ.350 కోట్లు ఇచ్చింది. ఈ ఏడు జిల్లాల్లో ఆరు జిల్లాలు కరువు పీడిత ప్రాంతాలు.

డా.ఎం. గేయానంద్ : జిల్లాకు రూ.50 కోట్లు కూడా ఇంకా రాలేదు, దాని గురించి అడగండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, 7 జిల్లాలకు సంబంధించి గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కరవు పీడితమై, వెనుకబడిన జిల్లాలని కేంద్రప్రభుత్వ బృందం పర్యటించి, నిర్ధారించి, వాటి స్టాండర్డ్స్‌ని బట్టి రాయలసీమ జిల్లాలకు గానీ, ఉత్తరాంధ్ర జిల్లాలకు రూ.50 కోట్లు విదిలిస్తే, వాటిని మనం పట్టుకోకపోతే కింద పడతాయేమోననే దయనీయ పరిస్థితికి గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రావడానికి వీలులేదు. కేంద్రప్రభుత్వం తప్పనిసరిగా వచ్చి ఇక్కడ చేయాలి. కేంద్రప్రభుత్వం చేసే విధంగా మనం ఒత్తిడిని తీసుకురావాలి. రాష్ట్ర విభజన సందర్భంగా మనకిచ్చిన అంశాలు, సబ్జెక్టులు వేరు, దాని గురించి నేను మాట్లాడడం లేదు. వాటికి అదనంగా కరవుకు సంబంధించి మన రాష్ట్ర ప్రజలు పడుతున్న పాట్లు కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం కన్‌విన్స్ చేయలేకపోతే, సమావేశం పెట్టి కరవు నివారణ చర్యలు, అభివృద్ధి, మంచినీటి సమస్యలు, పశువుల మేత, వలస వెళ్లిన వారి సంక్షేమం, ఇక్కడ ఉన్న వారికి పనిని కల్పించడం గురించి చర్చించుకోవడం ఎందుకు? వీటన్నింటి గురించి అఖిలపక్షాలతో, రాజకీయ పక్షాలతో, మేధావులతో చర్చించవచ్చు.

కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయంలోనూ ప్రజలను, వారి అభిప్రాయాలను, రాజకీయ పార్టీలను, మేధావులను విశ్వాసంలోకి తీసుకోకుండా, డిఫెన్స్‌ని అఫెన్స్‌గా మార్చుకుని ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్య ధోరణికి ప్రభుత్వం స్వస్తి చెప్పాలి.

మ.1.40

ప్రజల పక్షాన నిలబడాలి, ప్రతిపక్షాలను కూడా మీరు సంప్రదించాలి, వారి సహకారం కూడా తీసుకోవాలి. ప్రతిపక్షాలవారి సహకారం తీసుకోవడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. అదే పద్ధతి కొనసాగినట్లయితే ప్రజల మద్దతు కోల్పోయే రోజు ఎంతో దూరంలో లేదని మనవి చేస్తూ, ఈ పరిస్థితిని సరిచేసుకోవలసిందిగా ప్రజల తరపున ప్రభుత్వానికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : శ్రీ సోము వీర్రాజు గారు ఖచ్చితంగా పది నిముషాల్లో ముగించండి.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, నేను అంత సమయం కూడా మాట్లాడను. కరువు ప్రారంభ సమయంలోనే భారతీయ జనతా పార్టీ యొక్క శాసన సభ్యులు, మంత్రులు ఆయా ప్రాంతాలలో పర్యటించడం, కేంద్ర ప్రభుత్వానికి రెప్రజంటేషన్లు ఇవ్వడం, దానిపై వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు స్పందించడం, రూ.50 కోట్లు విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.1900 కోట్ల సాయం అడగడం జరిగింది. నివేదిక చూస్తే అందులో కూడా సమారు రూ.200 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా constant efforts చేయాలి. ఇప్పుడున్నటువంటి పరిస్థితిని, కరువు పరిస్థితులను రాజకీయాలకు ఉపయోగించుకోవాలనే ఆలోచన మరిచిపోవాలి. అక్కడ ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజల బాధలను అర్థం చేసుకోవాలి. కరువు తరచుగా సంభవిస్తూనే ఉంది. దీనిని ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? చిత్తూరు జిల్లాలో ఆవుల్ని ఎక్కువగా పెంచి, పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి జరుగుతోంది. కరువుకి సంబంధించి కేంద్రం నుంచి కరువుకి సంబంధించి ఇంకా ఎక్కువగా సహాయం అవసరమైనట్లైతే, దాని గురించి కూడా మనందరం కలిసికట్టుగా ప్రయత్నం చేద్దాం అని తెలియచేస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎమ్.గేయానంద్ : అధ్యక్షా, నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు అనేక అంశాలను ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వం ఈ అంశాలపైన సమగ్రంగా దృష్టిని కేటాయించి, వాటి పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకోవలసిందిగా నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. నేను కౌన్సిల్ సభ్యుడిగా వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయింది. ప్రతి సమావేశంలో కూడా కరువు గురించి ఇక్కడ ఎన్నో సార్లు మాట్లాడాను. ప్రతి సందర్భంలో కూడా అనేక విషయాలు అందరం మాట్లాడుకుంటున్నాము. తాగు నీరు లేవని, లేకపోతే పశువులకు నీరు లేదని, వలసలు వెళ్లారని, ఉపాధి లేదని ఇలా ఎన్నో ప్రజా సమస్యల పైన

మాట్లాడుకున్నాం. కాని వాటి వల్ల ఏమన్నా అభివృద్ధి ఉందా అని చూస్తే నాకు అలాంటి అభివృద్ధి ఏమి కనిపించడం లేదు. మేము ఇక్కడ అనేక అంశాల గురించి చర్చిస్తున్నాము, ప్రభుత్వం వాటికి అంగీకరించి, చేస్తామని చెబుతుంది. కాని ఎందుకు అభివృద్ధి లేదు, ఎందుకని పరిస్థితులలో మార్పు రావడం లేదు? ఈ విధంగా మార్పు లేకపోవడం వలన నానాటికీ పరిస్థితులు దిగజారుతున్నాయి. ఈ మధ్య నేను రాయలసీమలోని నాలుగు జిల్లాలలో పర్యటించాను. చిత్తూరు జిల్లాలో 2500 గ్రామాలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇది ముఖ్యమంత్రిగారి జిల్లా కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టి ఆ సమస్యను తొలగించవచ్చును. కానీ, ఈ పరిస్థితి రాయలసీమ మొత్తం వ్యాపించి ఉంది. నేను ఆయా ప్రాంతాలు పర్యటించి, మేధావుల అభిప్రాయాలు కూడా సేకరించడం జరిగింది. వారు ఏం చెప్పారంటే ఈ ప్రాంతం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురయింది, ఈ నిర్లక్ష్యానికి జవాబు ఏమిటని వారు అడుగుతున్నారు. కాబట్టి వారి భావాలను మనం అర్థం చేసుకుని, వారు కోరిన విషయాలకు పరిష్కార మార్గం చూపాలి. అర్థవంతమైన పరిష్కారం మనం కనుక్కోవాలి. కాబట్టి ఈ సభలో ఉన్న పెద్దలందరికీ నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఈ రోజు రాయలసీమ తీవ్రమైన సంక్షోభంలో ఉన్నది. ఒక పెద్ద జీవన విధ్వంసం అక్కడ జరుగుతున్నది. అక్కడ కరువు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాలేదు. సర్వవ్యాప్తంగా ఉంది. అన్ని రంగాలను కబళించింది. ఒక్క అనంతపూరం జిల్లాను మాత్రమే కాదు, మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరం ఉంది. ఆ రకంగా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నట్లు ప్రజలకు సంకేతాలు వెళ్లాలి.

నేను కొన్ని విషయాలు ఇక్కడ సభలో ఉన్న డిప్యూటీ సిఎం గారి దృష్టికి తీసుకువెళ్లాలనుకుంటున్నాను. దయచేసి వాటిపైన మీ స్పందన నాకు తెలియచేయాలి. కరువు గురించి అనేక అంశాలు పెద్దలు మాట్లాడారు. (కొన్ని వార్తా పత్రికల ప్రతులను సభ్యులందరకూ చూపిస్తూ మాట్లాడారు) ఎంతటి దైన్య పరిస్థితులు నెలకొని ఉన్నాయో దినపత్రికలలో వచ్చిన హెడ్డింగులు మాత్రం చదువుతాను. " వలసెళ్లిపోయిన పల్లెవారి పల్లి, " ఇది మా మినిస్టర్‌గారి సొంత ఊరే. అక్కడ జనం ఇప్పుడు సగం మంది కూడా లేరు. ఇది ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్త. "సగం ఊరు ఖాళీ, మూతబడిన బడి, ఆచూకి లేని అంగన్‌వాడి, తాగడానికి నీళ్లు లేవు, చేయడానికి పనులు లేవు. నాలుగు మెతుకుల కోసం వలస పాతాళానికి తవ్వినా కన్నీరే, అచ్చట తాగు నీటికి కటకటా, " కర్నాటకకు వెళ్లి, నీళ్లు తెచ్చుకుని తాగుతున్నారు. ఇప్పుడు నేను చదివిన వార్తలు "ఈనాడు, ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి" లో వచ్చినవి. సాక్షి పేపర్ కాదు. " మూసివేత దిశగా సంక్షేమ హాస్టళ్లు. పశు గ్రాసంకి కరువు, భారమవుతున్న పశుపోషణ, చేనేతకు కరువు దెబ్బ, కరువుతో సహవాసం, నానాటికి అడుగంటుతున్న భూగర్భ జలాలు " ఇలాంటి వార్తలు ఇంకా ఎన్నో వస్తున్నాయి. పులివెందులలో ఎందుకు డెంగ్యూ వ్యాపిస్తోంది అంటే అక్కడ నీటి కొరతే కారణం. నేను అక్కడ పర్యటించాను. రాష్ట్రంలో ఎక్కడా లేనంత భయంకరంగా డెంగ్యూ వ్యాపించి ఉంది. అక్కడ తాగునీటి కొరత ఉంది కాబట్టి, నీటిని దాచుకుంటారు. దానివల్ల దోమలు పెరిగి, డెంగ్యూ వ్యాపిస్తున్నది. అంటే కరువు అనేది గ్రామీణ ప్రాంతానికో, వ్యవసాయ రంగానికో పరిమితమై లేదు. ఈ కరువు అనేది ప్రజల జీవితాలలో ఒక మహమ్మారిలాగా తయారయింది.

మ. 1.50

దీనికి సంబంధించి ఏం చేయాలనే దానిపై కొన్ని అంశాలను తమ దృష్టికి తీసుకువస్తాను. అందులో మొదటిది కరవును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. గతంలో కరవు అనేది జాతీయ విపత్తుగా ఉందా లేదా అనేది కూడా చర్చకు వచ్చింది. అది జాతీయ విపత్తు కాదని కొంతమంది అంటున్నారు. కానీ, పెద్ద తుఫాను, మరొకటి వస్తేనే కరవు కాదు. మన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు అనంతపురం ఎందుకు రారు? శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు అనంతపురంలో 10 రోజుల పాటు ఉండి అక్కడి కరవు పరిస్థితులను ఎందుకు పర్యవేక్షించరు? అంటే, నా ఉద్దేశం ప్రకారం కరవును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. అందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంటోందో తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, రాయలసీమకు ఒక స్పెషల్ ప్యాకేజీని ప్రకటించాలి. స్పెషల్ స్టేటస్ అనేది చట్టంలో లేదని పెద్దలు చెప్పారు. మాకు స్పెషల్ ప్యాకేజీ కావాలి. అందుకు మరొక మార్గమేమీ లేదు. నిజానికి మా డెప్యూటీ చీఫ్ మినిష్టర్ శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారు రాయలసీమకు సుమారు రూ.లక్ష కోట్లు స్పెషల్ ప్యాకేజీ క్రింద అడిగారు. మేము రూ.50 లక్షల కోట్లు అడిగాము. మా కంటే, ఆయనకే బాగా తెలుసు. ఒరిస్సా స్పెషల్ ప్యాకేజీ వంటివి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ ప్యాకేజీ, రాయలసీమకు స్పెషల్ ప్యాకేజీ అంటే ఇది కేంద్రానికి సంబంధించిన డిబేట్‌లో భాగం కాదు. ఇది రాయలసీమకు అత్యంత అవసరమైన, చాలా ముఖ్యమైన ఒక ప్రభుత్వ పాలసీగా అది మాకు కావాలి. అటువంటి స్పెషల్ ప్యాకేజీ ఎంత చేస్తారు? దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానిపై ఒకటి మీరంటే మీరు అని తోసివేయకుండా, దయచేసి రాయలసీమకు ఏం చేస్తారో చెప్పాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేస్తామని అన్నారు. అది పూర్తి కావాలనే మా అందరి ఆశ. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ సంవత్సరం డిసెంబరు, లేక మార్చి మాసం నాటికి నీళ్లు వస్తాయని ఒక ఉజ్జాయింపు అంచనాగా చెపితే బాగుంటుంది. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎంత మేరకు ప్రభుత్వం ఖర్చు చేసింది? నేను వాటి లెక్కలు అడిగితే, ఇప్పటివరకూ సుమారు రూ.130కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. అంటే, హంద్రీనీవాకు, పట్టిసీమకు కూడా అంతే విధంగా ఖర్చుపెట్టారు. ప్రభుత్వ ఆలోచనల ప్రకారం ఈ రెండు ప్రాజెక్టులకు సమాన అవకాశాలు ఇస్తున్నట్లు మాకు అనిపిస్తోంది. కేవలం రూ.130కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయి? రాయలసీమలోని పోలవరం ఒక్క ప్రాజెక్టే ఎందుకు జాతీయ ప్రాజెక్టుగా ఉండాలి? హంద్రీనీవా, గాలేరు-నగరి జాతీయ ప్రాజెక్టులు ఎందుకు కాకూడదు? వీటిపట్ల ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిపెట్టవలసిందే. లేకపోతే, మనం వీటిగురించి ఎన్నిసార్లు మాట్లాడుకున్నా, ఉపయోగం ఉండడం లేదు.

శ్రీ సోము వీర్రాజు : (మైకు లేదు) పట్టిసీమ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టిన నిధులలో సుమారు రూ.800కోట్లు కేంద్రం నుంచి వచ్చాయని ఇంతకు ముందు శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు చెప్పారు.

డా. ఎం. గేయానంద్ ః పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయితే, రాయలసీమకు ఉపయోగమే. నేను దానినేమీ కాదనడం లేదు. రాయలసీమలోని ముఖ్యమైన పట్టణాలలో విద్యార్థులు చదువుకోవడానికి రీడింగ్ రూమ్స్ కట్టాలి. అక్కడి విద్యార్థులు పోటీ పరీక్షల నిమిత్తం చదువుకోవడానికి రీడింగ్ హౌసెస్ పేరుతో వారికి మినిమమ్ సపోర్టుతో ప్రభుత్వం వాటిని టేకప్ చేయాలి. అదేవిధంగా, రాయలసీమలో సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులు ఉండకూడదు. ఆ ప్రాంతంలో తిండికి లేక ప్రజలు ఛస్తుంటే, ప్రభుత్వం చదువుకు డబ్బు కట్టు అంటే ఎలా? అందుకనే సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులు రాయలసీమలో ఉండకూడదని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అనంత ప్రాజెక్టు అని సుమారు రూ.7,000కోట్లతో సైంటిస్టులు ఒక ప్రాజెక్టును తయారు చేశారు. ఆ ప్రాజెక్టును ప్రభుత్వం అమలు చేయాలి. అదేవిధంగా అక్కడ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరం అంతా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కళ్యాణ దుర్గం మండలంలో సుమారు 14,000 మండలాలు ఉంటే, అందులో 200 కుటుంబాలు మాత్రమే పూర్తి చేశాయి కాబట్టి, సంవత్సరం పొడవునా ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ ఉండేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

బెంగుళూరు, కేరళలో సపోర్ట్ సెంటర్లు పెట్టాలి. ఎవరైతే ఆ ప్రాంతాలకు వలస వెళ్ళారో, వారు ఆ ప్రాంతాలలో ఏం చేస్తున్నారు? వారికి సంబంధించిన సపోర్టు ఏమైనా ఉందా? లేక పోలీసు హెరాస్‌మెంట్లు, అక్కడ ప్రభుత్వంతో కానీ, స్థానికంగా గానీ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా తదితర అంశాల కోసం బెంగుళూరు, కేరళలో తప్పనిసరిగా మన ప్రభుత్వం సపోర్ట్ కేంద్రాలను నెలకొల్పాలి. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి జిల్లాలో కనీసం ఒక్క పంటకు అయినా సరే నీటిని తప్పనిసరిగా పూర్తిగా అందించేందుకు ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలి. అంతేగాకుండా, మా ప్రాంతంలో సుమారు 4 లక్షల బోర్లు ఎండిపోయాయి. రాయలసీమలో సుమారు నాలుగు లక్షలకు పై బడి ప్రజలు వలస వెళ్ళిపోయారు. దీనికి ఎవరు జవాబు చెపుతారు? ఈ ప్రభుత్వం దీనిని ఏ విధంగా మరమ్మత్తు చేస్తుంది. చాలా ప్రాంతాలలో విశ్వవిద్యాలయాలలో పిల్లలు ఎక్కడా ఉండడానికి లేకుండా గొడవ పడుతున్నారు. వారందరినీ అక్కడ నుంచి తరిమేశారు. వారు ఇంక ఎక్కడా ఉండడానికి అవకాశం లేక దిక్కులేక అక్కడ ఉంటున్నారు. చాలామంది విద్యార్థులు రాలయసీమలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు దెబ్బతినడం చూడలేక, వారు చదువుకోవడానికి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుంటే, వారి బాధలు చూడలేక పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో రాయలసీమ మీద ఒక వివక్ష, అశ్రద్ధ, అన్యాయం అనే భావనలు రాకుండా, ప్రభుత్వం ప్రవర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రాయలసీమ అభివృద్ధి ఉద్యమం పేరుతో మన ప్రాంత అభివృద్ధికి ఏం కావాలో మనం ప్రభుత్వాన్ని అడుగుదామని నేను, శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు ఒక చిన్న ఇనీషియేటివ్‌గా చేస్తున్నాము. దీనిని మనం సాధించుకుందామని అడుగుతున్నాము. రాయలసీమ అభివృద్ధి కోసం మీ అందరి సపోర్టు మాకు కావాలి. మీ అందరి సహకారం లేనిదే అది

జరగదు. ఈ రాయలసీమ అభివృద్ధి కావాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇందుకు అవసరమైతే ప్రజల వద్దకు వెళ్ళి, వారిని సమన్వయ పరచడానికి కూడా మేము అందరం సిద్ధంగా ఉన్నామని చెపుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, నేను శాసనసమండలిలో రెండుసార్లు సభ్యుడిగా ఎన్నికై వచ్చాను. ప్రతి సంవత్సరం సీజనల్‌గా ఈ కరవు పైన చర్చించుకోవడమే తప్ప, ప్రత్యామ్నాయంగా తగిన సొల్యూషన్స్ వస్తాయేమోనని చూస్తే ఎక్కడా కనిపించడం లేదు. ఎందుకంటే, ఇది పెద్దల సభ, ఇక్కడ అన్ని వర్గాల వారు ఉన్నారు. ఇక్కడ మనమందరం మాట్లాడడంతోపాటు, ప్రభుత్వానికి తగిన సూచనలు అందించాలి. అలాగే, సభ్యులు అందరూ తమ తమ ప్రాంతాలలోని అంశాలను అధ్యయనం చేసి, ఒక నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ఈ విధంగా చేయడం వలన రాబోయే రోజులలో మనం ఈ కరవును అధిగమించడానికి అవకాశం ఎంతైనా ఉంటుందని నా అభిప్రాయం. ఈ విధంగా చేయడం వలన మన బాధ్యతగా కరవును నిరోధించడానికి అవకాశం కలుగుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సార్, నాకు మిమ్మల్ని చూస్తే చాలా బాధ వేస్తోంది. ఎందుకంటే, రాయలసీమ ప్రాంతానికి నీరు రావాలి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని మరియు పట్టిసీమ ప్రాజెక్టు కూడా త్వరగా పూర్తిచేసి, ప్రజలకు నీరందించాలని తాపత్రయపడుతూ, త్వరత్వరగా పనులను 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. వారి నాయకత్వ స్ఫూర్తితో మీరు కూడా ఒక ప్రతిజ్ఞ పూని, మా శాసనమండలి సభ్యుడిగా, శాసన పరిషత్తు గౌరవం పెంచే విధంగా రాయలసీమకు నీరు వచ్చేంతవరకూ మీరు గెడ్డం చేసుకోకుండా, నేను కూడా నీరు వస్తేనే తప్ప ఈ కురులు కట్ చేయననే సెంటిమెంటుతో పోరాటం చేస్తున్నాము. మిమ్మల్ని చూస్తే ఎవరైనా తక్షణమే రాయలసీమ ప్రాంతానికి నీరు రావాలని గుర్తు వచ్చేటట్లుగా, మీరు మాకు గౌరవం వచ్చే విధంగా చేపడుతున్న దీక్ష త్వరలోనే నెరవేరాలని, దానివల్ల రాయలసీమ ప్రాంతంలో కరవు పోవాలని నేను కోరుకుంటూ ప్రభుత్వానికి మూడు సూచనలు చేస్తున్నాను.

నా చిన్నప్పుడు వ్యవసాయ సంబంధ అధికారులు చాలా ఎక్కువగా ఉండేవారు. కానీ, ఇప్పుడు వెతికినా ఎక్కడా దొరకడం లేదు. దానికి కారణం, ఆ పోస్టులకు సంబంధించి కొంచెం అశ్రద్ధ వహించడం వల్ల, మనం వాటిని నిర్లక్ష్యం చేయడం వల్ల, ఈ సూచనలు రైతులకు కానీ, ఏ పంట వేసుకుంటే ఏ ఫలితాలు వస్తాయని చెప్పే అధికారులు లేకపోవడం వల్ల, మన రైతులు కరవును ఎదుర్కొనే పరిస్థితి వస్తోంది.

మ. 02.00

దానివల్ల ఈ రోజు మనకు కమోడిటీస్ బాగా రేట్లు పెరిగిపోయి, ఇబ్బందులు కలుగుతున్నాయి. అదేవిధంగా యూపీఎస్సీ వాళ్లు ప్రతి ఏటా ఐఏఎస్, ఐపీఎస్ కేటగిరీ పోస్టులకు

సంబంధించిన నియామకాలు క్యాలెండర్ ఇయర్ ప్రకారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తప్పనిసరిగా క్యాలెండర్ ఇయర్ ప్రకారం ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులు నింపితే, ఆ పోస్టుల్లో చేరిన యువత టార్గెట్స్‌ని రీచ్ అవ్వడం ద్వారా, ప్రభుత్వ పథకాలను వేగంగా ముందుకు తీసుకువెళ్లడం ద్వారా, అనుకున్న టైంకి పనులు పూర్తి చేయడం వల్ల కొంతవరకు మన లక్ష్యాలను చేరుకోగలుగుతాము. ముఖ్యంగా నీటి పారుదలకు సంబంధించి మనం కొంత బడ్జెట్‌ని కేటాయించుకుంటున్నాము. కానీ, పనుల్లో జాప్యం కారణంగా ఆ బడ్జెట్ బాగా పెరిగిపోయి, మనం అందుకోలేనంత ఎక్కువ బడ్జెట్ అయిపోవడం వల్ల మనం లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాము. కాబట్టి, యువకులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లుగా ఉంటుంది కాబట్టి, ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్–4 నుండి గ్రూప్–1 వరకు ఉన్న ఖాళీలన్నింటినీ ప్రతి ఏటా క్యాలెండరు ఇయర్ ప్రకారం భర్తీ చేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, ఆత్మహత్యలు చేసుకున్నటువంటి రైతు కుటుంబాల్లో ఉంటున్న ఒంటరి మహిళలు ఏం కావాలని కోరుకుంటున్నారో, దానికి సంబంధించిన రిపోర్టు ఇది. దీన్ని దయచేసి డిపార్టుమెంటుకు పంపించండి.

(ప్రతిని గౌరవ డిప్యూటీ ఛైర్మన్ గారికి అందజేశారు)

శ్రీ డి. చిన గోవింద రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : ధన్యవాదాలు అధ్యక్షా. ఆంధ్ర రాష్ట్రంలో ఈ రోజు ఒక భయానకమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో అనేక ప్రాంతాల్లో తిరిగినప్పుడు, అక్కడ ఎక్కడా కూడా చుక్కనీరు లేక, త్రాగునీటికి కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని మేము చూశాము. ముఖ్యంగా అనేక బోర్లు ఎండిపోవడం జరిగింది. త్రాగడానికే నీళ్లు లేవు, ఇక సాగు పరిస్థితిని ఎవ్వరూ అనుకోవడం లేదు గానీ, ఎలా నీళ్లు త్రాగాలి, ఎలా బ్రతకాలి అనే పరిస్థితుల్లోనే ప్రజలున్నారు. ఇది వాస్తవం. ఇది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా గుర్తించాలి. కానీ, మా ప్రాంతంలో ఒక భయం కూడా ఉంది. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చారు. మళ్లా వర్షాలు వస్తాయో, రావో అన్న భయం ప్రజల్లో ఉంది.

MR.DEPUTY CHAIRMAN: I am not allowing you.

శ్రీ డి. చిన గోవింద రెడ్డి: కాబట్టి, నిజానికి పోయిన రెండు సంవత్సరాల నుండి కూడా అలాంటి పరిస్థితి..

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉపాధ్యక్షుల వారిని కోరారు.)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: ముద్దు కృష్ణమ నాయుడు గారూ..

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః అధ్యక్షా, కరువుని గురించి మాట్లాడమంటే వీళ్లు మాట్లాడే మాటలేమిటండీ? రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు కరువు లేదా! కరువుందా, లేదా? మీరు ఒక్కసారి రికార్డ్సు చూడండి. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో ఎన్ని పర్యాయాలు కరువు మీద అసెంబ్లీలో చర్చించామో ఒక్కసారి రికార్డ్సు చూడండి. కరువు అనేది ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలో ఉంటుంది. అది రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వమున్నప్పుడు కూడా ఉంది.

శ్రీ డి. చిన గోవింద రెడ్డిఃమీ అభిప్రాయాలు మీరు చెప్పారు. మీ అభిప్రాయాలు మేము గౌరవించాము. మా అభిప్రాయాలు మేం చెప్పేటప్పుడు మీకెందుకండీ అంత కోపం?

MR.DEPUTY CHAIRMAN: No.. You can't speak like that. You are not supposed to talk like that. It is highly objectionable.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు కూడా కరువుంది. ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సునామీని సృష్టించిన ఘనత కూడా రాజశేఖర్ రెడ్డి గారికే ఉంది. అది కూడా మీరు మర్చిపోవద్దు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, అన్ పార్లమెంటరీ ఏమన్నా ఉంటే రికార్డుల నుండి తొలగించవచ్చు. కాబట్టి, సభ్యులను మాట్లాడనివ్వొచ్చు. వారు మొదటి సారి సభ్యులుగా వచ్చారు కాబట్టి దయచేసి మాట్లాడనివ్వండి.

శ్రీ డి. చిన గోవింద రెడ్డిః అధ్యక్షా, కాబట్టి, ఈనాడు వాతావరణం అనుకూలించి, వర్షాలు వస్తాయని అందరం ఎదురు చూశాము. జూన్, జూలై, ఆగస్టు నెలల్లో కూడా ఒక్క చినుకు పడలేదు. ఇబ్బందుల్ని అధిగమించడానికి, ఈ విపత్కర పరిస్థితుల నుండి బయటపడటానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేయాల్సిన అవసరముంది. కానీ, ప్రభుత్వ పథకాల్లో ఒక ఇబ్బంది కూడా వస్తోంది. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం, ప్రభుత్వ పథకాలను కూడా పార్టీ కార్యకర్తల ద్వారానే చేయించాలనేటటువంటి ఒక విధానం పెట్టుకోవడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. జీఓ నెం.22, జీఓ నెం.58 ని అమల్లోకి తెచ్చారు. ఒక నామినేటెడ్ పర్సన్ ద్వారా ఈనాటి ప్రభుత్వాన్ని నడపాలనేది, ప్రతి స్కీమ్‌లో కూడా తీసుకురావడం వల్ల నిజానికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. దయచేసి, మనమంతా కూడా ఈ విషయంలో ఆలస్యం చేయకూడదని సభ్యులదరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి, ఈ పరిస్థితుల నుండి మనం బయట పడటానికి ప్రయత్నించాలి.

నిజానికి అనేక మంది కడప జిల్లా నుండి అరబ్ కంట్రీలకి వలసలు పోతున్నారు. ఇప్పటికే 25 లక్షల మంది అక్కడికి వలస పోయారు. ఏ రైతు కూడా వ్యవసాయం చేసుకునేందుకు వీల్లేని పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ పరిస్థితిని అధిగమించడానికి మన ప్రభుత్వం, మంత్రి గారు చిత్తశుద్ధితో కృషి చేయాలి. మరి వ్యవసాయం మీద ఆధారపడినటువంటి 55 శాతం జనాభాకు, ఈనాడు వాళ్ల జీవితాల్లో మేలు చేయడానికి మన వంతు కృషి చేయాలి. ఒకప్పుడు ఇదే రాజశేఖర్ రెడ్డి గారి

ప్రభుత్వంలో ఎక్కువ నిధులుంటే, గ్రామీణ ప్రాంతాలకు పెద్ద ఎత్తున ఆ నిధుల్ని తరలించే వారు. దానివల్ల అక్కడ ఎంప్లాయ్‌మెంట్ చాలా ఎక్కువగా పెరిగింది. మీరనుకోవచ్చు. ఇప్పుడు ఇదే గృహ నిర్మాణం వల్ల, లక్షల ఇళ్లు ఇవ్వడం మూలంగా అనేక మందికి ఉపాధి దొరికింది. అదేవిధంగా అనేక ఇరిగేషన్ స్కీముల్ని ఆనాటి ప్రభుత్వం 2004-2009 మధ్య కాలంలో చేపట్టింది. వేలాది కోట్ల రూపాయలు మనం గ్రామీణ ప్రాంతాలకు వెచ్చించడం వల్ల ఎంతైనా ఎంప్లాయ్‌మెంట్ దొరికే అవకాశముంది. కాబట్టి, నేను ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా మీరు massive transfer of funds గ్రామీణ ప్రాంతాలకు తీసుకుపోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే, ఎన్ఆర్ఇజిఎస్‌ని మంత్రి గారు పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు ఎన్ఆర్ఇజిఎస్ క్రింద చాలా తక్కువగా పనులు జరుగుతున్నాయి. అందులో కూడా రాజకీయ జోక్యం ఉంది. అనేక వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని తీసివేసి కొత్తవాళ్లని పెట్టుకోలేదు. ఆ విషయంలో కోర్టు ఈ మధ్య అభ్యంతరం పెట్టింది. ఈ పరిస్థితుల వల్ల కూడా పేదవాళ్లకు కూలీకి పోవడానికి చాలా ఇబ్బంది ఉంది కాబట్టి, ఈ ప్రభుత్వం వ్యవసాయం దండగ అనే దాన్నుంచి వ్యవసాయం పండగ అనేటటువంటి నినాదాన్ని తీసుకురావడానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుతం ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులను మనం చూసుకుని, రాజకీయాలకు అతీతంగా మీరు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఈ పరిస్థితుల్లో ప్రజలను ఏవిధంగా ఆదుకుంటారనేది తెలియజేయాల్సిన అవసరముందని తెలియజేసుకుంటూ ఇంతటితో ముగిస్తున్నాను.

MR.DEPUTY CHAIRMAN: We have two new Members. They have asked to give time to speak on the drought situation in the State. I will only allow each of you for 5 minutes. Tomorrow, the Hon'ble Minister will give reply on the Drought situation.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, మీరు ఒక్క తెలుగు మాట కూడా మాట్లాడటం లేదు. మీరు ఆ సీట్లో కూర్చుంటే తెలుగుకు చాలా అన్యాయం జరుగుతోంది. మొన్ననే ముఖ్యమంత్రి గారు ఏం చెప్పారు? తెలుగుకు ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. అలాంటిది మీరు తెలుగును అసలు వదిలేశారు.

శ్రీ ఎన్. చిన రాజప్ప: రేపు శాసనసభలో బిజినెస్ అయ్యాక, ఇక్కడకు వచ్చి కూర్చుంటాము.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: ఓకె.

శ్రీ జి. శ్రీనివాసులు: అధ్యక్షా, రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉండడమనేది వాస్తవం. గత 11, 12 సంవత్సరాలు తీసుకుంటే, ఒకట్రెండు సంవత్సరాల్లో వర్షాలు పడలేదనేది వాస్తవం. వర్షాలు పడనందువల్ల ముఖ్యంగా రాయలసీమ జిల్లాలోని చిత్తూరు జిల్లా విషయానికి వస్తే 1200 అడుగుల నుండి కూడా 1400 అడుగుల లోతు వరకు బోర్లు వేసినా ఫెయిల్ అయ్యాయనే విషయం కూడా మనం చూస్తున్నాము. పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి గారు కూడా ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. మాకు తెలిసినంత వరకు చిత్తూరు జిల్లాలోని గ్రామాలకు నీటి

సరఫరా విషయంలో ఎక్కడా కూడా లోటు లేకుండా చేయడం జరుగుతోంది. ఒక సభ్యుడు మాట్లాడుతూ పశువులన్నీ కూడా కేరళకు వెళ్లిపోతున్నాయని చెప్పారు. మాకు తెలిసినంత వరకు పెద్ద ఎత్తున పశుగ్రాసాన్ని కోస్టల్ ఆంధ్రా నుండి లారీల ద్వారా, రైల్వే వ్యాగన్ల ద్వారా తెప్పించి సరఫరా చేయడం జరిగింది. అదేవిధంగా, త్రాగునీటి సరఫరా విషయంలో ఎక్కడా కూడా లోటు లేకుండా చేయడం జరుగుతోంది.

కొందరు సభ్యులు మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ కూడా బయటకు వెళ్లిపోతాయనే విషయం కూడా చెప్పారు. ఐఐటీ, ట్రిబుల్ ఐటీ, ఐఐఎస్ఇఆర్, కలినరీ యూనివర్సిటీ వంటివి రాయలసీమలోని చిత్తూరు జిల్లాకు వచ్చాయి. ఈ మధ్య ఎస్.ఆర్.పురం మండలంలో డిఆర్‌డిఓ వాళ్లు ఒక యూనిట్ నెలకొల్పడానికి more than 1,000 acres వాళ్లకు ఇచ్చిన పరిస్థితి ఉంది. అదేవిధంగా కరువు ఉన్న ప్రాంతాల్లో ఈ యొక్క ఎన్ఆర్ఇజిఎస్‌లో 100 రోజుల్ని, 150 రోజులకు పెంచడం గానీ, 4 కేజీల బియ్యాన్ని 5 కేజీలకు పెంచి, ఇంట్లో ఇద్దరే ఉంటే వాళ్లకి మాత్రమే ఇచ్చేవాళ్లు. ఎంత మంది ఉంటే అంత మందికి 5 కేజీల బియ్యమిచ్చే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కాబట్టి, ప్రభుత్వ పరంగా ఎన్ని మనం మాట్లాడుకున్నప్పటికీ వరుణ దేవుడు కరుణించనందువల్ల వర్షాలు లేవు కాబట్టి కరువు నెలకొంది. వర్షాభావం వల్ల వేరు శెనగ పంట చాలా నష్టపోయింది కాబట్టి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అయినప్పటికీ కూడా వారికి ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి కొన్ని విత్తనాలు సప్లై చేస్తామని చెబుతున్నారు. సప్లై చేయడం కూడా జరుగుతోంది.

మ.2.10

ముఖ్యంగా చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారు డబ్బులు కేటాయించలేదని అన్నారు. మదనపల్లి నుండి పుంగనూరు వరకు కూడా హంద్రీ-నీవా కెనాల్ వాటర్‌ను జనవరి నాటికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో చర్యలు చేపట్టడం జరిగింది. అక్కడ బ్రహ్మాండంగా, శరవేగంగా పనులు జరుగుతున్నాయి. నేను కూడా ప్రత్యక్షంగా వెళ్లి చూడడం జరిగింది. హంద్రీ-నీవా కెనాల్ వాటర్‌ను అక్కడకు తీసుకువచ్చే విషయంలో, కరవును పారద్రోలే విషయంలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. అదే విధంగా, గాలేరు-నగరి ప్రాజెక్టు కోసం డబ్బులు కేటాయించడం జరిగింది. హంద్రీ-నీవా వాటర్‌ను ఇప్పుడు పుంగనూరు నుండి కుప్పం వరకు కూడా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో రూ.470కోట్లను మంజూరు చేసి పనులు చేస్తున్నారు కాబట్టి కరవును పారద్రోలడానికి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. నారా చంద్రబాబునాయుడు గారు ఒక అపర భగీరథుడులాగా హంద్రీ-నీవా కెనాల్‌ను, గాలేరు-నగరిని కూడా పూర్తి చేసి రాయలసీమలో కరవును పారద్రోలడానికి కృషి చేస్తున్నారని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో కరువు ఉన్న మాట నిజం. ఈ రోజు కరువు మీద ఇక్కడ చర్చ జరగుతున్నది కాబట్టి, కరువు ఏర్పడకుండా చూడడం కోసం, కరవు వచ్చిన తరువాత తీసుకోవలసిన చర్యల గురించి చర్చించాలి. కరువు ఎలాగూ వచ్చింది కాబట్టి ప్రభుత్వ పక్షాన సమాధానం ఇవ్వడానికి ఇక్కడ గౌరవ మంత్రివర్యులున్నారు. గత ప్రభుత్వాలకి ముందు చూపు లోపించడం వల్లనే ఈ రోజు ఈ రకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు గాని, ఆ తరువాత అధికారం చేపట్టిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గాని, ఈ రాష్ట్రంలో కరువుకి తావు లేకుండా, కరువు భయపడే విధంగా దీర్ఘకాలిక చర్యలు తీసుకునే విషయంలో కృషి చేస్తూ వచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా 33 శాతం అడవులు ఉండాలంటే, దేశంలో 23 శాతం మాత్రమే అడవులుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కనీసం 15, 16 శాతం కూడా లేని పరిస్థితి ఉంది. కరువుకి, పర్యావరణానికి అవినాభావ సంబంధం ఉంది. అడవులని నరికి, పర్యావరణాన్ని మనమే పాడుచేసుకుంటున్నాం. అందువల్లనే ఓజోన్ లేయర్ కరిగి, ఉష్ణోగ్రత 50-60 డిగ్రీలకు మించి పెరిగిపోతున్నది కాబట్టి కనీసం దీర్ఘ కాలంలోనైనా దీన్ని నివారించి, భవిష్యత్తు తరాల వారి కోసం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. శ్రీ అబ్దుల్ కలాం గారు కూడా ఇదే విషయాన్ని చెబుతుండేవారు. పర్యావరణం ఈ విధంగా దెబ్బతింటూ ఉంటే, టెంపరేచర్లు యాభై, అరవై డిగ్రీల దాకా పెరిగిపోతూ ఉంటే, మానవాళికి మనుగడ లేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేతనే ఈ రోజున నీరు-చెట్టు కార్యక్రమం గాని, నీరు-మీరు కార్యక్రమంగాని పెద్ద ఎత్తున నిర్వహించి, ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన అవసరం చాలా ఉంది. ఆ విధంగా ఒక ఉద్యమంలా ఇలాంటి కార్యక్రమాలు తీసుకువచ్చినట్లయితే, కరువును నివారించే అవకాశం మన చేతుల్లోనే ఉంటుంది. ఆ రోజుల్లోనే శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు అన్నా హజారే గారిని తీసుకువచ్చి పరిగెత్తే నీటిని ఆపమని, ఆగే నీటిని దాచిపెట్టమని వాటర్ హార్వెస్టింగ్ గురించి కార్యక్రమాలు రూపకల్పన చేశారు. ఇప్పటికి కూడా వాటర్ హార్వెస్టింగ్‌ను చేయవలసిన పరిస్థితి ఉంది. అలాగే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదుల అనుసంధానం గురించి మాట్లాడుకుంటూ ఉన్నాము కాని, ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా ఈ నాటికి కూడా ప్రభుత్వాలు అమలు చేయలేక పోయాయి. ఈ రోజున మన గౌరవ ముఖ్యమంత్రిగారు నదుల అనుసంధానికి కృషి చేస్తూ, కరువు అన్నది లేకుండా చేయడం కొరకు చర్యలు తీసుకుంటున్నారు. కరువు నివారణకు ప్రభుత్వం తీసుకునే చర్యలు, చేసే ప్రయత్నాల పట్ల రాజకీయాలకు అతీతంగా మనందరం కూడా మద్దతు తెలిపి, ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. Thank You Sir.

Mr. DEPUTY CHAIRMAN : Now, the House is adjourned to meet again tomorrow at 10-00 a.m i.e. on Wednesday, the 2nd September, 2015.

(Then, the House adjourned at 2-15 p.m.)

* * *